

# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 19, మార్చి 2026 | 16 పేజీలు





# డీజిల్ రిలాక్స్

## ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి మళ్లీ యాక్టివ్..!

కరీంనగర్ కార్పొరేషన్,ప్రభాతవార్త: కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో డీజిల్ వినియోగం, బిల్లుల చెల్లింపుల వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. గతంలో వివాదాస్పదమైన "రిలాక్సేషన్" (సడలింపులు) పద్ధతినే మళ్లీ తెరపైకి తెచ్చి,అక్రమాలకు మార్గం సుగమం చేసుకోవాలనే ఆలోచనలో కొందరు నాయకులు ఉద్యోగులపై ఒత్తిడి తెస్తున్నారని ఆరోపణలు వినబడు తున్నాయి..



నాయకుల ఒత్తిడి ఆంతర్యమేమిటి....?

ప్రభుత్వ బంక్ వద్దు... ప్రైవేట్ ముద్దు..!

సర్కారీ బంకుల నుంచి ప్రైవేటుకు కాంట్రాక్ట్...?

2లో

కొండగట్టులో దుకాణాల టెండర్లు

# మళ్లీ వాయిదా!

ఆసక్తి చూపని వ్యాపారులు

ఈనెల 25న కరీంనగర్‌లో మళ్లీ నిర్వహణ

కొండగట్టులో జరగాల్సిన టెండర్లు కరీంనగర్‌లో ఎందుకో ?



2లో

**మల్యాల/ ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం లో గల వివిధ దుకాణాలను ఏడాది కాలపరిమితితో హక్కులు పొందుటకై దేవదాయ శాఖ అధికారులు చేపట్టిన టెండర్ల ప్రక్రియ రోజుకో మలుపు తిరుగుతుంది. ఆలయ పరిధిలో కొబ్బరికాయలు అమ్ముట, కొబ్బరి ముక్కలు పోగు చేయుట, పూలు, పండ్లు దుకాణం, పుట్నాలు పేలాలు ఇత్తడి రాగి సామాగ్రి దుకాణం, హోటల్, ఫోటో స్టూడియో, లాకర్ రూమ్, కిరాణా దుకాణం, కూల్ డ్రింక్స్, స్నానాలు, మరుగుదొడ్ల నిర్వహణ, పాదరక్షల భద్రపరచు కేంద్రం, పూజా సామాగ్రి, టెంట్ హౌస్ తదితర 14 దుకాణాల నిర్వహణకు టెండర్ల ద్వారా హక్కులు పొందుటకు గాను కొండగట్టు ఆలయ అధికారులు నిర్వహిస్తున్న టెండర్ల ప్రక్రియ ప్రతిసారి వాయిదాలు పడడం మామూలైంది.

# అవినీతికి కొత్త ఎత్తులు

బినామీ ఖాతాలతో మామూళ్లు

ఏసీబీ వలలో ఎక్సైజ్ సిఐ, ప్రభుత్వ టీచర్

కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త: అవినీతికి పాల్పడేందుకు కరీంనగర్ ప్రభుత్వ ఉద్యోగులు కొత్త వ్యూహాలు రచిస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. నిన్న ఒక సూపరిండెంట్ స్థాయి అధికారి తన అవినీతి కోసం బినామీ ఖాతా ఏర్పాటు చేసుకొని లక్షల్లో సంపాదించి కోట్లకు ఎదిగాడని ఆరోపణలు ఉన్నాయి.ప్రభుత్వ శాఖకు సంబంధం లేని వ్యక్తి పేరు మీద అకౌంట్ తీసి వారి అవినీతి సొమ్మును జమ చేయించుకున్న అధికారిని ఆధారాలతో సహా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.



2లో



గన్నేరు పువ్వులు, ఆకుల మిశ్రమాన్ని సేవించి

ఎస్ఐ భార్య

# ఆత్మహత్య..

3లో

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:కరీంనగర్ పట్టణంలో హనుమాన్ నగర్‌లో వివాహిత ఆత్మహత్య ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది. మృతురాలు దివ్య భర్త దేశ్ చంద్రశేఖర్ ప్రస్తుతం కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోటూ టౌన్ పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్‌స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు.

### కొండగట్టులో దుకాణాల టెండర్లు

# మళ్లీ వాయిదా!

**ఆసక్తి చూపని వ్యాపారులు**

**ఈనెల 25న కరీంనగర్‌లో మళ్లీ నిర్వహణ**

## కొండగట్టులో జరగాల్సిన టెండర్లు కరీంనగర్‌లో ఎందుకో ?



**మల్యాల/ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం లో గల వివిధ దుకాణాలను ఏడాది కాలపరిమితితో హక్కులు పొందుటకై దేవదాయ శాఖ అధికారులు చేపట్టిన టెండర్ల ప్రక్రియ రోజుకో మలుపు తిరుగుతుంది, ఆలయ పరిధిలో కొబ్బరికాయలు అమ్ముట, కొబ్బరి ముక్కలు పోగు చేయుట, పూలు, పండ్లు దుకాణం, పుట్నాలు పేలాలు ఇత్తడి రాగి సామాగ్రి దుకాణం, హోటల్, ఫోటో స్టూడియో, లాకర్ రూమ్, కిరాణా దుకాణం, కూల్ డ్రింక్స్, స్నానాలు, మరుగుదొడ్లు నిర్వహణ, పాదరక్షల భద్రపరచు కేంద్రం, పూజా సామాగ్రి, టెంట్ హౌస్ తదితర 14 దుకాణాల నిర్వహణకు టెండర్ల ద్వారా హక్కులు పొందుటకు గాను కొండగట్టు ఆలయ అధికారులు నిర్వహిస్తున్న టెండర్ల ప్రక్రియ ప్రతిసారి వాయిదాలు పడడం మామూలైంది. బుధవారం నిర్వహించిన ఈ టెండర్, సీల్ టెండర్, టెండర్ కం బహిరంగ వేలం కు వ్యాపారులెవరు హాజరు హాజరుకానందున రెండోసారి వాయిదా పడ్డాయి, ఈ టెండర్లకు వ్యాపారులు పాల్గొన్నకపోవడంతో వాయిదా వేశామన్న అధికారులు తిరిగి ఈనెల 25న కరీంనగర్లోని దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహిస్తామని పేర్కొన్నారు, ఇప్పటివరకు దుకాణాలకు ఉన్న కాలపరిమితి ఈనెల 31 తో ముగిసి పోతుండగా, వచ్చే ఏప్రిల్ ఒకటి నుండి 2027 మార్చి 31 వరకు ఏడాది కాలం హక్కులు కల్పించేందుకు చేపట్టిన టెండర్ లు రెండుసార్లు వాయిదా పడడం వెనుక ఆంతర్యంఏమిటో అధికారులకు వ్యాపారులకే తెలియాలని భక్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు, అయితే ఈ టెండర్లను ఏడాది కి మాత్రమే పరిమితం చేయగా, హక్కుల కాలపరిమితి రెండు సంవత్సరాలకు పొడిగించాలని, జిఎస్టి భారం తప్పించాలని కొందరు డిమాండ్ చేస్తున్నారు, ఇప్పటికే రెండుసార్లు రద్దయిన టెండర్లు మళ్లీ ఈనెల 25న చేపడుతామని అది కూడా కరీంనగర్ లో నిర్వహిస్తామని ప్రకటించడం కూడా పలు అనుమానాలకు దారితీస్తుంది, ప్రతిసారి టెండర్ల ప్రక్రియలు వాయిదా జరగడం , వ్యాపారుల ఎత్తుగడలు కు అవకాశం కల్పిస్తున్నారని భక్తులు విమర్శిస్తున్నారు, కాగా ఇప్పటివరకు దుకాణాలకు ఈ నెల 31 వరకే కాలం వరమితి ఉండగా, ఏప్రిల్ 2 నుండి చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు కూడా ముంచుకు వస్తుండగా, ఇప్పటివరకు ఆలయంలో ఏర్పాట్లు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఆ న్నట్లు ఉంది, కొండగట్టులో పాలన గాడి తప్పుతుందని ప్రచారం జరుగుతుంది, ఇక్కడ పనిచేసిన ఈవో శ్రీకాంత్ రావు, అర్చకులు మధ్య వార్ జరుగుతుందని భక్తులు తీవ్రంగా విమర్శిస్తున్నారు, ఈ క్రమంలో కొండగట్టుకు వేములవాడ ఆలయ ఈవోకు అదనపు బాధ్యతలను అప్పగించారు, అయితే ఈ టెండర్ల వ్యవహారం ఈ నెలాఖరులోనే పూర్తిచేసి ఆలయానికి ఆదాయాన్ని సమ కూర్చుకోవాల్సి ఉండగా, టెండర్లు రెండుసార్లు వాయిదా పడడం, మరో వారం రోజుల్లోనే జయంతికి సంబంధించిన ఏర్పాట్లపై రివ్యూలు , భక్తులకు ఏర్పాట్ల పనులు విపరీతంగా ఉండే సమయంలో టెండర్లను ఏ విధంగా కొలిక్కితేస్తారో , ఆలయానికి ఆదాయం పెరుగుతుందా? వ్యాపారుల ఎత్తుగడలు ఫలి స్తాయో చూడాల్సి ఉంది, టెండర్లు ఎట్టి పరిస్థితిలో ఖరారు , ఆపై అగ్రిమెంట్లు వెనువెంటే పూర్తి చేస్తేనే వ్యాపారులకు దుకాణాల నిర్వహణకు ఏప్రిల్ 1 నుండి హక్కులు పొందే అవకాశం ఉంది, 14 రకాల దుకాణాల టెండర్ల ప్రక్రియతో పాటు ముందున్న జయంతి ఉత్సవాల నిర్వహణ అధికారులకు పరీక్షగా ఉంటుంది, మరోవైపు ఆలయ ఈవో స్థానంలో వేములవాడ ఆలయ ఈవో రమాదేవికి అదనపు బాధ్యతలను అప్పగించారు, పూర్తిస్థాయి ఈవో లేకపోవడం, ఏప్రిల్ 2 నుండి ఆలయంలో హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాలు సమీపిస్తున్నందున అధికారులకు బాధ్యతల నిర్వహణ కూడా సవాల్ గా మారింది.

# లక్ష్యం మేరకు రుణాలు ఇవ్వాలి

**డిస్ట్రిక్ట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ సమావేశంలో**

**చైర్ పర్సన్, కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :** జిల్లాలోని అన్ని బ్యాంకులు ప్రభుత్వ లక్ష్యం మేరకు రుణాలు ఇవ్వాలని డిస్ట్రిక్ట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ చైర్ పర్సన్, కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. డిస్ట్రిక్ట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ సమావేశాన్ని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో బుధవారం నిర్వహించారు. వ్యవసాయ, గృహ, విద్య రుణాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ స్వయం ఉపాధి పథకాలు, మహిళా సంఘాలకు రుణాల పంపిణీ, పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ, స్వానిధి అమలు, పురోగతి పై బ్యాంకుల వారీగా సమీక్ష చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ జిల్లాలోని బ్యాంకులు తమకు కేటాయించిన లక్ష్యాలు చేరుకోవాలని సూచించారు. వ్యవసాయ, విద్య, ఇతర రుణాల లక్ష్యం 100 శాతం పూర్తి చేయాలని సూచించారు. ఇండ్ల నిర్మాణాలకు రుణం ఇవ్వాలని ఆదేశించారు. బ్యాంక్ ల్లో వినియోగంలో లేని ప్రభుత్వ ఖాతాల వివరాలు తెలుపాలని, కేవైసీ అప్డేట్ చేయించాలని సూచించారు. ఆర్ సేథీ ఆధ్వర్యంలో ఏ ఏ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారో ఆరా తీశారు. వివిధ శాఖలు, పరిశ్రమలకు ఉపయోగపడే శిక్షణ ఇవ్వాలని, స్వయం ఉపాధి పొందేలా రుణాలు మంజూరు చేయాలని సూచించారు. మహిళా సంఘాలకు ఇస్తున్న రుణాలపై సమీక్ష చేశారు. మహిళలు తీసుకుంటున్న రుణాలతో స్వయం ఉపాధికి ఉపయోగించుకునేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఎల్ డీ ఎం మల్లికార్జున రావు, ఆర్బీఐ ఏజీఎం రాములు సబావత్, నాబార్డ్ డీడీఎం దిలీప్, యూబీఐ ఏజీఎం సురేష్ కుమార్, టీజీబీ ఆర్ ఎం రాజ నరేంద్ర, డీఆర్డీఓ గీత, డీ వీ హెచ్ ఓ రవీందర్ రెడ్డి, డీ ఏ ఓ అఫ్జల్ బేగం, ఆయా బ్యాంకుల ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అవినీతికి కొత్త ఎత్తులు

**బినామీ ఖాతాలతో మామూళ్లు**

**ఏసీబీ వలలో ఎక్సైజ్ సిఐ, ప్రభుత్వ టీచర్**



**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:** అవినీతికి పాల్పడేందుకు కరీంనగర్ ప్రభుత్వ ఉద్యోగులు కొత్త వ్యూహాలు రచిస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. నిన్న ఒక సూపరిండెంట్ స్థాయి అధికారి తన అవినీతి కోసం బినామీ ఖాతా ఏర్పాటు చేసుకొని లక్షల్లో సంపాదించి కోట్లకు ఎదిగాడని ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ శాఖకు సంబంధం లేని వ్యక్తి పేరు మీద అకౌంట్ తీసి వారి అవినీతి సొమ్మును జమ చేయించుకున్న అధికారిని ఆధారాలతో సహా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. తాజాగా ఇదే తరహాలో రెండేళ్ల క్రితం అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో విచారించిన ఏసీబీ కరీంనగర్ అర్బన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రాముతో పాటు ఆయనకు సహకరించిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాములను అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. కరీంనగర్ అర్బన్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న గుండెటి రాము గతంలో వేములవాడలో ఎస్.హెచ్.ఓ గా పనిచేసిన కాలంలో భారీగా అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు గుర్తించినట్లు కరీంనగర్ ఏసీబీ అధికారులు ఒక ప్రకటనలో బుధవారం పేర్కొన్నారు. ఒక బెల్లం వ్యాపారి నుండి క్రమం తప్పకుండా ఖిమామూళ్లుఖి వసూలు చేస్తూ, ఆ మొత్తాన్ని తన స్నేహితుడు మాజీ సహోద్యోగి అయిన జక్కని వేణు ఖాతాల్లోకి మళ్లించేవాడన్నారు. జక్కని వేణు జగిత్యాల జిల్లా మల్యాల మండలం ఓబులాపూర్ ఎం.పి.పి.ఎస్ పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా పనిచేస్తున్నారు. 2022 24 మధ్య కాలంలో ఈ అక్రమ వసూళ్లన్నీ యూపీఐ ద్వారా జక్కని వేణు ఖాతాల్లోకి చేరాయి. అనంతరం వేణు ఆ నగదును రాము ఖాతాలోకి లేదా రాము తండ్రి ఖాతాలోకి బదిలీ చేసేవాడు. దర్యాప్తులో భాగంగా టీచర్ ఖాతాలను బినామీ ఖాతాలుగా గుర్తించిన ఏసీబీ, ఇద్దరి మధ్య జరిగిన ఆర్థిక లావాదేవీలను నిర్ధారించింది. అవినీతికి పాల్పడినట్లు రుజువు కావడంతో ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ రాము నివాసంలో సోదాలు నిర్వహించగా, ఎటువంటి ఆధారాలు లేని 20 లక్షల రూపాయల నగదు లభ్యమైందన్నారు. ఈ నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా సంపాదించిన సొమ్మును దాచేందుకు టీచర్ ఖాతాను అడ్డుపెట్టుకున్నట్లు అధికారులు విచారణలో ధృవీకరించినట్లు తెలిపారు. అక్రమ వసూళ్లు, బినామీ లావాదేవీలకు పాల్పడిన ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రాము, టీచర్ వేణులను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. నిందితులు ఇద్దరిని కరీంనగర్‌లోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరచనున్నట్లు ఏసీబీ డీఎస్పీ తెలిపారు.

# డీజిల్ రిలాక్స్

**నాయకుల ఒత్తిడి ఆంతర్యమేమిటి....?**

**ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి మళ్లీ యాక్టివ్..!**

**ప్రభుత్వ బంక్ వద్దు... ప్రైవేట్ ముద్దు..!**

## సర్కారీ బంకుల నుంచి ప్రైవేటుకు కాంట్రాక్ట్...?

**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో డీజిల్ వినియోగం, బిల్లుల చెల్లింపుల వ్యవహారం చర్చనీయాంశంగా మారిం ది. గతంలో వివాదాస్పదమైన "రిలాక్సేషన్" (సడలింపులు) పద్ధతినే మళ్లీ తెరపైకి తెచ్చి, అక్రమాలకు మార్గం సుగమం చేసుకోవాలనే ఆలోచనలో కొందరు నాయకులు ఉద్యోగులపై ఒత్తిడి తెస్తున్నారని ఆరోపణలు వినబడు తున్నాయి..

### పాత పద్ధతిలోనే సడలింపులు..?

గతంలో నెలకు లక్షల రూపాయల డీజిల్ బిల్లులు క్లియర్ చేసిన సందర్భాల్లో కొన్ని సడలింపులు ఇచ్చినట్టు అధికారులు అంతర్గతంగా చర్చించుకుం టున్నారు. ఆ సమయంలో తీసుకున్న నిర్ణయాలతో కార్పొరేషన్‌కు ఎంత నష్టం జరిగింది అనే అంశంపై ఇప్పటికీ స్పష్టత లేదు. ప్రస్తుతం అదే విధానాన్ని మళ్లీ అమలు చేయాలని ప్రయత్నాలు జరుగుతున్నాయన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి పాత్రపై అనుమానాలు:

గతంలో భారీ డీజిల్ బిల్లుల వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొన్న ఓ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి మళ్లీ తెరపైకి వచ్చి చక్రం తిప్పుతున్నట్లు తెలుస్తోంది. ఈసారి కూడా అతడు పరోక్షంగా అధికారులపై ప్రభావం చూపిస్తూ, రిలాక్సేషన్ ఇప్పించేందుకు పావులు కదుపుతున్నట్లు కార్పొరేషన్ వర్గాల్లో చర్చ సాగుతోంది. కొంతమంది స్థానిక నాయకులు కూడా ఈ వ్యవహారంలో ఆసక్తి చూపుతుండటం గమనార్హం.

### ప్రైవేటు బంకుకు కాంట్రాక్ట్...?

ఇప్పటివరకు ప్రభుత్వ పెట్రోల్ బంక్ నుంచి డీజిల్ సరఫరా జరుగుతుండగా, ఆ కాంట్రాక్ట్‌ను ఓ ప్రైవేటు పెట్రోల్ బంక్‌కు మళ్లించేలా లోపాయికారీ చర్చలు జరుగుతున్నట్టు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ నిర్ణయం వెనుక భారీ కమిషన్ల వ్యవహారం దాగి ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో జరిగిన వ్యవహారాలపై స్పష్టత లేకుండానే మళ్ళీ అవే పద్ధతులు అమలు చేస్తే అవినీతి ఆరోపణలు మరింత పెరిగే ప్రమాదం ఉందనే చర్చ కొనసాగుతుంది.

### పారదర్శకత ఎక్కడ...?

గతంలో డీజిల్ వినియోగం, బిల్లుల చెల్లింపుల్లో పూర్తి పారదర్శకత లేకపోవడం ప్రధాన సమస్యగా మారిందనే అధికారుల గణాంకాలు చెబుతున్నాయి..ఈ అంశంపై ఉన్నతాధికారులు స్పష్టమైన విచారణ జరిపి, నిజానిజాలను బయటపెట్టాలని నగర ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే మరి...

# రైతులకు ఆర్థిక భరోసా..

## రైతు భరోసా దరఖాస్తుల ఆహ్వానం..

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం యాసంగి 202526కు అర్హులైన రైతుల నుంచి దరఖాస్తులను ఆహ్వా నిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి పైడితల్లి తెలిపారు. ఈ పథకం ద్వారా రైతులకు ఆర్థిక సహాయం నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయబడుతుందని వెల్లడించారు. మండలంలోని రైతులు, ముఖ్యంగా 28 022026 వరకు కొత్త పట్ట పాస్‌బుక్ పొందిన వారు కూడా ఈ పథకానికి అర్హులని పేర్కొన్నారు. అర్హులైన రైతులు తమ వివరాలతో వెంటనే రైతు వేదికలు లేదా మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. దరఖాస్తు చేసుకునే రైతులు రైతు భరోసా దరఖాస్తు ఫారం, పాస్‌బుక్ కాపీ, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్ మొదటి పేజీ లేదా క్యాన్సిల్ చెక్, మొబైల్ నంబర్ వంటి పత్రాలను సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ఇప్పటికే రైతు భరోసా నిధులు పొందు తున్న రైతులు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని పొందాలని అధికారులు సూచించారు.



# ఆర్టీవో వచ్చినా ఫలితం శూన్యం.... వదిలి పెట్టిన ఇసుక ట్రాక్టర్లు

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:





వేములవాడ రూరల్ మండలంలోని హనుమాజీపేట గ్రామంలో ఆగని ఇసుక అక్రమ రవాణా తాత్కాలిక దాడులు జరిపిన ఇసుక మాఫియా మాత్రం ఆగదని ఇసుక మాఫియా దారులు పోలీసులకు సవాల్ విసిరారు ఇందులో భాగంగా హనుమాజీపేట గ్రామంలో సుమారు 100 మంది రైతులకు పైగా ఇసుక ట్రాక్టర్ లను ఆపి వారి యొక్క గోడు ఎమ్మార్వో గారికి వినిపించిన పట్టించుకోకుండా ఎవరైతే ఇసుక ట్రాక్టర్లను ఆపుతారు వారిపై చట్టరీత్యా కేసులు పెడతామని బెదిరించడంతో చేసేది ఏమి లేక కొందరు రైతులు ఆర్టీవోకు ఫోన్ చేసి హనుమాన్ పేట వాగులో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని అదే కాకుండా కమర్షియల్ ట్రాక్టర్లు కాకుండా అగ్రికల్చర్ ట్రాక్టర్లకు స్థానిక ఎమ్మార్వో ఎలాంటి పర్మిషన్లు ఇస్తున్నారో వాళ్లు గౌరవ ఆర్టీవోకు తెలియజేశారు విషయం తెలియగానే ఆర్టీవో, ఎస్సై పృథ్వీరాజ్ హుటాహుటిన తరలివచ్చి హనుమాజీపేట వాగులో దాడులు చేసిన వారికి ఎమ్మార్వోని వివరణ కోరగా మేమే ఇసుక ట్రాక్టర్లకు పర్మిషన్ ఇచ్చామని ఇక ముందు అగ్రికల్చర్ ట్రాక్టర్లకు పర్మిషన్ ఇవ్వమని కమర్షియల్ ట్రాక్టర్లకే పర్మిషన్ ఇస్తామని తెలియజేశారు ఇది ఇలా ఉండగా రెండు ట్రాక్టర్లకు రోడ్ టాక్స్ కట్టలేరని ఆ రెండు ట్రాక్టర్లను వేములవాడ బస్ డిపోకు తరలించారు ఇసుక అక్రమ రవాణాపై ఆర్టీవో దాడులు నిర్వహించినప్పటికీ పెద్దగా ఫలితం కల్పించలేదని గ్రామస్తులు ముక్కుని వేలేసుకున్నారు ఎందుకంటే పట్టుబడిన కొన్ని ట్రాక్టర్ యజమానులు అక్కడే వదిలివెళ్లి అధికారులు వెళ్లిన తరువాత తిరిగి వాహనాలు తీసుకెళ్లారు మరియు వేములవాడ రూరల్ ఎమ్మార్వోకి ఎన్ని వినతి పత్రాలు ఇచ్చిన ఫలితం శూన్యమని గ్రామస్తులు పేర్కొన్నారుఏది ఏమైనప్పటికి వేములవాడ రూరల్ ఎస్సై వెంకట్రాజం రంగంలో దిగి అన్ని ట్రాక్టర్ లను పర్మిషన్ పేపర్ లు చూస్తూ ట్రాక్టర్లు అన్ని అన్లోడ్ చేయించినారు కానీ పట్టుకున్న ట్రాక్టర్లకు ఎంత ఫైన్ వేసినరో కోసమేరుపు

# రాజన్న ఆలయంలో నేటి నుంచి 27 వరకు శ్రీ రామనవమి ఉత్సవాలు

**- 27న రాముని లగ్గం - దీపాల కాంతుల్లోవెలుగులీనుతున్న రాజన్న, భీమన్న ఆలయం**

**వేములవాడ, ప్రభాతవార్త:**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి భీమేశ్వర స్వామి ఆలయంలో నేటి నుంచి 27 వరకు శ్రీ రామ నవమి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. తొమ్మిది రోజుల పాటు జరిగే ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. మార్చి 19వ తేదీ నుంచి ప్రారంభమైన ఉత్సవాలు తొమ్మిది రోజుల పాటు 27వ తేదీ వరకు జరుగుతాయి. ఈ నెల 27న రాముల వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. కళ్యాణాన్ని తిలకించేందుకు జోగినులు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తారు. రాజరాజేశ్వర స్వామి ఆలయం 76 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నందున శివార్చన వేదిక వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మంటపంలో కళ్యాణ తంతు జరుగుతుంది. ఉగాది రోజున ఉదయం 8గంటల నుంచి స్వస్తి పుణ్యహవచనం, రుత్విగ్వరణం, పరివార దేవతలకు ప్రత్యేక పూజలు చేస్తారు. 10గంటల 40 నిమిషాలకు పంచాంగ పూజ, సాయంత్రం 4గంటలకు పంచాంగ శ్రవణం, పండితులకు సన్మాన కార్యక్రమం ఉంటుంది. రాత్రి 8గంటలకు స్వామివార్లను పెద్ద సేవలపై ఊరేగిస్తారు. 27న ఉదయం 11గంటల 59 నిమిషాలకు అభిజిత్ లగ్న ముహూర్తమున స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవం జరుగుతుంది. సాయంత్రం పూర్ణాహుతి, రథోత్సవం, వసంతోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయి.

# ఎస్ఐ భార్య ఆత్మహత్య

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



కరీంనగర్ పట్టణంలో హనుమాన్ నగర్‌లో వివాహిత ఆత్మహత్య ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది. మృతురాలు దివ్య భర్త దేశ్ చంద్ర శేఖర్ ప్రస్తుతం కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో టూ టౌన్ పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహి స్తున్నారు. పోలీసులు దీనిని అనారోగ్య కారణాలతో జరిగిన ఆత్మహత్యగా ప్రాథమికంగా పేర్కొంటున్నప్పటికీ, ఆత్మహత్యకు గల కారణాలపై విచారణ జరుపుతున్నారు..వన్ టౌన్ సీఐ రామచంద్ర రావు తెలిపిన వివరాల ప్రకారం ..ఇల్లందకుంట మండలం సీతాంపేట్ గ్రామానికి చెందిన తేడ్ల చిన్న సమ్మయ్య కుమార్తె దివ్యకు, 2016లో చంద్రశేఖర్‌తో వివాహమైంది. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. మంగళవారం ఉదయం తన నివాసంలో ఎవరూ లేని సమయంలో దివ్య గన్నేరు పువ్వులు, ఆకుల మిశ్రమాన్ని సేవించి ఆత్మహత్యకు ప్రయత్నించింది.విషయం తెలుసుకున్న భర్త వెంటనే ఆమెను కరీంనగర్‌లోని మెడికవర్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం హైదరా బాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెం దింది. మృతురాలి తండ్రి చిన్న సమ్మయ్య ఫిర్యాదు మేరకు గత కొంత కాలంగా దివ్య అనారోగ్య సమస్యలతో బాధపడుతుందని భరించలేకనే ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఉంటుందని ఫిర్యాదులో పేర్కొన్నాడు. మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ రామచంద్రరావు తెలిపారు.

# రంజాన్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

వేములవాడ, ప్రభాతవార్త:

రంజాన్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్‌డిపిఓ శ్రీనివాస్‌లు, సిఐ వీరప్రసాద్ సూచించారు. వేములవాడ పోలీస్ స్టేషన్‌లో ముస్లిం మత పెద్దలతో శాంతి కమిటీ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండగ సందర్భంగా ఎటువంటి అపోహలు, వివాదాలు రాకుండా పరస్పరం సహకరించుకోవాలని కోరారు. ప్రజలు ఎటువంటి అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ముస్లిం మత పెద్దలు కూడా పోలీసులకు పూర్తి సహకారం అందిస్తామన్నారు.

# భీమేశ్వర స్వామిని దర్శించుకున్న హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ




**వేములవాడ, ప్రభాతవార్త:**ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయం శ్రీ భీమేశ్వర స్వామి వారిని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ తమిడిశెట్టి బసవ రాజు దర్శించుకున్నారు. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ ఆంజనేయ స్వామివారికి పూజలు చేశారు. ఆయన వెంట చక్రధర్ గౌడ్ ఉన్నారు. అనంతరం ఆయనను ఆలయ అర్చకులు ఆశీర్వదించి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# జిల్లా స్థాయిలో సత్తా చాటిన చైతన్య విద్యా భారతి హై స్కూల్ విద్యార్థి




**పెద్దపల్లి, ప్రభాతవార్త:** నవోదయ ఫలితాల్లో పెద్దపల్లి చైతన్య విద్యా భారతి హై స్కూల్ విద్యార్థి జిల్లా స్థాయి 10వ ర్యాంకు సాధించి సత్తా చాటాడని కరస్పాండెంట్ తిరునహరి లక్ష్మణస్వామి తెలిపారు. నవోదయ విద్యాలయ సమితి 2026 విద్యా సంవత్సరానికి నిర్వహించిన పరీక్ష ఫలితాలను మంగళవారం విడుదల చేసింది. ఈ ఫలితాల్లో హనుమంతునిపేటకు చెందిన విద్యార్థి గన్నబోయిన శ్రీ వాత్సవ జిల్లా స్థాయిలో 10వ ర్యాంకు సాధించి ప్రతిభ కనబరిచాడు. అత్యుత్తమ ర్యాంకు సాధించిన విద్యార్థిని పాఠశాల కరస్పాండెంట్ తిరునహరి లక్ష్మణస్వామి, ప్రిన్సిపల్ జ్యోతి, ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో గన్నబోయిన శ్రీ వాత్సవ మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

## నేరాలు-దారుణాలు

# పుత్రశోకంతో తల్లి.. అప్పుల బాధతో కొడుకు.. ఒకేరోజు ఇద్దరి మృతి

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:

జగిత్యాల అర్బన్ మోతే గ్రామానికి చెందిన దొడ్ల సంపత్ (25), తండ్రి రాములు, వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవలే వ్యవసాయ అవసరాల కోసం, అలాగే ఇంటి నిర్మాణం కోసం సంపత్ కొంత అప్పు చేశాడు. అయితే, పెరిగిన అప్పులను ఎలా తీర్చాలో తెలియక, ఆర్థిక ఇబ్బందులతో గత కొన్ని రోజులుగా తీవ్ర మానసిక వేదనకు గురయ్యాడు. ఈ క్రమంలోనే మనస్తాపం చెందిన సంపత్, మంగళవారం ఉదయం గ్రామ శివారులోకి వెళ్లి గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. ఆ ఇంట్లో పెళ్లి బాజాలు మోగాల్సిన చోట చావు డప్పు మోగింది. కళ్లముందే ఎదిగివచ్చిన కొడుకు విగతజీవిగా మారడాన్ని తట్టుకోలేక ఆ తల్లి గుండె ఆగిపోయింది. అప్పుల ఊబిలో చిక్కుకున్న కొడుకు తనువు చాలిస్తే.. ఆ కొడుకు లేని లోకంలో తాను ఉండలేనంటూ తల్లి కూడా అనంతలోకాలకు వెళ్లిపోయింది. జగిత్యాల అర్బన్ మోతే గ్రామంలో చోటుచేసుకున్న ఈ విషాద ఘటన స్థానికులను కన్నీరు మున్నీరు చేస్తోంది. కుటుంబ సభ్యులు వెంటనే గమనించి చికిత్స నిమిత్తం కరీంనగర్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ మృత్యువుతో పోరాడుతూ సంపత్ బుధవారం ప్రాణాలు విడిచాడు. కళ్లముందే కొడుకు శవమై కనిపిస్తుంటే ఆ తల్లి గుండె తట్టుకోలేకపోయింది. తనను సాకుతాడనుకున్న కొడుకు అర్ధాంతరంగా తనువు చాలించడంతో తల్లి దొడ్ల మల్లవ్వ (మల్లమ్మ) ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. తీవ్రమైన గుండెపోటు రావడంతో ఆమె అక్కడికక్కడే మరణించింది. అన్నట్లుగా కొడుకు మరణించిన కొద్ది గంటల్లోనే తల్లి కూడా కన్నుమూయడం చూసి గ్రామస్థులు చలించిపోయారు. తల్లి కొడుకులు ఇద్దరూ ఒకేరోజు మరణించడంతో మోతే గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. చేతికి అందిన కొడుకు, కన్నతల్లి ఇలా ఇద్దరూ విగతజీవులుగా పడి ఉండటం చూసి గ్రామస్తులంతా కన్నీటి పర్యంతమయ్యారు. ఒకే ఇంట్లో ఇద్దరి మరణంతో ఆ కుటుంబంలో తీరని శోకం మిగిలింది.

# హోటళ్లపై పౌరసరఫరాల శాఖ ఆకస్మిక దాడులు

**17 మందిపై కేసులు నమోదు**



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**హైదరాబాద్ పౌరసరఫరాల కమిషనర్ ఆదేశాల మేరకు బుధవారం జగిత్యాల పట్టణంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు ముమ్మర తనిఖీలు నిర్వహించారు.జగిత్యాల పట్టణంలోని వివిధ హోటళ్లు,రెస్టారెంట్లలో వాణిజ్య అవసరాలకు అక్రమంగా గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లను వాడుతున్నారనే సమాచారంతో అధికారులు ఈ దాడులు చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా గృహ వినియోగ సిలిండర్లను వాడుతున్న17 మంది వ్యాపారులపై 6ఎ,యాక్ట్ కింద కేసులు నమోదు చేశారు.అక్రమంగా ఉపయోగిస్తున్న డొమెస్టిక్ సిలిండర్లను అధికారులు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు.సబ్సిడీపై వచ్చే గృహ వినియోగ సిలిండర్లను వ్యాపారాలకు వాడితే కఠిన చర్యలు తప్పవని,చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరించారు.ఈ తనిఖీల్లో సహాయ పౌరసరఫరాల అధికారి, పౌరసరఫరాల నాయబ్ తహసిల్దార్లు, ఇన్స్పెక్టర్లు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.ప్రజలకు అందాల్సిన సబ్సిడీని అక్రమంగా వాడుకునే వారిపై నిరంతరం నిఘా ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు.

# ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డ్ కేశవాపూర్ కి చెందిన పాతకాల కిషన్ (30)అనే యువకుడు ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక మనస్తాపం చెంది ఉరివేసుకొని మృతి చెందాడు. మృతుడు ఒక ప్రైవేట్ సీడ్ కంపెనీలో పని చేసుకుంటూ జీవిస్తున్నాడని గత కొన్ని రోజులుగా అతడు ఆర్థిక సమస్యలతో బాధపడుతూ మానసికంగా కృంగిపోయి తేదీ 18 3 2026 బుధవారం రోజున అందాజ ఉదయం 9:30 కి ఇంట్లో ఎవరూ లేని సమయంలో లుంగీతో ఉరి వేసుకుని మృతి చెందాడని మృతుని తండ్రి పాతకాల రాజయ్య ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు జమ్మికుంట సీఐ ఎస్ రామకృష్ణ గౌడ్ తెలిపారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై కార్యదర్శులతో సమీక్ష సమావేశం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రెవెన్యూ పెంపు చర్యలపై మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి వోదెల రామకృష్ణ మండలంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల్లో కొత్తగా నిర్మిత గృహాల అంచనా నమోదు, పారిశ్రామిక, వాణిజ్య భవనాల అంచనా ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. వ్యాపార అనుమతుల (ట్రేడ్ లైసెన్సులు) జారీ ప్రక్రియను పారదర్శకంగా, సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. మార్కెట్లు సంతలకు సంబంధించిన వేలంపాటలను త్వరితగతిన పూర్తి చేయాలని, పన్నులు, ఫీజుల వసూళ్లు 100!! సాధించాలని స్పష్టం చేశారు. 202627 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పన్నుల డిమాండ్‌ను ముందుగానే ఖరారు చేసి, లక్ష్యాలను సాధించే దిశగా కార్యదర్శులు కృషి చేయాలని కోరారు. పన్నుల వసూళ్లలో నిర్లక్ష ్యం చూపినట్లయితే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి గ్రామ పంచాయతీ వారానికి ఒకసారి పురోగతి నివేదిక సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో రాజశేఖర్, ఏఈ హౌసింగ్ నీరజ్, మండలంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## గల్ఫ్ కార్మికుడు ముక్కెర ప్రసాద్ అకాల మరణం

భీమారం/మేడిపల్లి, ప్రభాతవార్త :



కుటుంబ ఆర్థిక సమస్యలను అధిగమించేందుకు గల్ఫ్ దేశానికి వెళ్లిన యువకుడు ముక్కెర ప్రసాద్ జీవితం మధ్యలోనే ముగిసింది. మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన ప్రసాద్, 13 నెలల క్రితం బహ్రెయిన్ వెళ్లి కష్టపడి పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న సమయంలో సోమవారం ఉదయం పని ప్రదేశంలో గుండెపోటుతో కన్నుమూశాడు. ప్రసాద్ మరణంతో అతని కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. భార్యతో పాటు ఇద్దరు చిన్నారులు దిక్కులేని పరిస్థితిలో నిలిచారు. ఇప్పటికే అప్పుల్లో కూరుకుపోయిన ఈ కుటుంబానికి ఇప్పుడు మృతదేహాన్ని స్వదేశానికి తీసుకురావడం కూడా భారంగా మారింది. ప్రస్తుత అంతర్జాతీయ ఉద్రిక్త పరిస్థితుల కారణంగా విదేశాల నుంచి మృతదేహాన్ని తీసుకురావడానికి భారీ ఖర్చులు అవసరమవుతున్నాయి. ఈ నేపథ్యంలో, గ్రామస్తులు, ప్రవాస భారతీయులు, దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు. చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయిన ఆ ఇద్దరు పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరూ తమవంతు సహాయం అందించాలని గ్రామ పెద్దలు కోరుతున్నారు.

## రైస్ మిల్ నిర్మాణ పనులు ప్రారంభించాలంటూ గ్రామస్తుల ధర్నా

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

కోరుట్ల మండలంలోని చిన్నమెట్ పల్లి గ్రామ శివారులో నిర్మిస్తున్న రైస్ మిల్ పనులను ప్రారంభించాలని కోరుతూ గ్రామస్తులు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు గ్రామంలో నిర్మాణంలో ఉన్న రైస్ మిల్ పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ రైతులు రోడ్డుపై బైఠాయించారు. ఇదిలా ఉండగా, రైస్ మిల్ నిర్మాణం వల్ల తమ కులవృత్తికి నష్టం జరుగుతుందని వారం క్రితం గీత కార్మికులు ఆందోళన చేపట్టడంతో పనులు నిలిచిపోయాయి. అయితే ఇప్పుడు రైతులు రంగంలోకి దిగి, రైస్ మిల్ పనులు కొనసాగించాలని పట్టుబడుతున్నారు. దీంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.



## గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి

భీమారం, ప్రభాతవార్త :



గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించాలని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో గల్ఫ్ అడ్వైజరీ కమిటీ బృందం ప్రభుత్వాన్ని కోరింది. బుధవారం అసెంబ్లీ ఆవరణలో ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి, వారి భద్రత, సంక్షేమం కోసం ప్రత్యేక పథకాలు రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. విదేశాల్లో కష్టపడి పనిచేస్తున్న కార్మికుల కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడేలా, ప్రమాదాలు, అనారోగ్యం, అత్యవసర పరిస్థితుల్లో ప్రభుత్వం నుంచి సహాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని కమిటీ సూచించింది. ఈ అంశంపై మంత్రి భట్టి విక్రమార్క స్పందిస్తూ, గల్ఫ్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తుందని, బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించే అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై అడ్వైజరీ కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి, సభ్యులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, స్వదేశ్ పరికిపండ్ల తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ అన్నప్రసాద సేవ

కోరుట్ల, ప్రభాతవార్త :

అన్నదానం మహాదానం" అన్న నానుడి స్ఫూర్తితో కోరుట్లలో సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ నగర్లోని శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన శ్రీఅన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద వితరణ సేవకై కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. అమావాస్య అనే పవిత్ర సందర్భంగా పితృదేవతల ఆశీస్సులు పొందాలనే మహోన్నత సంకల్పంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 12 వందల మంది భక్తులు, 2 వందల మంది హనుమాన్ దీక్ష స్వాములు పాల్గొని అన్నప్రసాదాన్ని భక్తిశ్రద్ధలతో స్వీకరించారు. అర్చకులు బ్రహ్మశ్రీ దివాకర్ శర్మ, శ్రీమతి పూర్ణిమ చౌదరి దంపతుల వైదిక మంత్రోచ్చారణల మధ్య గోపూజ, అన్నపూర్ణ మాత పూజలను అత్యంత శాస్త్రోక్తంగా నిర్వహించారు. సనాతన ధర్మ ప్రచార సమితి ప్రతినిధులు మాట్లాడుతూ, అన్నదానం అన్నింటిలోకెల్లా శ్రేష్ఠమైన దానం అని, సమాజంలో సేవా స్ఫూర్తిని విస్తరించేందుకు ఈ అన్నప్రసాద సేవను ప్రతి అమావాస్య రోజున పట్టణంలోని వివిధ ప్రదేశాలలో నిరంతరంగా నిర్వహించేందుకు సమితి కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్, ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ, కోశాధికారి రేగుంట రాజారాం, అన్నప్రసాద సేవ చైర్మన్ వనపర్తి చంద్రమోహన్, మున్సిపల్ కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీ ్నారాయణ, హనుమాన్ దీక్ష గురు స్వామి రాజేశం, నిర్వాహకులు మంచాల రమేష్, పల్లెర్ల మహేందర్, కంఠం సదాశివ్, కట్కం రంజిత్, శ్రీపతి రమేష్ దొంతుల రమేష్, అల్లాడి మహేష్, గాండ్ల ఆంజనేయులు, ఆడెపు నరేష్, పిన్నంశెట్టి జనార్దన్, అడువాల ప్రభాకర్, తుమ్మనపల్లి మహేష్, కొక్కెర మల్లయ్య, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.



# కోరుట్ల వార్త



## గ్లోబల్ హైట్స్ హై స్కూల్ లో ముందస్తు ఉగాది వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :




కోరుట్ల పట్టణంలోని కల్లూరు రోడ్డులో గల గ్లోబల్ హైట్స్ హై స్కూల్ లో మన భారతీయ సనాతన ధర్మ తెలుగు నూతన సంవత్సరమైన ఉగాది పండుగ పురస్కరించుకొని నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. షడ్రుచుల కలయికతో ఉగాది పచ్చడి చేయించి దాని యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. మన పండుగలు ప్రకృతిలో వచ్చే మార్పులకు, ఆరోగ్యానికి ఎలా సంబంధం ఉంటుందో వివరించారు. పాఠశాల ప్రిన్సిపల్ గట్ల లక్ష్మి ్, అకాడమిక్ డైరెక్టర్ గట్ల ప్రకాష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గడి పాఠశాలలో ముందస్తు ఉగాది ఉత్సవాలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



పట్టణంలోని కల్లూరు రోడ్డు ప్రాంతంలో గల ఎస్సారెస్పీ క్యాంపు గడి ప్రాథమిక పాఠశాలలో ముందస్తు ఉగాది సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కోరుట్ల ఎంపిడిఓ కిషన్ మాట్లాడుతూ తెలుగు క్యాలెండర్‌లో కొత్త సంవత్సరపు మొదటి రోజుగా, మన సంప్రదాయాలను, సంస్కృతి, భవిష్యత్ ఆశలను ప్రతిబింబిస్తుందన్నారు. ఈ రోజు, మనం పాత సంవత్సరాన్ని వీడుతూ, కొత్త ఆశయాలను అలవరుచుకుంటున్నామని, ఈ ఉగాది పర్వదినం విద్యార్థుల జీవితం లో కొత్త శక్తిని, కొత్త లక్ష్యాలను నిర్దేశించే దినంగా ఉండాలన్నారు. అనంతరం విద్యార్థులచే ఉగాది పచ్చడి తయారు చేయించి, విద్యార్థులకు వారి తల్లి దండ్రులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు, ఎంపిడిఓ కిషన్, ఉపాధ్యాయులు అబ్దుల్ రవూఫ్, సుమలత, సరస్వతి, భవాని, విద్యార్థులు పాల్గొన్నారు.

## నవోదయలో సీటు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని పైడిమడుగు గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని దొమ్మాటి మాన్విత ప్రతిభ చాటింది. ఐదవ తరగతి చదువుతున్న మాన్విత, ఇటీవల విడుదలైన నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాలలో 92.5 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 18వ ర్యాంకు సాధించింది. ఈ ప్రతిభతో విద్యార్థి నవోదయ పాఠశాలలో ప్రవేశానికి ఎంపికైంది. గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాల నుంచి ఇలాంటి ఫలితం రావడం పాఠశాలకు, గ్రామానికి గర్వకారణమని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్ల ప్రభాకర్, ఉపాధ్యాయ బృందం మాన్వితను అభినందించారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం సమర్ధవంతంగా నిర్వహించాలి

### మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 18 పభాతవార్త:**

ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని జిల్లాలో సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో తహసిల్దార్లు, ఉపతహసిల్దార్లకు నిర్వహించిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని జిల్లాలో సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. 18 సంవత్సరాల వయసు నిండి అర్హత గల ప్రతి పౌరుడి వివరాలు ఓటరు జాబితాలు తప్పనిసరిగా నమోదు చేయాలని, అనర్హులు, డూప్లికేట్ నమోదు, మరణించిన, చిరునామా మారిన వారి వివరాల తొలగింపు ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఆ దిశగా జిల్లా అధికారులు అవసరమైన మార్గదర్శకాలను అందించాలని తెలిపారు. ఫారం6 (కొత్త ఓటరు నమోదు), ఫారం7 (పేరు తొలగింపు), ఫారం8 (సవరణ/మార్పు) దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి బూత్ స్థాయి అధికారుల సమన్వయంతో గుర్తింపు



పొందిన రాజకీయ పార్టీల ద్వారా నియమించబడిన బూత్ స్థాయి ఏజెంట్ల సహకారంతో ఇంటింటి సర్వేను సమర్ధవంతంగా నిర్వహించాలని, అవసరమైన చోట ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వృద్ధులు, వికలాంగులు, బలహీన వర్గాలకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని, ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగడానికి ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక ఉగాది పండుగ

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక ఉగాది పండుగ అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల పేర్కొన్నారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కోర్టులో ముందస్తు ఉగాది సంబరాలు జరిగాయి. జిల్లా కోర్టులో జరిగిన ఈ వేడుకలకు సునీత కుంచాల, స్వప్న రాణి భవాని ముఖ్య అతిథులుగా హాజరై అడ్వకేట్లతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సునీత కుంచాల మాట్లాడుతూ ఉగాది పండుగ తెలుగు కన్నడ ప్రజల ప్రధాన నూతన సంవత్సర పండుగగా ఎంతో ప్రాముఖ్యత కలిగిందని చెప్పారు. చైత్ర మాసం శుక్ల పక్షం తొలి రోజున జరుపుకునే ఈ పండుగ మన సంస్కృతికి నిదర్శనమన్నారు. ఉగాది అనే పదం సంస్కృతంలోని యుగాది నుండి వచ్చిందని ఇందులో యుగ అంటే కాలం ఆది అంటే ప్రారంభం అని వివరించారు. ఈ పండుగ కొత్త సంవత్సరానికి ఆరంభాన్ని సూచిస్తూ మన జీవితాల్లో కొత్త ఆశలు అవకాశాలు



తీసుకువస్తుందని తెలిపారు. అడ్వకేట్లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ వారు జీవన విలువల్లోనూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ డొంకెన రవీందర్, కోర్టు సూపరింటెండెంట్ శేఖర్, సీనియర్ అడ్వకేట్ మల్లారెడ్డి, కోటగిరి వాసు, మేకల మల్లేశం, బొంకూరి బాబ్జి, రెడ్డి నర్సింగం, అమిరిశెట్టి కృష్ణ, బొంకూరి నవీన్ కుమార్ పాల్గొన్నారు.

# జగిత్యాలలో ఏసీబీ దాడులు

### ఏసీబీ వలలో కరీంనగర్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్

### బినామీ ఖాతాలతో లంచాల పర్వం.20 లక్షల నగదు సీజ్!

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;**అక్రమ సంపాదనకు అలవాటు పడి, బినామీల ద్వారా లంచాలు వ సూలు చేస్తున్న కరీంనగర్ అర్బన్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ గుండేటి రాము ఏసీబీ అధికారులకు చిక్కారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని కరీంనగర్ రోడ్ లో గల తన నివాసంలో ఏసీ బి అధికారులు వాళ్ళ పని దాడులు చేశారు ఈ దాడులు మంగళవారం రాత్రి సమ యంలో ఏసీబీ అధికారులు రాముతో పాటు అతనికి సహకరించిన బినామీ జక్కని వేణును అదుపులోకి తీసుకున్నారు.గుండేటి రాము గతంలో వేములవాడ ఎక్సైజ్ ఎస్‌హెచ్‌ఓ గా పనిచేసిన కాలంలో ఒక బెల్లం వ్యాపారి నుండి క్రమం తప్పకుండా లంచాలు వసూలు చేసినట్లు ఏసీబీ దర్యాప్తులో తేలింది.నేరుగా డబ్బులు తీసుకో కుండా,తన స్నేహితుడు జక్కని వేణు బ్యాంక్ ఖాతాలను ఉపయోగించి 2022 నుండి 2024 వరకు యూపీఐ ద్వారా నిరంతరంగా డబ్బులు బదిలీ చేయించుకున్నారు.అనంతరం వేణు ఆ మొత్తాన్ని రాము, అతని తండ్రి శంకర్ ఖాతాలకు మళ్లించినట్లు అధికారులు గుర్తించారు.ఇన్‌స్పెక్టర్ రాము నివాసంలో ఏసీబీ అధికారులు నిర్వహించిన ఆకస్మిక సోదాల్లో లెక్కలు లేని 20 లక్షల నగదు లభించగా, దానిని స్వాధీనం చేసుకున్నారు.అక్రమ నగదు మూలాలను దాచిపెట్టడానికి బినామీ పద్ధతిని వాడినట్లు ఆధారాలు లభించడంతో వీరిద్దరినీ అరెస్టు చేశారు.వీరిని కరీంనగర్‌లోని ఎస్పీఈ అండ్ ఎసిబి ప్రత్యేక న్యాయమూర్తి ఎదుట హాజరు పరచగా,ప్రస్తుతం ఈ కేసుపై లోతైన దర్యాప్తు కొనసాగుతోంది.అవినీతికి పాల్పడే అధికారుల సమాచారాన్ని ఏసీబీకి తెలియజేయాలని అధికారులు కోరుతున్నారు.

# ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు శ్రీనివాసును పరామర్శించిన ఎమ్మెల్యే

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:**

జగిత్యాల ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కమటాల శ్రీనివాస్‌కి మోకాలి కీలు మార్పిడి శస్త్ర చికిత్స కాగా బుధవారం వారి స్వగృహంలో పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వెంట రాయికల్ మున్సిపల్ చైర్మెన్ కటకం రవీందర్,నాయకులు కప్పల శ్రీకాంత్, బోగ అరవింద్ తదితరులు ఉన్నారు.

# నవోదయలో నంబర్ వన్

## సూర్య పబ్లిక్ స్కూల్ విద్యార్థి అద్భుత ప్రదర్శన



**బీర్‌పూర్ ప్రభాతవార్త.** జగిత్యాల జిల్లా విద్యా రంగంలో బీర్‌పూర్ మండల కేంద్రంలోని సూర్య పబ్లిక్ స్కూల్ మరోసారి తన సత్తా చాటింది. అత్యంత ప్రతిష్టాత్మకమైన నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఈ పాఠశాల విద్యార్థి అద్భుత ప్రతిభ కనబరిచి సంచలనం సృష్టించారు.వివరాల్లోకి వెళితే మార్చి 2026లో విడుదలైన నవోదయ ఫలితాలలో సూర్య పబ్లిక్ స్కూల్ విద్యార్థి హెచ్. సభస్యవ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి నవోదయ సీటు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కట్ల కిరణ్ కుమార్ సగర్వంగా ప్రకటించారు. నవోదయ ఫలితాలతో హర్షం వ్యక్తం చేసిన పాఠశాల యాజమాన్యం విద్యార్థిని అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కట్ల కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. క్రమశిక్షణతో కూడిన బోధన, ఉపాధ్యాయుల కఠోర శ్రమ వల్లే ఈ విజయం సాధ్యమైందని కొనియాడారు. విద్యార్థి సభస్యవను వ్యక్తిగతంగా అభినందిస్తూ, తమపై నమ్మకంతో పిల్లలను స్కూల్‌లో చేర్పించిన తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని మెరుగైన ఫలితాలు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ విజయోత్సవ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎస్. జీవిత, అకాడమిక్ ఇంచార్జ్ ఎస్. పుష్పలత, మరియు ఉపాధ్యాయ బృందం ప్రేమ్ సాగర్, భాస్కర్ తదితరులు పాల్గొని విద్యార్థిని ఘనంగా సన్మానించారు.

# ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు

**జూలపల్లి,ప్రభాతవార్త:**జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామంలో



బుధవారం పోచమ్మ తల్లి బోనాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలందరూ పోచమ్మ తల్లి బోనాలు ఎత్తుకొని డప్పు చప్పులతో, ఒగ్గు కళాకారుల నృత్యాలతో వైభవంగా ఒక పండుగ వాతావరణంలో పోచమ్మ తల్లి ఆలయం వద్దకు తరలి వెళ్లి, భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది చిలుక ఆనంద్,కొంకటి అజయ్, సంపత్, మనోహర్ పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులు ప్రారంభం

**ఓదెల,ప్రభాతవార్త:**



ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్యపల్లె గ్రామంలో ఎం జి ఎన్ ఆర్ ఇ జి ఎస్ పథకం ద్వారా వచ్చిన 5 లక్షల నిధులతో సిసి రోడ్లు పనులను బుధవారం ప్రారంభించిన గ్రామ సర్పంచ్ పిట్టల రవికుమార్. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రానున్న రోజులలో ఎమ్మెల్యే సహకారంతో మరిన్ని నిధులతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని సర్పంచ్ రవికుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పెండం శ్రీకాంత్ కార్యదర్శి అమూల్య వార్డ్ మెంబర్లు రాజ్ కుమార్ అహల్య శారద శ్రీనివాస్ నవీన్ కొమురయ్య సమ్మయ్య కిష్ట స్వామి స్వామి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నవోదయలో ప్రతిభను చాటుకున్న వశిష్ట స్కూల్

**ఓదెల ,ప్రభాతవార్త:**



ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలోని వశిష్ఠ ఇంగ్లీష్ మీడియం స్కూల్ మరోసారి తన ప్రతిభను చాటుకుంది. 202526 విద్యా సంవత్సరానికి నిర్వహించిన నవోదయ ప్రవేశ పరీక్షల్లో ఈ పాఠశాలకు చెందిన విద్యార్థి వీరముట్టి తేజ్ (ఎస్. సతీష్) తన ప్రతిభ కనబరిచి నవోదయలో సీటు సాధించాడు గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థి కష్టపడి చదివి ఈ విజయాన్ని సాధించడం పట్ల గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వశిష్ట పాఠశాల ప్రిన్సిపాల్ మ్యాడగొని కిషన్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థి పట్టుదల, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం వల్లే ఈ ఫలితం సాధ్యమైందన్నారు. భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు విద్యార్థి వీరముట్టి తేజ్‌ను పాఠశాల సిబ్బంది, గ్రామ పెద్దలు అభినందించారు వశిష్ఠ స్కూల్ నుంచి ప్రతి ఏడాది మెరుగైన ఫలితాలు రావడం పట్ల ఈ ప్రాంతంలో మంచి పేరు సంపాదించిందని తెలిపారు.

# విద్యార్థుల్లో స్ఫూర్తి నింపిన ఉగాది

**సుల్తానాబాద్,ప్రభాతవార్త:**



సుల్తానాబాద్ మండలం ఐతరాజ్‌పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ముందస్తు ఉగాది సంబరాలు ఘనంగా నిర్వహించారు.సంప్రదాయ వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపింది.ఈ సందర్భంగా విద్యార్థులు ఉగాది పచ్చడిని స్వయంగా తయారు చేసి పండుగ విశిష్టతను చాటిచెప్పారు. పండుగల ద్వారా సంప్రదాయాలు,జీవన విలువలను తెలుసుకోవాలని ఉపాధ్యాయులు సూచించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. రజని మాట్లాడుతూ పండుగలు నమ్మకాలు, సంప్రదాయాల ప్రతిబింబమని తెలిపారు.ఉగాది పచ్చడి షడ్రుచుల సమ్మేళనంగా ఉండి, జీవితంలోని ఆనందం, బాధ, సవాళ్లు వంటి అనుభవాలను సూచిస్తుందని వివరించారు. ప్రతి పదార్థం ఒక భావానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.అలాగే రాబోయే వార్షిక పరీక్షల్లో విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని, ఉన్నత విద్య ద్వారానే మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని సూచించారు.ఒత్తిడిని అధిగమిస్తూ లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం. వెంకటస్వామి, టి. తిరుపతిరావు, అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు డి. శ్రీలత, ప్రీప్రైమరీ ఉపాధ్యాయురాలు కె. అనూష, కవిత, అంజలి, విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమ నీటి తరలింపును అడ్డుకోవాలని రెవెన్యూ అధికారులకు వినతి

## వెంకట్రావు పేట మాజీ సర్పంచ్ లింగారెడ్డి





**మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :** అక్రమ నీటిని తరలిస్తున్న నీటిని నిలిపివేయలని రెవెన్యూ డివిజన్ అధికారులకు బుధవారం కొమ్మిరెడ్డి లింగారెడ్డి వెంకట్రావుపేట మాజీ సర్పంచ్ వినతిపత్రం అందజేశారు. పట్టణంలోని 11వ వార్డుల గల మంచినీటి భావి నుండి వ్యవసాయనీకి సంబంధించిన మోటార్లను బిగించి అక్రమ నీటిని వారి వారి పంట పొలాలకు తరలిస్తున్నారని పేర్కొన్నారు. వేసవి దృశ్య వెంకట్రావు పేటలో తాగునీటికి ఇబ్బంది కలగకుండా ఉండేందుకే ఈ భావిని ఉపయోగించు కుంటున్నారని తెలిపారు. అంతేకాక అక్రమ విద్యుత్తు వినియోగిస్తూ ప్రభుత్వానికి విద్యుత్తును గండి కొడుతున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు దీనిపై చర్య తీసుకొని అక్రమ నీటిని తరలింపును అడ్డుకోవాలని వినతి పత్రంలో కోరారు. ఈద్గాను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈద్గాను పరిశీలించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వెంకట్రావ్ పెట్ మాజీ సర్పంచ్ కొమిరెడ్డి లింగారెడ్డి, మెట్పల్లి మాజీ ఉప సర్పంచ్ జెట్టి లింగం, ఈద్గా వద్ద నమాజ్ చేయుటకు వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యకు గురికాకుండా టెంట్లు, సామ్యాలను, మంచినీటి సౌకర్యాలను ఏర్పాటు చేయాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ముస్లిం కమిటీ అధ్యక్షులు వకీల్, బిల్డర్ కలీమ్, స్థానిక నేతలు కొమ్మిరెడ్డి తిరుపతి రెడ్డి, ఏసాల రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ ప్రార్థనలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

మెట్ పల్లి ముస్లిం సెంట్రల్ కమిటీ ప్రెసిడెంట్ అక్తర్ జానీ.

ఈద్గా వద్ద ఏర్పాట్లు పరిశీలించిన మున్సిపల్ చైర్మెన్ లింబాద్రి.



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** ముస్లింల పవిత్ర పండగ రంజాన్ ఈద్ ఉల్ ఫితర్ ప్రార్థనలకు ఈద్గా వద్ద మెరుగైన సౌకర్యాలు కల్పించాలని మెట్ పల్లి ముస్లిం సెంట్రల్ కమిటీ ప్రెసిడెంట్ అక్తర్ జానీ కోరారు.ఈసందర్భంగా మున్సిపల్ చైర్మెన్ మైలారపు లింబాద్రి,అధికారులతో కలిసి ఈద్గా వద్ద ఏర్పాట్లను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మెన్ లింబాద్రి మాట్లాడుతూ.. ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ మాసం చివరి రోజు జరుపుకునే ఈద్ ఉల్ ఫితర్ పండగ నిర్వహణకు బల్దియా తరుపున అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. ప్రార్థనల కోసం ఈద్గా కు వచ్చే భక్తుల సౌకర్యాల కల్పన కోసం గతంలో కంటే ఎక్కువ నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.తాగునీరు,వజు కోసం నీటి సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. నమాజు కోసం వచ్చే ముస్లింల కోసం అన్ని సౌకర్యాలు కల్పించి, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రంజాన్ పండగ ఏర్పాట్లకు నిధుల మంజూరుకు కృషి చేసిన కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు కు ముస్లిం సెంట్రల్ కమిటీ ప్రెసిడెంట్ అక్తర్ జానీ కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, కౌన్సిలర్లు ఖాజా అజీమ్,రెబ్బాస్ మహేష్, బత్తుల నరేష్, పందిరి రమేష్, కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మెన్ అడ్వకేట్ రజాక్, కమిటీ సభ్యులు నదీమ్, ఖాలీద్, కలిమ్ జానీ, ఇంతియాజ్, రయిస్, కలీం బిల్డర్,చాంద్, మున్సిపల్ డీఈ నాగేశ్వర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టు పురుగుల పెంపకం లాభదాయకం

**జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ అధికారి లత.**



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** పట్టు పురుగుల పెంపకం లాభదాయకమని జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ అధికారిణి లత అన్నారు. మండలంలోని వేంపేట గ్రామంలో రైతులు సాగుచేస్తున్న మల్బరీ, ఆయిల్ పామ్ తోటలను జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ అధికారి లత బుధవారం సందర్శించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పట్టు పురుగుల పెంపకం వల్ల రైతులకు ఎంతో లాభదాయకంగా ఉంటుందని,2ఎకరాలు ఒక యూనిట్ గా ఎస్ సి,ఎస్టి రైతులకు 90 సబ్సిడీ పైన రూ.5,35,140 /లు ,ఇతర రైతులకు75 సబ్సిడీ పైన రూ.4,38,390 /లు,షెడ్ నిర్మాణం,మల్బరీ మొక్కల పెంపకం,సామగ్రి కొనుగోలు తదితర అవసరాల కోసం రైతు ఖాతాలనందు జమచేయడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల రైతులు ఉద్యాన శాఖ కార్యాలయంలో సంప్రదించాలని,అదేవిధంగా ఆయిల్ పామ్ తోటల సాగు రైతులకు ఎంతో లాభదాయకంగా ఉంటుందని ఒక మొక్క ఖరీదు 193 / రూపాయలు ఉంటుందని కానీ 90 సబ్సిడీ తో రైతుకు రూ.20 /లు చెల్లిస్తే సరిపోతుందని, అలాగే ఆయిల్ పామ్ కి డ్రిప్ కి 90 , 80 సబ్సిడీ తో ఇవ్వబడుతుందని ఆసక్తి గల రైతులు ఉద్యాన అధికారిని, ఉద్యాన విస్తీరణ అధికారిని కానీ సంప్రదించాలని తెలిపారు.వీరి వెంట ఉద్యాన అధికారి శ్రీనివాస్, ఉద్యాన విస్తీరణ అధికారి అన్వేష్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో సమస్యలు పరిష్కరించాలి

అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా

కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.



**మెట్పల్లికోరుట్ల,ప్రభాతవార్త:** కోరుట్ల నియోజకవర్గంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని,ఆసుపత్రుల పరిస్థితిపై ప్రభుత్వ దృష్టికి మరోసారి తీసుకెళ్ళినట్లు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ..గత రెండున్నర సంవత్సరాలుగా ప్రభుత్వ ఆసుపత్రుల విషయమై పలుమార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినప్పటికీ పట్టించుకోలేదని..కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ఇప్పటికీ ప్రాథమిక వైద్య పరికరాల కొరత తీవ్రంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో ఈ ఎన్ టి సర్జన్,జనరల్ సర్జన్ ఉన్నప్పటికీ అవసరమైన ఇన్స్ట్రుమెంట్స్ లేకపోవడం వల్ల ప్రజలకు సరైన వైద్యం అందడం లేదని తెలిపారు. వెంటనే అవసరమైన పరికరాలను సమకూర్చాలని ప్రభుత్వాన్ని కోరారు.అలాగే మెట్పల్లి ప్రభుత్వ ఆసుపత్రి పాత భవనం అత్యంత దుర్దశలో ఉండి ఎప్పుడైనా కూలిపోయే పరిస్థితిలో ఉందని,కొత్త భవనం నిర్మాణం దాదాపు 90 శాతం పూర్తి అయినప్పటికీ, చిన్నపాటి పనులు మిగిలి ఉండటంతో ప్రజలకు ఉపయోగం లోకి రాలేదని తెలిపారు. అవసరమైతే పూర్తి వివరాలతో రిపోర్ట్ తీసుకుని వెంటనే మిగిలిన పనులను పూర్తి చేసి ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని కోరుట్ల,మెట్పల్లి ప్రాంతాల్లో వైద్య సదుపాయాలను మెరుగుపరచడం అత్యవసరమని ఎమ్మెల్యే సంజయ్ అసెంబ్లీలో స్పష్టం చేశారు.

# మెట్‌పల్లి వార్త

# శ్రీ సూర్యోదయ హై స్కూల్ నందు ముందస్తు ఉగాది వేడుకలు

మెట్ పల్లి కల్చరల్,ప్రభాత వార్త:



శ్రీ సూర్యోదయ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం నందు పరాభావ నామ నూతన సంవత్సరం సందర్భంగా ముందస్తు ఉగాది సంబరాలు స్కూల్ యాజమాన్యం ఆద్వర్యం లో బుదవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో పాఠశాలకు వేంచేసి ఉగాది వేడుకలను జరుపుకున్నారు. ఉగాది పచ్చడిని అందరూ ప్రసాదం గా స్వీకరించి షడ్రుచులను ఆస్వాదించి అందులో ఉన్న ఆరు రుచుల లాగే అందరి జీవితాల్లో ఆనందం వెల్లి విరిసేలా ఈ యొక్క వేడుకలను జరుపుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల యాజ మాన్యం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# అన్నపూర్ణ అమావాస్య సందర్భంగా అన్నదానం.

మెట్పల్లిలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సేవలు.



**మెట్పల్లి అర్బన్ ప్రభాతవార్త :** మెట్పల్లి పట్టణంలోని పాత మండల పరిషత్ కార్యాలయంలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నపూర్ణ అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రస్ట్ అధ్యక్షులు పుల్ల జగన్ గౌడ్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మైలారపు రాంబాబు, పుల్ల జగన్ గౌడ్ మరియు పుల్ల శ్రీనివాస్ గౌడ్‌లను శాలువాతో సన్మానించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సమాజ సేవలో భాగంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ట్రస్ట్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు తమవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులను అభినందించారు.

# జ్ఞానోదయ డిగ్రీ కళాశాలలో ముందస్తు ఉగాది వేడుకలు



**మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త:** మెట్పల్లి పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఆధ్వర్యంలో బుధవారం ముందస్తు ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని తెలుగు నూతన సంవత్సర వేడుకను కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ మరియు అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రకరకాల పిండి వంటలను, ఉగాది పచ్చడిని చేసి ఈ కార్యక్రమన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం కళాశాలలో ప్రతి పండుగ ముందస్తుగా జరుపుకోవడం జరుగుతుందని, అదేవిధంగా ఈ నూతన సంవత్సరంలో అందరూ బాగుండాలని అందరికీ ముందస్తుగా ఉగాది శుభాకాంక్షలు తెలియ జేసారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకట కుమార్, వైస్ ప్రిన్సిపాల్ రాజు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది వేడుకలకు సర్వం సిద్ధం....

పరాభవ నామ సంవత్సరానికి ఘన స్వాగతం!

షడ్రుచుల సమ్మేళనం.. రాజన్న క్షేత్రంలో పంచాంగ శ్రవణానికి ఏర్పాట్లు

కొత్త ఆశలు.. కొత్త ఆశయాలు....

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

తెలుగువారి తొలి పండుగ ఉగాది. చైత్ర శుద్ధ పాడ్యమి రోజున సృష్టికర్త బ్రహ్మదేవుడు సృష్టిని ప్రారంభించినట్లు పురాణాలు చెబుతున్నాయి. వసంత కాలం రాకతో ప్రకృతి అంతా సరికొత్తగా ముస్తాబవుతుంది. ఎండిన చెట్లు చిగుర్చి, కోయిలమ్మ కుహూ రాగాలతో వాతావరణం ఎంతో ఆహ్లాదకరంగా మారుతుంది. ఈ పండుగ కేవలం కాలగమన మార్పు మాత్రమే కాదు, మన సంస్కృతిని, సంప్రదాయాన్ని చాటిచెప్పే గొప్ప పర్వదినం.తెలుగు కాలమానం ప్రకారం అరవై ఏళ్ల చక్రంలో ఈ ఏడాది ఖిపరాభవఖి నామ సంవత్సరం ప్రవేశిస్తోంది. ఈ సంవత్సరంలో ధర్మం పట్ల ఆసక్తి పెరుగుతుందని, ప్రజలలో సేవా దృక్పథం పెంపొందుతుందని పండితులు చెబుతున్నారు. గత ఏడాది అనుభవాలను పాఠాలుగా మలుచుకుని, కొత్త ఉత్సాహంతో అడుగులు వేయడానికి ఈ సంవత్సరం వేదిక కానుంది.

## షడ్రుచుల సందేశం ఉగాది పచ్చడి

ఉగాది అనగానే గుర్తుకు వచ్చేది ఉగాది పచ్చడి. తీపి, వొగరు, చేదు, కారం, ఉప్పు, పులుపు అనే ఆరు రుచుల సమ్మేళనంతో తయారయ్యే ఈ పచ్చడి మన జీవిత సారాంశం. జీవితంలో ఎదురయ్యే కష్టసుఖాలను, బాధలను, సంతోషాలను సమానంగా స్వీకరించాలనే గొప్ప తాత్విక సందేశాన్ని ఈ ప్రసాదం అందిస్తుంది. వేపపూవు చేదును, బెల్లం తీపిని కలిపి తిన్నట్లే జీవితాన్ని కూడా స్వీకరించాలని దీని అంతరార్థం. రాజన్న సిరిసిల్ల జిల్లాలో లోగిళ్లలో ఈ పచ్చడి తయారీకి గృహిణులు ఇప్పటికే ముమ్మరంగా ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

## సిరిసిల్ల నేతన్నల ఇంట నూతన కాంతులు

రాజన్న సిరిసిల్ల జిల్లాకు వస్త్ర పరిశ్రమ వెన్నెముక వంటిది. ఈ పరాభవ నామ సంవత్సరంలో నేతన్నల జీవితాల్లో మరింత ఆర్థిక పుష్టి కలగాలని జిల్లా ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. ముఖ్యంగా ఖివర్కర్ టు ఓనర్ఖి పథకం లాంటి పథకాలు ముందుకు సాగి కార్మికుల స్థితిగతులు మెరుగుపడాలని, మగ్గాల చప్పుడుతో జిల్లా ప్రగతి పథంలో సాగాలని కోరుకుంటున్నారు. కొత్త బట్టలు ధరించి, మామిడి తోరణాలతో ఇళ్లను అలంకరించి, పిండివంటలతో ఉగాదిని జరుపుకోవడం ప్రత్యేకత.

## పంచాంగ శ్రవణం భవిష్యత్తు దిశానిర్దేశం

ఉగాది రోజున మరో ముఖ్యమైన ఘట్టం పంచాంగ శ్రవణం. కొత్త సంవత్సరంలో ఆదాయవ్యయాలు, రాజపూజ్యంఅవమానం వంటి అంశాలను తెలుసుకోవడం ఆచారంగా వస్తోంది. ఈ ఏడాది పరాభవ నామ సంవత్సరంలో జిల్లాలో వర్షాలు ఎలా కురుస్తాయి? వ్యవసాయం, వ్యాపారాలు ఎలా ఉంటాయి? వంటి విషయాలను ఆలయాల్లో పండితుల ద్వారా వినడం ప్రజలకు ఒక దిశా నిర్దేశంలా పనిచేస్తుంది. జిల్లాలోని వేములవాడ రాజన్న క్షేత్రంతో పాటు ఇతర ప్రధాన దేవాలయాల్లో, గ్రామాలలో ముఖ్య కూడళ్ళ వద్ద పంచాంగ శ్రవణానికి ఏర్పాట్లు పూర్తి చేశారు.

# సిరిసిల్లలో ఘనంగా ఉగాది కవి సమ్మేళనం

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:




రాజన్న సిరిసిల్ల జిల్లా మానేరు రచయితల సంఘం ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో ఖిఉగాది కవి సమ్మేళనంఖి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పురపాలక సంఘం అధ్యక్షురాలు జిందం కళా చక్రపాణి, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు నాగుల సత్యనారాయణ, డిఎస్పి నాగేంద్ర చారి, తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర అధ్యక్షులు వొంటి మల్లారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్పర్సన్ జిందం కళా చక్రపాణి మాట్లాడుతూ.. శ్రీ పరాభవ నామ సంవత్సర వేళ, పండుగకు ఒకరోజు ముందే కవి సమ్మేళనం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సమాజాన్ని చైతన్య పరిచే శక్తి కవులకు ఉందని, మరీ ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర సాధనలో కవులు, కళాకారులు పోషించిన పాత్ర చిరస్మరణీయమని కొనియాడారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కవులు తమ కవితలను వినిపించగా, వారిని అతిథులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 30వ వార్డు కౌన్సిలర్ మంచి రేణుక శ్రీనివాస్, మానేరు రచయితల సంఘం అధ్యక్షులు భూమేష్, ప్రధాన కార్యదర్శి ఆడెపు లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులు, కవులు మరియు పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# చెట్టు కొమ్మ విరిగిపడి చికిత్స పొందుతూ యువకుడు మృతి



**గొల్లపల్లి, ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు చెట్టు కొమ్మ విరిగిపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని బీబీ రాజుపల్లిలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మల్లీ నాయక్ (26) తన పొలం పక్కన ఉన్న చెట్టుపై కోతులు తరచుగా వచ్చి పంటను నాశనం చేస్తున్నాయి.కోతుల బెడదను తగ్గించేందుకు మల్లీ నాయక్ చెట్టు కొమ్మను నరికే ప్రయత్నం చేస్తుండగా, ఆకస్మికంగా పెద్ద కొమ్మ విరిగి అతని మీద పడింది. ఈ ఘటనలో అతనికి తీవ్ర గాయాలు అయ్యాయి. గమనించిన రైతులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అంబులెన్స్‌లో జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం జగిత్యాలలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ మల్లీ నాయక్ మృతి చెందాడు.మృతుడికి భార్య మోనిక, ఏడాదిన్నర వయసున్న బాబు ఉన్నారు. ప్రస్తుతం మోనిక గర్భవతిగా ఉండటం కుటుంబానికి మరింత విషాదాన్ని మిగిల్చింది. యువకుడి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుము కున్నాయి. కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# బైక్ చోరీ కేసులో నిందితుడికి జైలు శిక్ష

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

మోటార్ సైకిల్ దొంగతనం కేసులో నిందితుడికి జైలు శిక్ష విధిస్తూ సిరిసిల్ల ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ బుధవారం తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం 25102025న సిరిసిల్ల పట్టణ పరిధిలో గజబింకార్ నారాయణ ఇంటి వద్ద నిలిపి ఉంచిన మోటార్ సైకిల్‌ను నిందితుడు దొంగిలించాడు. ఈ ఘటనపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిరిసిల్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తులో నిందితుడు రమేష్ లక్ష్మీనారాయణన్ హనుమకొండ జిల్లా వాసి అని గుర్తించి, అతనిపై కేసు నమోదు చేసి కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు.ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ సందీప్ వాదనలు వినిపించగా, కోర్టు కానిస్టేబుల్ నరేష్ సాక్షులను కోర్టు ముందుకు హాజరుపరిచారు.కేసులోని సాక్ష్యాధారాలు, సాక్షుల వాంగ్మూలాలను పరిశీలించిన న్యాయమూర్తి నిందితుడు రమేష్ లక్ష్మీనారాయణన్ దోషిగా తేల్చి మూడేళ్ల కారాగార శిక్ష విధించారు.

# జిల్లాలో ఎల్‌పీజీ గ్యాస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:** జిల్లాలో ఎల్‌పీజీ గ్యాస్ సరఫరాపై పర్యవేక్షణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా స్థాయి ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ ఏర్పాటుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో జిల్లా పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో ఎల్‌పీజీ గ్యాస్ కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించినట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు తెలిపారు.ఈ కంట్రోల్ రూమ్‌లో విధులు నిర్వహించేందుకు టి. సృజన, వి. వినాయక్ లు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. జిల్లాలో ఎల్‌పీజీ గ్యాస్‌కు సంబంధించిన సమస్యలు ఎదురైతే వినియోగదారులు 8008429738 ఫోన్ నంబర్‌కు సంప్రదించి తమ ఫిర్యాదులను తెలియజేయవచ్చని తెలిపారు.

# వాణినికేతన్‌లో ముందస్తు ఉగాది వేడుకలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని వాణినికేతన్ పాఠశాలలో బుధ వారం ముందస్తు ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి.పాఠశాల ఆవరణలో ఉగాది పచ్చడిని తయారుచేసి విద్యార్థులకు పంపిణీ చేశారు.వసంత రుతువు ఆరంభం కావడముతో చెట్లు చిగురిస్తాయని పేర్కొన్నారు.షడ్రుచుల సమ్మిళితమైన ఉగాది పచ్చడి లాగా ప్రతి ఒక్కరి జీవితాలలో కష్టసుఖాలు ఉంటాయని వాటిని సమానంగా స్వీకరించాలని కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.కార్యక్రమంలో ప్రిన్సిపల్ తూముకుంట శ్రీనిధి, ఉపాధ్యాయులు సుమంగళి, శోభ, రేఖ, మహాలక్ష్మి, లావణ్య, సునంద, మోనిక, కళ్యాణి, రేణుక, జలజ, శాంత, పద్మ, ేంణుక, సునీత, స్వాతి పాల్గొన్నారు.

# ఐఎన్‌టిఎస్ఓ పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభ

**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :** సిరిసిల్ల పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఐ ఎన్ టి ఎస్ ఓ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. కరీంనగర్ జోన్ స్థాయిలో పరీక్షల్లో గెలుపొందిన విద్యార్థులకు లాప్ టాప్, ట్యాబును అందజేశారు. బుధవారం జిల్లా సంయుక్త కార్యాలయంలో కలెక్టర్ గరిమ అగ్రవాల్ విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలకు చదువుతో పాటు ఆటపాటలలో కూడా అవకాశాలు కల్పించాలన్నారు. పోటీ పరీక్షలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. 3 వ తరగతి విద్యార్థికి ఊర్వశికి లాప్ టాప్, చిత్ర 8 వ తరగతి విద్యార్థికి ట్యాబును గెలుపొందారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజిరెడ్డి, కోఆర్డినేటర్ రాంబాబు, రవీందర్, రజిత, నిర్మల తదితరులు పాల్గొన్నారు

# సిరిసిల్ల వార్త



# జిల్లా కలెక్టర్ రాక..

ముందస్తు సమాచారంతో ఆసుపత్రి సిబ్బంది అలర్ట్!!

ప్రతి దినం అందుబాటులో ఇలాగే ఉంటారా: కలెక్టర్



**గంభీరావుపేట, ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ వస్తుందన్న ముందస్తు సమాచారంతో సామాజిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది అలర్ట్ అయ్యారు. బుధవారము గంభీరావుపేట సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తనిఖీ చేశారు. కలెక్టర్ వస్తుందన్న ముందస్తు సమాచారం తెలవడంతో ఆసుపత్రిని ఎన్నడు లేని విధంగా పరిశుభ్రం చేయడంతో పాటు ఆస్పత్రిలో పనిచేసే సిబ్బంది అలర్టై విధులకు హాజరయ్యారు. ఆస్పత్రిలోని ప్రతి విభాగం జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి, సిబ్బంది అలర్ట్ గా కనిపించడంతో తాను వచ్చానని కాకుండా, ప్రతి దినం ఇలాగే వస్తున్నారా అని కలెక్టర్ ఈ సందర్భంగా ప్రశ్నించారు. కలెక్టర్ రాకతో కనిపించిన ఆసుపత్రి పరిశుభ్రత, సిబ్బంది అలర్ట్ నిత్యం కనిపిస్తే ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందే అవకాశాలు ఉన్నాయి.

# ట్రాక్టర్ ఢీకొని బాలుడు మృతి

ముస్తాబాద్ ప్రభాత వార్త:



ట్రాక్టర్ ఢీకొని బాలుడు మృతి చెందిన ఘటన ముస్తాబాద్ మండలం మొర్రాపూర్ గ్రామములో చోటు చేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం మొర్రాపూర్ గ్రామానికి చెందిన భూక్యా యాదగిరి,కవిత దంపతుల కుమారుడు భూక్యా విషాన్(8)బుధవారం ఉదయం స్కూల్ నుంచి ఇంటికి వచ్చి,సైకిల్ పై వెళ్తున్న క్రమములో కంకర లోడ్ తో వస్తున్న ట్రాక్టర్ బలంగా ఢీకొనడముతో విషాన్ అక్కడికక్కడే మృతి చెందాడు.విషాన్ మృతితో గ్రామములో విషాద ఛాయలు అలుముకున్నాయి.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గణేష్ తెలిపారు.

# గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండలములోని బోటి మీదిపల్లెలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి బుధవారం భూమి పూజ చేశారు.సర్పంచ్ గౌరవేణి శ్రీవాణి సుమన్ ఆధ్వర్యంలో జరిగిన భూమి పూజ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.నూతనంగా ఏర్పడ్డ బోటిమీదిపల్లె గ్రామములో కార్యాలయం నిర్మించడం కోసం భూమి పూజ చేయడం హర్షనీయమని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి,ఉప సర్పంచ్ గౌరవేణి లతికా నరేష్, పాలకవర్గ సభ్యులు, అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా పదవ తరగతి పరీక్షల నిర్వహణ

## -పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

పదవ తరగతి వార్షిక పరీక్షల సందర్భంగా బుధవారం జగిత్యాలలోని ప్రభుత్వ పాఠశాల (పురానిపేట) పరీక్ష కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్ పరిశీలించారు.పరీక్షా కేంద్రంలో నిర్వహణ విధానం, ప్రశ్నపత్రాల భద్రత, హాల్ టికెట్ల పరిశీలన ప్రక్రియలను ప్రత్యేకంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్ మాట్లాడుతూవిద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు.పరీక్షా గదుల్లో వెలుతురు, తాగునీరు, శౌచాలయాల నిర్వహణ సక్రమంగా ఉన్నాయా అనే విషయాలను పరిశీలించారు.విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మొబైల్ ఫోన్లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రంలోకి అనుమతించరాదని స్పష్టం



చేశారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ సక్రమంగా కొనసాగాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.పరీక్షల సమయంలో పారదర్శకత, క్రమశిక్షణ పాటించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. పరీక్షా సిబ్బంది తమ విధులను నిబద్ధతతో, భాధ్యతగా నిర్వహించాలని సూచించారు. ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.విద్యుత్ సరఫరా అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు.పరీక్షలు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ఈ పరిశీలనలో డి ఈ ఓ కె. రాము , సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



# రైతుల ముందస్తు అరెస్టులు

## అసెంబ్లీ ముట్టడిస్తారని రైతు నాయకుల అరెస్ట్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల రైతు ఐక్య వేదిక ఆధ్వర్యంలో మొక్కజొన్న కేంద్రాల ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వం నిరక్ష్యంల తో అసెంబ్లీ ముట్టడి కి సమాయాత్తమైన రైతు నాయకులను ఉదయం నుండి ముందస్తు అరెస్ట్ లకు తెరదీశారు . పోలీసు యంత్రాంగం, జిల్లా కేంద్రానికి దగ్గర ఉండే రైతు ఐక్య వేదిక గౌరవ అధ్యక్షులు పన్నాల తిరుపతి రెడ్డి, బందెల మల్లయ్య లను జగిత్యాల రూరల్ పోలీస్ లు , రైతు ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు నల్ల రమేష్ రెడ్డి, బద్దం శ్రీనివాస్ రెడ్డి లను ఇబ్రహీంపట్నం,చెరుకు ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్షులు మామిడి నారాయణ రెడ్డి, మారు మురళీ ధర్ రెడ్డి, గురిజాల రాజి రెడ్డిలను మెట్ పెల్లి లో, కొడుమ్యాల లో నరసింహ రెడ్డి,భూషణ్ రావు పేట్ సర్పంచ్ బద్దం మహేందర్ రెడ్డి, రిక్కల సంజీవ్, గడ్డం శేఖర్, కందిరి కిషన్ లను కథలాపూర్, నేరెళ్ల భూమా రెడ్డి లను మాల్యాల పోలీస్ లు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా పన్నాల తిరుపతి రెడ్డి గారు మాట్లాడుతూ రైతు పండించిన మక్కల కు మద్దతు ధర 2400 అయితే బహిరంగ మార్కెట్ లో 16001800 మాత్రమే పెడుతూ దళారులు రైతులను మోసం చేస్తుంటే మార్క్ ఫెడ్ ద్వారా మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాట్లు చెయ్యాలని 15 రోజుల క్రితం జిల్లా అడిషనల్ కలెక్టర్ గారికి ప్రజావాణిలో వినతిపత్రం ఇవ్వడం తో పాటు, మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మన్ కుమార్ గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అయినా నిరక్ష్యంల వీడకపోవడంతో అసెంబ్లీ ముట్టడికి సిద్దమైన రైతు నాయకులను ఇలా ముందస్తు అరెస్ట్ లు చేయడం హేయమైన చర్య అని, ఓ వైపు వాతావరణ శాఖ సైతం 15 రోజుల క్రితమే అకాల వర్షాల హెచ్చరిక లు జారీ చేసిన నేపథ్యంలో, రెండు రోజుల నుండి రాష్ట్ర వ్యాప్తంగా అకాల వర్షాలు పడుతున్న నేపథ్యంలో రైతులు పండిన పంటను నష్టపోయే పరిస్థితి దృష్ట్యా ఇప్పటికైనా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు,

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆప్టిట్యూడ్,రీజనింగ్ శిక్షణ

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**

స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అటానమస్ జగిత్యాల లో "నాంది ఫౌండేషన్" మరియు "తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్" ఆధ్వర్యంలో అనువర్తన నైపుణ్యాలైన ఆప్టిట్యూడ్ మరియు రీజనింగ్ పై మహీంద్రా ప్రైడ్ క్లాస్ రూమ్ ద్వారా 3 రోజుల శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. మూడు రోజుల పాటు జరిగిన ఈ శిక్షణ లో విద్యార్థులకు సంఖ్యా వాచక సంబంధాలు, రక్త సంబంధాలు,దిశలు,కాల వ్యవధి మొదలగు వాటిపై ట్రైనర్ పి.సాగర్ బాబు వివిధ ఉదాహరణలతో శిక్షణ ఇచ్చారు.ఇటువంటి ట్రైనింగ్ ద్వారా విద్యార్థుల్లో తార్కిక ఆలోచన మరియు విశ్లేషణాత్మక నైపుణ్యాలు పెరిగి విద్యార్థులు పోటీ పరీక్షల్లో వచ్చే ప్రశ్నలకు సులభంగా జవాబులు సాధిస్తారాణి ,తద్వారా ఉన్నత ఉద్యోగాలు సంపాదించగలరని ఇంచార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి.ప్రమోద్ కుమార్ తెలి



పారు. కోఆర్డినేటర్ జి.నీరజ మాట్లాడుతూ 79 మంది విద్యార్థులు ఈ శిక్షణ ద్వారా లబ్ది పొందారని తెలిపారు. నేర్చుకున్న నైపుణ్యాలను ఉపయోగంలో పెడుతూ విద్యా, ఉద్యోగ సాధనలో ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.జి . చంద్రయ్య, డా. జి.శ్రీలత. మెంటార్ జి.తిరుపతి, జి.సంగీతదితర అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# తడిచెత్త పొడిచెత్త వేరుచేయడంపై అవగాహన

**రాయికల్ ప్రభాతవార్త:**



రాయికల్ పట్టణంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం 9వ వార్డులో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, కమిషనర్ కీర్తి నాగరాజు, కౌన్సిలర్ బత్తిని మహేశ్వరిలు తడి చెత్త పొడి చెత్త వేరు చేయడంపై ప్రజలకు అవగాహన కల్పించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. తవ్విన సిసి రోడ్లు పరిశీలించారు. డ్రైనేజీ పూడికతీత, పిచ్చి మొక్కల తొలగింపు వంటి పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తిని నాగరాజు, మచ్చ శేఖర్, బత్తిని భూమయ్య, రాజేష్, బొద్దుల శివ, వార్డు అధికారి సుష్మ, ఆర్పి శ్యామల, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్కానింగ్ సెంటర్లలో హెల్త్ ఆఫీసర్ల తనిఖీలు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



జగిత్యాలలోని పలు స్కానింగ్ సెంటర్లలలో బుధవారం మెడికల్, హెల్త్ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హెల్త్ అధికారులు మాట్లాడుతూ గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధిత చట్టం 1994 ప్రకారం లింగ నిర్ధారణ చేసి ఆడ, మగ అని చెప్పడం చట్టరీత్యా నేరమని, స్కానింగ్ సెంటర్లలో స్కానింగ్ మిషన్స్, డాక్టర్ల అర్హత ధ్రువీకరణ పత్రాలు దరఖాస్తు చేసుకున్న విధంగానే ఉన్నాయా అని నిర్ధారించుకున్నారు. ఫారం ఎఫ్ లు ప్రతి నెల 5వ తారీఖు లోపు వారికి కేటాయించబడిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేన్నద్ర, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సబ్మిట్ చేయవలసిందిగా ఆదేశించారు. ఫారం ఎఫ్ లు ఆన్లైన్లో, ఆఫ్లైన్లో ఒకే విధంగా ఉండాలన్నారు. లింగ నిర్ధారణ చేసేటప్పుడు పేషంట్లకు కనపడే విధంగా ఇక్కడ లింగ నిర్ధారణ చేయబడదు లింగ నిర్ధారణ చేసినచో కఠిన చర్యలు తీసుకోబడతాయని ఫ్లెక్సీ బోర్డులు, ఫోం బోర్డులు ఏర్పాటు చేయవలెనని తెలిపారు. ఈ నిబంధనలు అతిక్రమించి లింగ నిర్ధారణ చేసినచో జరిమానా విధించబడడమే కాకుండా గర్భిణీ మినహా ప్రోత్సహించిన వారిపై కూడా జరిమానా, మూడు నెలల జైలు శిక్ష కూడా ఉంటుందని, వైద్యుల రిజిస్ట్రేషన్ కూడా రద్దుపరుచబడతాయని తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన వారికి నోటీసులు జారీ చేయబడతాయన్నారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్స్ కటుకం భూమేశ్వర్, తరాల శంకర్, ఆరోగ్య విస్తీర్ణ అధికారి రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో అన్న ప్రసాదం

**జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:**జిల్లా కేంద్రం అరవింద నగర్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో అన్నపూర్ణ అన్న ప్రసాద సేవా సమితి వారు ప్రతి అమావాస్యకు అన్న ప్రసాదం అందించే కార్యక్రమంలో భాగంగా ఈ అమావాస్య రోజు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వందలాది మంది ఈ కార్యక్ర మంలో అన్న ప్రసాదం స్వీకరించారు. ఈనాటి కార్యక్రమంలో నూతనంగా కౌన్సిలర్ లు గా ఎన్నికైన అరవ లక్ష్మి అల్లాల సరిత,కోరు కంటి రాము,పులి శ్రీధర్,మరియు ఆలయ నిర్వాహకులు కొత్త మోహన్, ఊ2టూరి ఉమాపతి,వీరబత్తిని శ్రీనివాస్, కొత్తపెల్లి శ్రీనివాస్, కొత్తపెల్లి నాగభూ షణం, సేవా సమితి సభ్యులు చకినం ప్రసాద్,గంప రాము, బోనగిరి సురేష్,మురికి రమణ, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.



# గాయత్రి జ్ఞానమందిర అభివృద్ధికి సహకారమందిస్తాం

## జగిత్యాల బల్దియా చైర్మన్ సమిడ్ల వాణి శ్రీనివాస్

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**ఆధ్యాత్మిక సేవలో పుణితమవుతున్న శ్రీ విశ్వ గాయత్రి పరివార్ సేవలు అభినందనీయమని జగిత్యాల బల్దియా చైర్మన్ సమిడ్ల వాణి శ్రీనివాస్ కొనియాడారు. బుధవారం శ్రీ విశ్వ గాయత్రి పరివార్ గురూజీ అశోక్ గుప్తా పర్యవేక్షణలో కొమురవెల్లి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమావాస్య గాయత్రి మహా యజ్ఞం లో చైర్మన్ వాణి శ్రీనివాస్, మహిళ కౌన్సిలర్ లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. నూతనం గా ఎన్నికైన చైర్మన్ మరియ కౌన్సిలర్లను వేద ఆశీర్వాదం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. కళాశ్రీ గుండేటి రాజు, గొల్లపెల్లి శ్రీరాములు గౌడ్, గాయకుడు తెల్ల మురళి మధు, కౌన్సిలర్లు దయాల చంద్ర కళ శంకర్, బొల్లారపు స్వప్న, బడుగు పద్మ రాజేందర్, సిరిపురం శ్రీలత శ్రీనివాస్, నాగరాజు, అరవ లక్ష్మీ రాజు,నాగభూషణం, ఎల్లా గంగారాజం, నాగేంద్ర చారి, అమర్నాథ్, మల్లేశం, కొమురవెల్లి లక్ష్మీ , సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రం లో ముస్లిం పెన్షనర్లకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.సీనియర్ సిటిజెన్స్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విందులో హరి అశోక్ కుమార్ మాట్లాడారు.సోదర భావానికి,మత సామరస్యా నికి రంజాన్ పండుగ ప్రతీక అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి. సి. హన్మంత్ రెడ్డి, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, సహాయ అధ్యక్షులు బొల్లం విజయ్, ఉపాధ్యక్షులు పూసాల అశోక్ రావ్, ఎం. డి. యాకూబ్, ఆర్గనై జింగ్ కార్యదర్శులు సయ్యద్ యూసుఫ్, ఎం. డి. ఇక్బాల్,రహీం, తదితరులు పాల్గొన్నారు.

## కిమ్స్ లో ఉగాది వేడుకలు

**కరీంనగర్ కల్చరల్,ప్రభాతవార్త:**

కరీంనగర్ కిమ్స్ హోటల్ మేనేజ్మెంట్ కళాశాలలో ఉగాది పండుగను పురస్కరించుకొని బుధవారం ముందస్తుగా వేడుకలు ఘనంగా




నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ పేర్యాల రవీందర్ రావు తన సతీమణి, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఉగాది పండుగ తెలుగు సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. విద్యార్థులు సంప్రదాయాలను కాపాడాలని సూచించారు. భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ఆకాంక్షి ంచారు. ఉత్సాహభరితంగా సాగిన ఈ వేడుకలు కళాశాలలో పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చాయి. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోరా జాన్సన్ లలో ముందస్తు ఉగాది

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

నగరంలోని కోర జాన్సన్ పాఠశాలలో బుధవారం తెలుగు నూతన సంవత్సర ఉగాధిని పురస్కరించుకొని పాఠశాల చైర్మన్ మహిపాల్




రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగల సంతోషరెడ్డి లు అమ్మవారి విగ్రహానికి జ్యోతి ప్రజ్వలన చేసి, కృష్ణుడి విగ్రహానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు ఉగాది పండుగ ప్రాముఖ్యతని తెలియచేసే నృత్యాలతో అలర్నిచారు. డైరెక్టర్లు హరికృష్ణ, సంతోష్ రెడ్డి లు మాట్లాడుతూ విద్యార్థులందరికీ పరాభవ నామా సంవత్సర శుభకాంక్షలు తెలియజేశారు. ఉగాది జీవితంలో సుఖసంతోషాలని కలుగచేయాలని కొత్త కొత్త ఆశలతో కొత్త పుంతలతో విద్యార్థుల జీవితాలు ఆనందాల హరివిల్లు నింపాలని కోరుకున్నారు. ఉగాది అంటే కొత్తదనానికి ప్రారంభం అని పేర్కొన్నారు.

## భగవతిలో ముందస్తు ఉగాది సంబరాలు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

కరీంనగర్ ఆర్విన్ ట్రీ, భగవతి పాఠశాలలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ముందస్తుగా ఘనంగా వేడుకలు బుధవారం నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా పాఠశాలలో ఉగాది సంబరాలు జరుపుకున్నారు. విశ్వావసు నామ సంవత్సరాన్ని పూర్తిచేసుకుని పరాభవ నామ సంవత్సరంలోకి అడుగిడుతున్న శుభసందర్భంలో ముందస్తుగా నిర్వహించిన ఈ వేడుకలు విద్యార్థుల్లో సంస్కృతి, సంప్రదాయాల పట్ల అభిరుచిని పెంచుతాయని, మూలాలను, ఆచారాలను మరచిపోవద్దన్నారు. పాఠశాల చైర్మన్ బి. రమణారావు, 60 తెలుగు సంవత్సరాలను అలవోకగా అర నిమిషంలోపు చెప్పిన విద్యార్థి జె. భువన్‌ను ప్రత్యేకంగా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, సమన్వయకర్తలు, తెలుగు భాషోపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## మక్తపల్లి లో వైభవంగా పోచమ్మ బోనాలు....

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మక్తపల్లిలో పోచమ్మ బోనాలు గ్రామ సర్పంచ్ గాండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళలందరూ రోజంతా ఉప వాస దీక్షి తో నెత్తిన బోనం ఎత్తుకొని డప్పు చప్పుళ్లతో శివ సత్తుల పూనకాలతో ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరుకున్నారు. ఆలయం చుట్టూ ప్రదక్షి ణలు చేసి అమ్మ వారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. వర్షాలు సమృద్ధిగా



కురిసి పాడి పంటలు చల్లంగా ఉండేలా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాండ్ల శ్రీనివాస్, ఉప సర్పంచ్ పెంట చంద్రయ్య, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆటపాటలతోనే అత్యుత్తమ బోధ
## అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:**

పిల్లల భవిష్యత్తుకు ప్రీప్రైమరీ దశ ఎంతో కీలకమని, ఆ దశలోనే బలమైన పునాది వేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే పేర్కొన్నారు. ఆటపాటల ద్వారా చిన్నారులకు ఆసక్తికరంగా విద్యను బోధిస్తూ, వారిని అన్ని రంగాల్లో తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం కరీంనగర్‌లోని మల్కాపూర్ ప్రీప్రైమరీ స్కూల్, మండల పరిషత్ ప్రైమరీ స్కూల్‌ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ప్రీప్రైమరీ పాఠశాలలో చిన్నారులతో కొద్దిసేపు ముచ్చటిస్తూ, వారి ఆటపాటలను ఆసక్తిగా గమనించారు. పాఠశాలలో అందుబాటులో ఉన్న బొమ్మలు, ఆట వస్తువుల గురించి వివరాలు తెలుసుకుని, చిన్నారులకు ఇలాంటి సౌకర్యాలు మరింత పెంచాలని సూచించారు. ఆటపాటలతో చదువు



నేర్పడం వల్ల పిల్లల్లో ఆసక్తి పెరిగి, సులభంగా అర్థమవుతుందని తెలిపారు. అనంతరం మండల పరిషత్ ప్రైమరీ స్కూల్‌ను సందర్శించిన అదనపు కలెక్టర్, విద్యార్థులతో మాట్లాడి వారి చదువు స్థాయిని పరిశీలించారు. బోధన విధానంపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని మంచి ఫలితాలు సాధించాలని కోరారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టేలా నాణ్యమైన విద్య అందించాలని సూచించారు. విద్యార్థులు వారి ప్రతిభను చాటుకుని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ప్రోత్సహించారు.

## హుజురాబాద్ గీత కార్మికులకు కాటమ రక్ష కిట్ల పంపిణీ

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ పట్టణంలోని గీత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న కాటమ రక్ష కిట్లను బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని పంపిణీ చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆమె కార్మికులకు ఈ రక్షణ పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ... చెట్లు ఎక్కే సమయంలో గీత కార్మికులు ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు ఈ కిట్లు ఎంతో దోహదపడతాయని తెలిపారు. కార్మికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ పరికరాలను అందిస్తోందని, వీటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు తాళ్లపల్లి రమేష్ గౌడ్, పంజాల మనోజ్ గౌడ్, సొల్లు సునీత, బీసీ వెల్ఫేర్, ఎక్సైజ్ శాఖ



# కరీంనగర్ వార్త

## ఉల్లంపల్లి లో రంజాన్ తోఫా కానుకల పంపిణి

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**

చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామంలోని ముస్లిం సోదర సోదరీమణులకు పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా రంజాన్ తోఫా కానుకలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ అలువాల శంకర్ ఆధ్వర్యంలో స్థానిక కాష తుర్క మసీదు



ప్రాంగణంలో రంజాన్ మాసంలో ఉపవాసాలు పాటిస్తూ, ప్రార్థనలు చేసే ముస్లిం సోదరులకు ఈ తోఫా ఎంతో ఉపయోగకరంగా ఉండేలా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పంపిణి చేయటం జరిగింది. రంజాన్ అనేది త్యాగం, సహనం, దానం సోదరభావాన్ని పెంపొందించే పవిత్రమైన పండుగ. ఈ సందర్భంలో ప్రభుత్వం అందిస్తున్న రంజాన్ తోఫా, పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థికంగా తోడ్పడటమే కాకుండా, వారి ఆనందాన్ని రెట్టింపు చేస్తుంది. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రచార కార్యదర్శి చిటుమల్ల రవీందర్, మాజీ జడ్పీటీసీ గీకురు రవీందర్, గ్రామ శాఖ అధ్యక్షులు కానవేణి శివ కుమార్, వార్డు సభ్యులు సయ్యద్ షరీఫ్, ఆర్ ఐ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, జీపీవో రాములు, చీమూర్తి నర్సయ్య, ఎస్ డి కామాల్, అలీఫ్, ప్రజాప్రతినిధులు, అధికారులు స్థానిక నాయకులు పాల్గొన్నారు. గ్రామంలో సామరస్య వాతావరణంలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా సర్పంచ్ అలువాల శంకర్ గారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ప్రతి పండుగను ప్రజలతో కలిసి జరుపుకుంటూ వారి జీవితాల్లో సంతోషం నింపడం తన లక్ష్యమని పేర్కొన్నారు.

## రైతు ఉత్సవాలను విజయవంతం చేయాలి..

**నర్మెటలో నాలుగు రోజులపాటు ఉత్సవాలు.**

**.22 న, ముఖ్యఅతిథిగా రానున్న సీఎం రేవంత్ రెడ్డి**

**జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాగ్యలక్ష్మి**

**మానకొండూర్, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే రైతు ఉత్సవాలలో జిల్లా రైతులు అధిక సంఖ్యలో తరలివెళ్లి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాగ్యలక్ష్మి ్మ బుధవారం తెలిపారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం, నర్మెట్ట గ్రామంలో ఈనెల 19 నుండి 22 వరకు రైతు ఉత్సవాలు నాలుగు రోజులపాటు ప్రభుత్వం నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతు ఉత్సవాలలో 150 ప్రదర్శన స్టాళ్లు ఏర్పాటు శాస్త్రవేత్తలతో చర్చ గోష్టి కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవా లు ఉదయం పది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగున్నట్లు తెలిపారు. ఈనెల 22న రైతు ఉత్సవాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి రేవంత్ రెడ్డి నర్మెట్ట గ్రామంలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభించనున్నారని, అలాగే పామ్ ఆయిల్ రిఫైనరీ కి శంకు స్థాపన చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలోని రైతులు ఉత్సవాల్లో పాల్గొనే వారికోసం జిల్లా కేంద్రంలో నుండి శిగిది బస్సులను ఏర్పాటు చేయడమైనది. 19 న 500



మంది, 20 న 500 మంది, 21 న 500 మంది, 22 న 3000 మంది రైతులు జిల్లా నుండి తరలి వెళ్లనున్నట్లు తెలిపారు. జిల్లా రైతులు అధిక సంఖ్యలో పాల్గొని ఆధునిక వ్యవసాయ పద్ధతుల గురించి తెలుసుకునే సదవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జవహర్ నవోదయలో అర్హత సాధించిన విద్యార్థులు .

వీణ వంక,ప్రభాత వార్త:

వీణ వంక మండలం చల్లూరు గ్రామములో నీ ఆల్ప్రెడ్ నోబెల్ ఇంగ్లీష్ మీడియం లో ఐదవ తరగతి చదువుతున్న గుంపుల శ్రేయాన్,గంజి శివ గణేష్ లు ఆరవ తరగతి లో ప్రవేశానికి ఇటీవల జవహర్ నవోదయ నిర్వహించ పరీక్షలో అత్యధిక మార్కులు సాధించి 36,54 ర్యాంక్ లు సాధించారు.వీరు పాఠశాలలో సీట్లు సాధించడం పట్ల తల్లి దండ్రులు,పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు.



## " రైతుబంధు " తొలి లబ్ధిదారుడు సంజీవ రెడ్డి కన్నుమూత

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

తెలంగాణ వ్యవసాయ రంగ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే " రైతుబంధు " పథకం ద్వారా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా మొట్టమొదటి చెక్కును అందుకున్న ఆదర్శ రైతు, కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం ధర్మరాజుపల్లి గ్రామానికి చెందిన మూగల సంజీవరెడ్డి (95) బుధవారం తుదిశ్వాస విడిచారు. వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న ఆయన స్వగృహంలోనే కన్నుమూశారు.

**-- విశేష సేవలు, ప్రస్థానం...**

సంజీవరెడ్డి కేవలం ఒక రైతుగానే కాకుండా సామాజిక కార్యకర్తగా,



నాయకుడిగా తనదైన ముద్ర వేశారు. గ్రామ ప్రథమ సర్పంచ్ 1981 నుండి 1987 వరకు ధర్మరాజుపల్లి గ్రామ తొలి సర్పంచ్‌గా సేవలు అందించి గ్రామాభివృద్ధికి పునాదులు వేశారు. 1999లోనే ధర్మరాజుపల్లి ధాన్య విత్తన కేంద్రం పేరుతో పరస్పర రైతుల సహకార సంఘాన్ని స్థాపించి, ఉమ్మడి రాష్ట్రంలోనే ఉత్తమ విత్తన ఉత్పత్తి కేంద్రంగా తీర్చిదిద్దారు. 2018, మే 10న హుజూరాబాద్ మండలం శాలపల్లి - ఇందిరానగర్ వేదికగా కేసీఆర్ రైతుబంధు పథకాన్ని ప్రారంభించినప్పుడు, సంజీవరెడ్డి తొలి లబ్ధిదారుడిగా చెక్కు అందుకున్నారు. ఆ సమయంలో ఆయన పేరు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మారుమోగింది. గత కొన్నాళ్లుగా రైతుబంధు నిధుల విడుదల విషయంలో ఎదురైన ఇబ్బందుల వల్ల ఆయన తీవ్ర మనోవేదనకు గురయ్యారని సమాచారం. దీనికి తోడు వృద్ధాప్యం కూడా తోడవ్వడంతో ఆరోగ్యం క్షీణించి ఆయన మరణించారు. సంజీవరెడ్డికి ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. కాగా గతంలోనే ఆయన భార్య, ఒక కుమార్తె మరణించారు. సంజీవరెడ్డి మృతి పట్ల గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు, రెడ్డి సంఘం రాష్ట్ర నేత పోరెడ్డి శాంతన్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఒక ఆదర్శ రైతును, సామాజిక వేత్తను జిల్లా కోల్పోయిందని వారు కొనియాడారు.

## హుజురాబాద్ లో సిఐటియు ధర్నా

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బుధవారం సిఐటియు నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చలో హైదరాబాద్ కార్యక్రమం సందర్భంగా నాయకులను అక్రమ అరెస్టులు చేశారని, ఇందిరాపార్క్ వద్ద రాష్ట్ర నాయకులు అందరిని అరెస్టు చేసి, ధర్నాను విచ్ఛిన్నాం చేశారని అన్నారు. న్యాయమైన కోర్కెల సాధన కోసం వెళ్తున్న వారిని అరెస్టు చేయడాన్ని నిరసిస్తున్నామని అన్నారు. వెంటనే గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని, జీవో నెంబర్ 51ని సవరించి మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, ప్రభుత్వమే నేరుగా గ్రీన్ ఛానల్ ద్వారా పంచాయతీ కార్మికులకు జీతాలు చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కన్వీనర్ కదిరే రమేష్, మండల అధ్యక్షులు ఆకునూరు సుధాకర్, బిక్షపతి, చొప్పదండి బిక్షపతి, వంశీ, నవీన్, ముద్దమల్ల రవి, మాదుగుల ఉమా లక్ష్మి పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర స్థాయి నమూనా ఐక్యరాజ్యసమితి (యంయుఎన్)

### పోటీలకు ఎంపికైన ఇల్లందకుంట విద్యార్థిని...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

నమూనా ఐక్యరాజ్యసమితి చర్చ వేదిక (యంయుఎన్) పోటీలను జిల్లాలోని 16 పీఎం శ్రీ పాఠశాలల నుండి ఇద్దరు విద్యార్థుల చొప్పున మొత్తం 32 మంది విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు కరీంనగర్ లో పాల్గొనగా ఇల్లందకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న మంకు రచన అత్యున్నత ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్ర స్థాయి నమూనా ఐక్యరాజ్యసమితి చర్చావేదిక (యంయుఎన్)




పోటీలకు ఎంపియ్యారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న మంకు రచన జిల్లా స్థాయిలో ఎంపికై రాష్ట్రస్థాయిలో నిర్వహించబోయే నమూనా ఐక్యరాజ్యసమితి చర్చ వేదిక పోటీలకు ఎంపిక కావడం పట్ల మండల విద్యాధికారి కె. రాములు నాయక్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తస్మీన్ నజ్మీన్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ షహనాజ్ లు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తస్మీన్ నస్మీన్, ఉపాధ్యాయులు కె. జయప్రకాష్,సిహెచ్. వేణు, కే. సత్యం,యం. సమ్మిరెడ్డి, జి. అన్నపూర్ణ, ఏ. సురేష్, సిహెచ్. రామకృష్ణ, కే. శంకర్, జె.రాధికరాణి, లావణ్య, ఎం. ఐలయ్య, డి. ఉమాదేవి, యు. లక్ష్మణాచారి, డి. పరమేశ్వర్, వనిత, దేవేందర్, ఎం. స్రవంతి లు అభినందించారు.

## అకాల వర్షానికి నేల కొరిగిన మొక్కజొన్న..... ఇండ్లలో కి వర్షపు నీరు.

వీణ వంక,ప్రభాత వార్త:



వీణ వంక మండలం లో మంగళవారం రాత్రి కురిసిన అకాల భారీ వర్షానికి మండలములోని నర్సింగ పూర్ గ్రామములో మొక్క జొన్న పంటలు నెలకొరాగాయి.ఇదిలా భారీ వర్షానికి వరద నీరు ఇండ్లల్లో కి చేరడం ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు.వర్షానికి దెబ్బతిన్న మొక్క జొన్న పంటల కు ప్రభుత్వం వెంటనే సర్వే నిర్వహించి ఆదుకోవాలని నర్సింగా పూర్ రైతులు కోరుతున్నారు

## రోడ్డు మధ్యలో పైప్ లైన్ లీకేజీ: ప్రయాణికులకు ప్రమాదాల ముప్పు..

కమలాపూర్: ప్రభాత వార్త.

గూడూరు, అంబాల ప్రధాన రహదారి మధ్యలో, పైప్ లైన్ లీకేజీ వలన ప్రమాదాలతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కమలాపూర్ మండలం గూడూరు గ్రామం నుండి అంబాలకు వెళ్లే ప్రధాన రహదారి మధ్యలో, ఉన్న పైప్ లైన్ లీకేజీ కారణంగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత 15 రోజులుగా రోడ్డు మధ్యలో పైప్ లైన్ లీకేజీ వలన నీరు ప్రవహిస్తుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.బుధవారం రోజు హనుమకొండ నుండి గూడూరుకు బైక్ పై వస్తున్న ప్రయాణికుడు బైక్ స్కిడ్ అయి పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతన్ని హనుమకొండ ఆసుపత్రికి స్థానికులు తరలించారు.కావున, తక్షణమే అధికారులు స్పందించి ఆ పైప్ లైన్ తీసివేయడం లేదా మరమ్మతులు చేయించడం చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఇటువంటి నిరక్ష ్యల్ల మరింత ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు.ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ, ఇటువంటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతున్నారు.





# హుజూరాబాద్ వార్త



## మున్సిపల్ కమిషనర్ యండి ఆయాజ్ ను ఘనంగా సన్మానించిన మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త :

జమ్మికుంట మున్సిపల్ ఇంటి పన్ను వసూళ్లలో 100!! శాతం పూర్తిచేసి తెలంగాణ రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిన సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, కౌన్సిలర్స్ అందరూ జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో



మున్సిపల్ కమిషనర్ యండి ఆయాజ్ ను ఘనంగా సన్మానించి జమ్మికుంట పురపాలక సంఘంను తెలంగాణ రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిన సందర్భంగా కమిషనర్ కు శుభాకాంక్షలు తెలిపి, మీలాంటి వారు మా పాలకవర్గంలో సమయంలో ఉండడం సంతోషకరం మీలాంటి వారికి మా పాలకవర్గం ఎప్పుడూ అందుబాటులో ఉండి మీ సూచనలు సలహాలతో మన జమ్మికుంట పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో అన్ని రకాలుగా ప్రతిదానిలో మన జమ్మికుంట మున్సిపల్ తెలంగాణ రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉండడంకోసం మేము ఎల్లవేళల కృషిచేస్తామని తెలుపుతూ ఇంటి పన్ను వసూళ్లలో తెలంగాణ రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలవడానికి సహకరించిన జమ్మికుంట పట్టణ ప్రజలకు, పురప్రముకులకు, వర్తక వ్యాపారవేత్తలకు, పత్రిక మిత్రులకు అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి, కౌన్సిలర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్య కార్మికులతో ప్రత్యేక సమావేశం..

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త :

జమ్మికుంట మున్సిపల్ నూతన పాలకవర్గం ఏర్పండిన సందర్భంగా పట్టణంలో పనిచేస్తున్నటువంటి మున్సిపల్ పారిశుధ్య కార్మికులతో సమావేశమైన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) పారిశుధ్య కార్మికులకు వారి యొక్క పని వేళలలో ఏమైనా సమస్యల ఉన్నాయా అని తెలుసుకొని పెరుగుతున్న జనాభా దృశ్య వార్డులో ఎవరికి



సంబంధించిన పనిని వారు సక్రమంగా నిర్వర్తిస్తూ పనిభారం ఎక్కువగా ఉన్న సమయంలో టీమ్ వర్క్ చేస్తూ మీ ఆరోగ్యాన్ని మీరు కాపాడుకోవాలని తెలిపారు. అలాగే శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్న వారిలో ఎవరైనా ఉన్నత చదువులు చదువుకున్నారు ఉన్నట్లయితే వారిని గుర్తించి వారి చదువుకు తగిన విధంగా చూసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ లను ఘనంగా మున్సిపల్ సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, స్థానిక కౌన్సిలర్ శీలం శ్రీనివాస్, చందా రాజు, చింతల శ్రీనివాస్, అజయ్ రావు, దిడ్డి రాము, శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, సదానందం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# పనులు సకాలంలో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి, ప్రభాతవార్త: అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం పెద్దపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాయ్స్ లో జరుగుతున్న 10వ తరగతి పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ ఐటిఐ (ఐ.టి.ఐ) కళాశాలలో నిర్మిస్తున్న ఈత కొలను స్విమ్మింగ్ పూల్ పనులను, వ్యవసాయ మార్కెట్ లో నిర్మిస్తున్న ఇండోర్ బ్యాడ్మింటన్ కోర్ట్ కాంప్లెక్స్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 10వ తరగతి పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు ఏర్పాటు చేశామని, పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నట్లు తెలిపారు. ఐటిఐ (ఐ.టి.ఐ)లో నూతనంగా నిర్మిస్తున్న స్విమ్మింగ్ పూల్ పనులను త్వరగా పూర్తి చేసి 3 నెలల్లో అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.



పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్లో నిర్మిస్తున్న ఇండోర్ బ్యాడ్మింటన్ కోర్టు కాంప్లెక్స్ పనులను 2 నెలల్లో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ పర్యటనలో ఏఈ (ఏ.ఈ) నరేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గోదావరిఖనిలో పర్యావరణ అవగాహన సదస్సు

గోదావరిఖని, ప్రభాత వార్త: స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పర్యావరణ పరిరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ కాలుష్య నియంత్రణ బోర్డు మరియు తెలంగాణ హరితహారం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కాలుష్య నియంత్రణ బోర్డు అసిస్టెంట్ సైంటిస్ట్ ఈ. కనక జ్యోతి విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ అవసరాన్ని వివరించారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి కలిగే నష్టాలను వివరిస్తూ, ప్లాస్టిక్ ప్లేట్లు, బ్యాగులు, గ్లాసులు, బ్యానర్లు, థర్మకోల్ షీట్లు, బెలూన్ స్టిక్స్ వాడకం తగ్గించాలని సూచించారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా జ్యూట్ బ్యాగులు, స్టీల్, పింగాణి వస్తువులను వినియోగించాలని సూచించారు. తడి, పొడి చెత్తను వేరు చేయడం, కంపోస్టు తయారీ, ప్లాస్టిక్ వ్యర్థాల శుద్ధి, రీసైక్లింగ్ విధానాలపై అవగాహన కల్పించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్



వినియోగాన్ని పూర్తిగా నివారించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అదేవిధంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలని సూచించారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులు, అధ్యాపకులు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. మనోహర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డా. వై.టి. ప్రసాద్, అధ్యాపకులు డా. రవి, డా. రఘుపతి, డా. సుధా, అనిల్ కుమార్, రవీందర్, శ్యాంప్రసాద్, జ్యోతి, రమ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు. ఎంబీఏ, ఎం.కాం, ఎంసీఏ విద్యార్థులు హాజరయ్యారు.

## మల్లికార్జున స్వామి జాతర వైభవంగా నిర్వహిస్తాం

**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** పెద్దకల్వలలో శ్రీ పర్వతాల మల్లికార్జున స్వామి జాతర వైభవంగా నిర్వహించబడుతుందని జాతర కమిటీ తెలిపింది. ఉగాది పండుగను పురస్కరించుకొని గ్రామంలో జరగబోయే ఈ వేడుకల్లో భాగంగా ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకం జరుపుతారని, మధ్యాహ్నం 2 గంటలకు ఎడ్లబండ్ల ఊరేగింపు, సాయంత్రం 4 గంటలకు ఒగ్గు కళాకారుల విన్యాసాల మధ్య బోనాల ఊరేగింపు నిర్వహిస్తారని పేర్కొంది. సాయంత్రం 6 గంటలకు పెద్దపట్నం కార్యక్రమం ముగిశాక రాత్రి 7 గంటలకు స్వామివారి కళ్యాణం జరిపిస్తారని తెలిపింది. అనంతరం భక్తులు తమ మొక్కుబడులు చెల్లించుకుని బోనాలు సమర్పించవచ్చని పేర్కొంది. ఈ జాతరలో పెద్దకల్వల, పెద్దపల్లి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరింది.

## అకాల వర్షానికి నేలరాలిన మొక్కజొన్న

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాత వార్త:



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఆయా గ్రామాలలో మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి ఈదురు గాలులకు మొక్కజొన్న పంట పూర్తిగా నేలమట్టమైంది ఆరుగాలం కష్టపడి పండించిన మొక్కజొన్న పంట చేతికి అందే సమయంలో నెల నేలమట్టం అయిందని రైతులు ఆవేదన చెందుతున్నారు పెట్టిన పెట్టుబడి కూడా రాకుండా పోతుందని రైతులు అనుకుంటున్నారు మండల వ్యవసాయ అధికారి నాగార్జున మండలంలో సుమారు 560 ఎకరాలు నేలమట్టమయ్యాయని పై అధికారులకు నివేదిక అందించినట్లు తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం నేలమట్టమైన మొక్కజొన్న పంట రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

## పదవ తరగతి పరీక్ష ప్రశాంతం

**జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో పదవ తరగతి రెండ రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పదో తరగతి సెకండ్ లాంగ్వేజ్ పరీక్షలు జరిగాయని, ఈ పరీక్షకు (7489) మంది హాజరు కావాల్సి ఉండగా, (7480) మంది హాజరు కాగా,(9) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, 99.9 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని ఇట్టి పరీక్షకు సంబంధించి ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని జిల్లా విద్యాశాఖాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## శ్రీవాణి కళాశాలలో ఉగాది సంబరాలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



స్థానిక శ్రీవాణి డిగ్రీ, పీజీ కళాశాలలో బుధవారం ముందస్తు ఉగాది సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణం సంప్రదాయ వాతావరణంతో కళకళలాడింది. కార్యక్రమంలో భాగంగా పంచాంగ శ్రవణం నిర్వహించడంతో పాటు ఉగాది పచ్చడి, సాంప్రదాయ భక్ష్యాల తయారీ, ప్రదర్శనలు నిర్వహించారు. తెలంగాణ ఫుడ్ ఫెస్టివల్ ప్రత్యేక ఆకర్షణగా నిలవగా, విద్యార్థులు వివిధ రకాల వంటకాలను స్వయంగా తయారు చేసి ప్రదర్శించారు. సాంప్రదాయ దుస్తుల్లో హాజరైన విద్యార్థులు కార్యక్రమానికి మరింత శోభ చేకూర్చారు. బీఎస్సీ ఎంపీసీఎస్ ద్వితీయ సంవత్సరం విద్యార్థి రాజ్‌కుమార్ కథాకళి వేషధారణలో, బీకాం ద్వితీయ సంవత్సరం విద్యార్థి రంజిత్ గద్దర్ గెటప్‌లో కనిపించి అందరిని ఆకట్టుకున్నారు. ముఖ్య అతిథులుగా డైరెక్టర్ రేకులపల్లి సుష్మ, కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక మాట్లాడుతూ విద్యార్థులు సాంప్రదాయాలను పాటించాలని సూచించారు. పాతకాల వంటకాల్లో ఉన్న పోషక విలువలను గుర్తించి వాటిని కొనసాగించాలని అన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు సంస్కృతి, సంప్రదాయాలను బోధిస్తున్న అధ్యాపకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బండారి కమలాకర్, బాలసాని శ్రీనివాస్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## నాణ్యమైన ధాన్యం కొనుగోలుకు పక్కా ప్రణాళిక సిద్ధం

**పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** నాణ్యమైన ధాన్యం కొనుగోలుకు పక్కా ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. బుధవారం పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో పౌర సరఫరాల శాఖ పనితీరుపై సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగి 202526 సీజన్‌కు సంబంధించి జిల్లాలో 334 కేంద్రాల ద్వారా సుమారు 4 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, ఇందుకోసం కోటి 12 లక్షల పైచిలుకు గన్నీ సంచులను సిద్ధం చేయాలని సూచించారు. కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) బకాయిల విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్నామని, గత పది రోజుల్లో 48 డిఫాల్ట్ రైస్ మిల్లుల నుండి 2 కోట్ల 18 లక్షల రూపాయలు వసూలు చేశామని వెల్లడించారు. బకాయిలు చెల్లించని పక్షంలో మిల్లర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఇప్పటికే 5 మిల్లులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి రెవెన్యూ రికవరీ చట్టాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, మేనేజర్ శ్రీకాంత్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త



## తిరుపతిలో ఆటో డ్రైవర్‌కు అంబేద్కర్ నేషనల్ అవార్డు

గోదావరిఖని ,ప్రభాతవార్త :



సామాజిక సేవా రంగంలో విశేష సేవలు అందించిన ఆటో డ్రైవర్ నారమళ్ళ రమేష్‌కు బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేషనల్ అవార్డు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం తిరుపతిలో నిర్వహించగా రమేష్ అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, ఈ అవార్డు తనకు మరింత బాధ్యతను కలిగించిందని, సామాజిక సేవను ఇంకా ఉత్సాహంగా కొనసాగిస్తానని తెలిపారు. ఈ అవార్డు అందుకునేందుకు సహకరించిన బాధ వెంకటేశం, బీఎస్ఏ కమిటీ సభ్యులు, అలాగే బీఎస్ఏ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. తనను అభినందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

## కరాటే పోటీల్లో ఐపీఎస్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



సుల్తానాబాద్, ప్రభాతవార్త: సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి బంగారు పథకాలు సాధించారు. ఈనెల 16న కరీంనగర్ లో జరిగిన రాష్ట్రస్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు కట విభాగంలో ఏ తరుణ్, వి మనోబిరామ్, జతిన్, ధనుష్ బంగారు పథకాలు సాధించగా కట విభాగంలో మైత్ర వరుణ్, అనీష్, రిత్విక్, రజత, కాంస్యం పథకాలు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ కనకేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## నవోదయకు ఎంపికైన జూపిటర్ విద్యార్థి



జూలపల్లి, ప్రభాతవార్త: జూలపల్లి మండల కేంద్రంలోని జూపిటర్ హై స్కూల్లో చదువుతున్న విద్యార్థికి, నిన్న వెలువడిన నవోదయ ఫలితాలలో చొప్పదండి నవోదయ పాఠశాలకు ఎంపిక కావడం జరిగింది. జూలపల్లి గ్రామానికి చెందిన ఎలిగేటి అయాన్స్ చంద్ర ఇటీవల నిర్వహించిన పోటీ పరీక్షకు హాజరై సత్తా చాటాడు. 2026-27 విద్యా సంవత్సరంలో ఆరవ తరగతిలో ప్రవేశానికి అర్హత సాధించాడు. ఈ సందర్భంగా మండల విద్యాధికారిణి సరస్వతి విద్యార్థిని అభినందించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అందే కుమారస్వామి విద్యార్థిని అభినందించారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

గంగాధర,ప్రభాత వార్త :



మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని, రంజాన్ పండుగను ముస్లింలు ప్రశాంత వాతావరణం లో సంతోషంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచించారు. రంజాన్ పర్వదినం సందర్భంగా బుధవారం గంగాధర మండలంలోని మధురానగర్ లో చొప్పదండి నియోజకవర్గం లోని ఆరు మండలల ముస్లింలకు కరీంనగర్ సిపి గౌస్ ఆలం తో కలిసి రంజాన్ తోఫా ను పంపిణీ చేశారు. అనంతరం ముస్లింలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పండుగలకు ప్రత్యేక గుర్తింపునిస్తుందన్నారు. రాష్ట్రంలోని ముస్లింలంతా సంతోషంగా పండుగను జరుపుకోవాలని సదుద్దేశంతో ప్రభుత్వం ముస్లింలకు రంజాన్ తోఫాను ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాలకు చెందిన తాహ సిల్దార్లు, ఎంపీడీవోలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉగాది కవి సమ్మేళన పురస్కా ర అవార్డు అందుకున్నఓదెల నరేష్

గంగాధర,ప్రభాత వార్త :



మండలంలోని గర్శకుర్తి గ్రామానికి చెందిన కవి ఓదెల నరేష్ ఉగాది పురస్కారం అవార్డు అందుకున్నాడు ఉగాది సందర్భంగా కరీంనగర్లో జరిగిన కవుల సమ్మేళనంలో ప్రతిభ కనబరిచిన వికలాంగుడు కవి నరేష్ ఆర్డిఓ మహేశ్వర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నాడు తను రాసిన కవితలను గుర్తించిన లయన్స్ ఇంటర్నేషనల్ సమైక్య సాహితీ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రదర్శించగా పురస్కారం లభించిందని వికలాంగుడు కవి నరేష్ తెలిపారు కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్ అధ్యక్షులు మాడిశెట్టి వేణుగోపాల్ రీజియన్ చైర్మన్ లయన్స్ గాలిపల్లి వెంకట్ ప్రధాన కార్యదర్శి కె ఎస్ అనంత చార్య ప్రొఫెసర్ డాక్టర్ అడువాల సుజాత తదితరులు పాల్గొన్నారు

## రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

**-వ్యవసాయ అధికారి కే.రాజు**

బయ్యారం,మార్చి18,ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం రైతులకు పంట పెట్టుబడి సహాయం అందించేందుకు అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద కొత్తగా నమోదు చేసుకునే ధరఖాస్తులను నేటి నుండి స్వీకరిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి కే.రాజు బుధవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఈ సంవత్సరం ఫిబ్రవరి 28లోపు పట్టాదార్ పాస్‌పుస్తకాలు వచ్చి డిజిటల్ సంతకాలు పూర్తి అయిన రైతులు చివరి తేది మార్చి 25లోపు ధరఖాస్తు చేసుకోవాలని, గతంలో పాస్‌బుక్ వచ్చి ధరఖాస్తు చేసుకొని వారు కూడా ప్రస్తుతం చేసుకోవచ్చని సూచించారు. రైతుభరోసాకు ధరఖాస్తు చేసుకునే వారు పట్టా పాస్‌పుస్తకం, ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతా, రైతుభరోసా ధరఖాస్తు ఫారంతో మీ వ్యవసాయ విస్తరణ అధికారిని కలసి దరకాస్తు చేసుకోవాలని ఏవో సూచించారు.

# అదనపు కట్నం కోసమే వైష్ణవి దారుణ హత్య

కోరుట్ల, ప్రభాతవార్త :



ప్రేమించి పెళ్లాడి తీరా అదనపు కట్నం కావాలంటూ సొంత భార్యను హత్య చేసినట్లు డిఎస్పి రాములు వెల్లడించారు. మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన చిత్తారి !! గంధం వైష్ణవి (20) హత్యకు గురికాగా వైష్ణవి తండ్రి దుర్గాప్రసాద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని పట్టుకున్నట్లు తెలిపారు. వైష్ణవి కొంతకాలంగా యూట్యూబ్ ద్వారా వీడియోలు రూపొందిస్తూ ఉండేది. పట్టణంలోని అన్నమయ్యగుట్ట ప్రాంతానికి చెందిన సుమారు 10 నెలల క్రితం చిత్తారి హరిబాబు తన కుటుంబ సభ్యులతో కలిసి వివాహం కోసం వచ్చి, కట్నం ఇవ్వలేమని స్పష్టంగా తెలియజేసినా, తరువాత ఇద్దరి మధ్య పరిచయం పెరిగి వివాహం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో హరిబాబు తల్లి చిత్తారి లక్ష్మి ్మ కట్నం లేకుండా వివాహానికీ అభ్యంతరం వ్యక్తం చేయగా, ఒత్తిడి తీసుకొచ్చేందుకు హరిబాబు విషం సేవించి ఆత్మహత్యాయత్నం చేసినట్లు పేర్కొన్నారు. చికిత్స అనంతరం కోలుకున్న తరువాత, మళ్లీ వివాహం కోసం ఒత్తిడి చేయగా, ఫిర్యాదుదారుడు మొదట నిరాకరించారు. అయినప్పటికీ గత సంవత్సరం మే 29న హరిబాబు వైష్ణవిని తీసుకెళ్లి వెంకటాపూర్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రేమ వివాహం చేసుకున్నాడు. అనంతరం వారు ఫిర్యాదుదారుడి ఇంటిలో ఉండగా, కొంతకాలం తరువాత హరిబాబు రూ.5లక్షల కట్నం కోరగా, వైష్ణవి తండ్రి ఆ మొత్తాన్ని ఇచ్చి మాధాపూర్ గ్రామంలో రెండు గుంటల భూమిని కొనుగోలు చేసి ఇచ్చినట్లు తెలిపారు. అయినప్పటికీ, అదనంగా మరొక రూ.5 లక్షలు కోరుతూ, తన కుమార్తెను మానసికంగా, శారీరకంగా వేధించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయంలో హరిబాబు తల్లి లక్ష్మి ్మ, అతని అన్నలు ఆనంద్, అశోక్ కూడా ప్రేరేపించినట్లు ఆరోపించారు. సుమారు మూడు నెలల క్రితం వైష్ణవి గర్భవతిగా ఉన్నప్పటికీ వేధింపులు కొనసాగినట్లు తెలిపారు. కాగా ఈ నెల 16న రాత్రి 11:00 గంటల సమయంలో వైష్ణవి, హరిబాబు తమ గదిలో నిద్రకు వెళ్లగా, తెల్లవారుజామున 4 గంటల సమయంలో శబ్దాలు వినిపించాయని, తలుపు తట్టినా తీయకపోవడంతో తిరిగి వెళ్లినట్లు తెలిపారు. నిందితుడు తన భార్య వైష్ణవిని నిద్రలో ఉండగా కత్తితో దాడి చేసి, గొంతు నులిమి హత్య చేశాడు. ఉదయం 6గంటల సమయంలో హరిబాబు ఒంటరిగా బయటకు వచ్చి, ముఖం కడిగి, తన మోటార్ సైకిల్పై ఎవరికి తెలియకుండా వెళ్లిపోయాడు. అనంతరం గది తలుపు తెరిచి చూడగా, వైష్ణవి మంచం పక్కన రక్తపు మడుగులో పడివుండగా, నుదిటిపై గాయాలు, మెడపై గుర్తులు ఉన్నట్లు గుర్తించారు. తక్షణమే ఆమెను ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, కోరుట్లకు తరలించగా, వైద్యులు పరిశీలించి మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా నిందితుడు హత్య చేసి ఉదయం 6 గంటల సమయంలో తన బజాజ్ పల్సర్ టీజీ 21 ఏ 8026 నెంబర్ గల మోటార్ సైకిల్ పై ఇంటి నుండి వెళ్లి, రాయికల్, మైతాపూర్ ప్రాంతాల్లో తిరుగుతూ, అనంతరం కొనరావుపేట ఎక్స్ రోడ్ సమీపంలోని ఖాళీగా ఉన్న డబుల్ బెడ్రూమ్ ఇంటి మెట్ల కింద కత్తి, రక్తపుమచ్చలున్న దుస్తులను దాచిపెట్టి అక్కడే సాయంత్రం వరకు ఉన్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు అదే రోజు సాయంత్రం 6 గంటల సమయంలో పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం నిందితుడి వద్ద నుంచి ఒప్పంద ప్రకటన తీసుకుని, పంచుల సమక్షంలో రికవరీ పంచనామా నిర్వహించినట్టు తెలిపారు. నిందితుని వద్ద నుండి బజాజ్ పల్సర్ మోటార్ రక్తపు మరకలు ఉన్న కత్తి, దుస్తువులు స్వాధీనపరచుకున్నట్లు తెలిపారు. కేసు చేదనలో కృషిచేసిన సీఐ సురేష్ బాబు, ఎస్ఐ చిరంజీవిలను అభినందించారు.

## సింగారంలో బోర్‌వెల్ మరమత్తు పనులు చేయించిన సర్పంచ్

బయ్యారం,మార్చి18,ప్రభాతవార్త:

బయ్యారం మండలం సింగారం గ్రామ పంచాయతీలోని అంగన్వాడి కేంద్రంలో చేతిపంపు పనిచేయడం లేదని అంగన్వాడి టీచర్ సర్పంచ్ సపావత్ సరస్వతి రాందాస్ నాయక్ దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన సర్పంచ్ దగ్గరుండి బోర్‌వెల్ మరామత్తు పనులు చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలోని అన్ని సమస్యలను విడుతల వారిగా పరిష్కరిస్తామన్నారు.

# చొప్పదండి వార్త



## ఉత్తమ మిమిక్రీ కళాకారుడు శ్రీనివాస్ కు సన్మానం

మల్యాల/ ప్రభాతవార్త



మల్యాల మండల కేంద్రానికి చెందిన మిమిక్రీ కళాకారుడు పోన్నం బక్కుల శ్రీనివాస్ ఇటీవల హైదరాబాద్ రవీంద్రభారతిలో రాష్ట్ర మిమిక్రీ ఆర్టిస్ట్ టాలెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉత్తమ ప్రదర్శననిచ్చి నటుడు బాబు మోహన్, అసోసియేషన్ సభ్యుల చేతుల మీదుగా ఉత్తమ అవార్డు సాధించడం పట్ల అభినందిస్తూ, బుధవారం మల్యాల గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పాలక మండలి ఆధ్వర్యంలో శాలువా తో సన్మానించారు, కార్యక్రమంలో సర్పంచ్ బొట్ల జయ ప్రసాద్, ఉప సర్పంచ్, ఈవో తోపాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు,

## 25 లోగా రైతు భరోసా కు దరఖాస్తు చేసుకోండి

మల్యాల/ ప్రభాతవా ర్త



రాష్ట్ర ప్రభుత్వం రైతులకు "రైతు భరోసా" పథకం సాయం పొందుటకు గాను అవకాశం కల్పించిందని మల్యాల మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ తెలిపారు, ఈ మేరకు ఈ సంవత్సరం ఫిబ్రవరి 28 వరకు కొత్తగా పట్టాదారు పాసుపుస్తకం పొందిన రైతులు రైతు భరోసా కు దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన రైతులు తమ దరఖాస్తు ఫారం ,పట్టాదారు పాస్ పుస్తకం ,ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతాలకు సంబంధించిన జిరాక్స్ ప్రతులతో ఈనెల 25 లోగా మండల వ్యవసాయ అధికారి కార్యాలయం లేదా వ్యవసాయ విస్తీర్ణ అధికారికి అందజేయాలని ఆయన కోరారు, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు,

## లోన్ బీమా చెక్కు పంపిణీ

మల్యాల/ ప్రభాతవార్త



మండలంలోని తక్కలపల్లి ధనలక్ష్మి ్మ గ్రామ మైత్రి సంఘం సభ్యురాలు చిట్యాల వరలక్ష్మి ్మ బ్యాంకు లింకేజీ పథకం ద్వారా రెండు లక్షల రుణం తీసుకోగా, సభ్యురాలు మృతి చెందడంతో, ఆమె చెల్లించాల్సి న రూ,87466 లకు సంబంధించి అప్పును లోన్ బీమా పథకంలో భాగంగా క్లెయిమ్ మంజూరు కాగా , ఈ మేరకు మృతురాలి నామిని కుమార స్వామికి క్లెయిమ్ చెక్ ను బుధవారం తకలపల్లి సర్పంచ్ చీకట్ల లత అందజేశారు, కార్యక్రమంలో ఉప సర్పంచ్ కందుల వినోద్, సెల్ఫ్ సిసి గంగరాజు, వివో అనురాధ, పద్మ ,లావణ్య, కవిత పాల్గొన్నారు,

## గుడి పేటలో గేదెలకు టీకాల పంపిణీ ప్రారంభించిన సర్పంచ్ శ్వేత అంజిరెడ్డి

మల్యాల /ప్రభాత వార్త



మల్యాల మండలం గుడి పేటలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని సర్పంచ్ ఇట్టి రెడ్డి శ్వేత అంజిరెడ్డి ప్రారంభించారు, ఈ సందర్భంగా 98 గేదెలకు నట్టల నివారణ మందు,టీకాలను వేశారు, గ్రామంలోని రైతుల గేదెలకు ఎలాంటి రోగాలు రాకుండా ఉండేందుకు శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ శ్వేత అంజిరెడ్డి తెలిపారు, కార్యక్రమంలో మల్యాల వెటర్నరీ వైద్యులు రాజకుమార్, శ్రీనివాస్ బాబు, ఉప సర్పంచ్ అనిత నరేష్, అజయ్, మల్లయ్య, మోహన్, రెడ్డి, గంగారెడ్డి ,హరీష్ సాది మల్లయ్య, కోటి మల్లేష్, లక్ష్మీ ్మనారాయణ పాల్గొన్నారు,

# వేములవాడను మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దుతాం

మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

మెయిన్ రోడ్డులో 46 లక్షలతో నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు

**వేములవాడ టౌన్, ప్రభాతవార్త:** వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, భక్తులకు మరియు స్థానికులకు మెరుగైన వసతులు కల్పించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు. బుధవారం మెయిన్ రోడ్డు లో బ్రిడ్జి నుండి ఆలయం వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా, సుమారు 46 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేస్తున్న 11 మీటర్ల ఎత్తు గల విద్యుత్ స్తంభాల పనులను కౌన్సిలర్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో వేములవాడ పట్టణ రూపురేఖలు మారుతున్నాయని పేర్కొన్నారు. గతంలో రోడ్డు మధ్యలో ఉన్న పాత విద్యుత్ స్తంభాల వల్ల వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలగడమే కాకుండా, రోడ్డు విస్తరణ పనులకు ఆటంకంగా మారాయని వివరించారు. ఈ సమస్యను గుర్తించి, అత్యాధునికమైన 11 మీటర్ల ఎత్తైన నూతన స్తంభాలను



మంజూరు చేయించామని, దీనివల్ల భవిష్యత్తులో విద్యుత్ లైన్ల నిర్వహణ సులభతరం కావడమే కాకుండా పట్టణ సుందరీకరణ పెరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. త్వరితగతిన రోడ్డు వెడల్పు పనులను పూర్తి చేసి, వేములవాడను ఒక మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు. అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, వైస్ చైర్మన్ శేఖర్ అధికారులు, సెస్ సిబ్బంది, కౌన్సిలర్లు , నాయకులు పాల్గొన్నారు.

వేములవాడ వార్త

# ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌పై అసత్యపు ఆరోపణలు మానుకోవాలి

కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి



**చందుర్తి ప్రభాతవార్త:** ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పై సోషల్ మీడియాలో ఫేక్ అకౌంట్ లతో దుబాయ్ కేంద్రంగా కేటీఆర్ అండతో నడిచే దుష్ప్రచారాన్ని చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు, చందుర్తిలో బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పై రోలెక్స్ వాచ్ తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు,అసెంబ్లీలో మాట్లాడుతున్న సమయంలో తీసిన ఫోటోను వాడుతూ ఆది శ్రీనివాస్ కోట్ల రూపాయల రోలెక్స్ వాచ్ ధరించారు అంటూ సోషల్ మీడియాలో ప్రచారం చేయడం పూర్తిగా అబద్ధమన్నారు.ఈ కార్యక్రమంలో చందుర్తి గ్రామ సర్పంచ్ పులి సత్యం, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గొట్టె ప్రభాకర్,గ్రామ శాఖ అధ్యక్షుడు దారం రామచంద్రం, సీనియర్ నాయకుడు చిలుక త్రిభువన్,మర్రిగడ్డ ఉప సర్పంచ్ ఏరెడ్డి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల బందోబస్తుతో మహిళ వివో సంఘానికి భూమి పూజ

**వేములవాడ రూరల్ ప్రభాతవార్త:** వేములవాడ మండలంలోని లింగంపల్లి గ్రామంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవతో లింగంపల్లి గ్రామంలో మహిళ సంఘ భవనానికి 10 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న మహిళా సంఘం భవన నిర్మాణానికి లింగంపల్లి సర్పంచ్ సామ తిరుపతిరెడ్డి భూమి పూజ చేశారు ఈ యొక్క మహిళా సంఘం భవనానికి ఎన్ని అడ్డంకులు వచ్చిన మేము అనుకున్న స్థలంలోనే మహిళా సంఘ భవనాన్ని నిర్మిస్తామని ఆయన తెలిపారు లింగంపల్లి గ్రామంలో నాపై ఎన్ని విమర్శలు చేసిన మహిళా సంఘం భవనం నిర్మాణం ఆగదని ఆయన పేర్కొన్నారు ప్రభుత్వం మాది పాలన మాది అడ్డుకోవడానికి మీరెవరు అని గ్రామస్తులను ఎదిరించారు ఇదిలా ఉండగా గ్రామంలోని అన్ని కుల సంఘాల నాయకులు మహిళా సంఘం భవనం లింగంపల్లి గ్రామానికి అవసరమని కాకపోతే లింగంపల్లి మార్కెట్ యార్డ్ కాకుండా పక్కనే ఉన్నటువంటి స్థలంలో కట్టాలని వారు సూచించారు అయినా ఏది ఏమైనప్పటికీ గౌరవ ఎమ్మెల్యే గారి సూచన



మేరకు పోలీస్ బందోబస్తు నిర్వహిస్తూ నేను ఎక్కడ మహిళా సంఘం భవనం కట్టాలో అక్కడే కడతాను అని అంటూ వాళ్ల మాటలకు విమర్శిస్తూ మహిళా సంఘ భవనానికి భూమి పూజ చేశారు సదరు అపోజిషన్ పార్టీలు ఉన్నప్పటికీ ఎమ్మెల్యే గారు చెప్పాడు అనడంతో వాళ్లు చేసేదేం లేక రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కు ఈరోజు వినతి పత్రం అందజేశారు ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ సామ తిరుపతిరెడ్డి ఉప సర్పంచ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వార్డు సభ్యులు సిఏ వివో సంఘం అధ్యక్షురాలు మరియు గ్రామ మహిళా సంఘాలు లింగంపల్లి గ్రామంలో 30 మహిళా సంఘాలు ఉన్నప్పటికీ పట్టుమని పదిమంది సభ్యులు కూడా పాల్గొనలేదు

# ఒడెల నరేష్‌కు ఉగాది కవి సమ్మేళన పురస్కార అవార్డు

ఆర్డిఓ మహేశ్వర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న నరేష్



**వేములవాడ టౌన్, ప్రభాతవార్త:** వేములవాడ పట్టణానికి చెందిన కవి ఒడెల నరేష్ ఉగాది పురస్కారం అందుకున్నాడు ఉగాది సందర్భంగా కరీంనగర్ లో జరిగిన కవుల సమ్మేళనంలో ప్రతిభ కనబరిచిన వికలాంగుడు ఒడెల నరేష్ కరీంనగర్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ ఆర్డిఓ మహేశ్వర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నాడు. తాను 2011 నుండి ఇప్పటివరకు రాసిన కవితలను గుర్తించి కరీంనగర్‌లో లయన్స్ ఇంటర్నేషనల్ సమైక్య సాహితి సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రదర్శించగా పురస్కారం లభించిందని వికలాంగుడు ఒడెల నరేష్ తెలిపారు.... అతడిని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర యంత్రాంగం గుర్తించి స్పెషల్ కేసు కింద తనకు ఏదైనా ఉద్యోగం ఇవ్వాలని ఒడెల నరేష్ కోరుతున్నాడు ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మహేశ్వర్ అధ్యక్షులు మాడిశెట్టి గోపాల్ లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గాలిపల్లి వెంకట్, ప్రధాన కార్యదర్శి కె ఎస్ అనంత చార్య, ప్రొఫెసర్ డాక్టర్ అడువాల సుజాత తోపాటు కవులు తదితరులు పాల్గొన్నారు.

# ఆది శ్రీనివాస్‌పై అసత్య ప్రచారాలు మానుకోవాలి

కాంగ్రెస్ నాయకుడు తిరుపతి యాదవ్



**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌పై సాగుతున్న తప్పుడు ప్రచారాలను మానుకోవాలని కాంగ్రెస్ నాయకుడు వీరబోయిన తిరుపతి యాదవ్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాజకీయ లబ్ధి కోసం ప్రజా నాయకుడి వ్యక్తిత్వాన్ని కించపరచడం సిగ్గుచేటని మండిపడ్డారు.ఆది శ్రీనివాస్ ధరించే వాచ్ విలువ కోటి రూపాయలంటూ జరుగుతున్న ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని, ఇది పూర్తిగా ఫేక్ న్యూస్ అన్నారు.ఈ అసత్య ప్రచారాల వెనుక మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావుల హస్తం ఉందని ఆరోపించారు. ఒక సామాన్య కార్యకర్త స్థాయి నుండి ఎదిగిన బీసీ నాయకుడి ఎదుగుదలను చూసి ఓర్వలేకనే ఇటువంటి కుట్రలకు పాల్పడుతున్నారన్నారు.

# ఘనంగా ముందస్తు ఉగాది వేడుకలు



**రుద్రంగి ప్రభాత వార్త:** రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో బుధవారం ముందస్తు ఉగాది వేడుకలను ఉపాధ్యాయులు, విద్యార్థులుఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు షెడ్ రుచుల మేలవింపు ఉగాది పచ్చడి తయారు చేసి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు మాట్లాడుతూ ఉగాది ప్రత్యేకత అయిన షెడ్ రుచుల సమ్మేళనం మాదిరి మానవ జీవితం కూడా అన్ని రకాల అనుభవాలతోఉంటుందన్నారు. శ్రీ విశ్వావసునామ సంవత్సరం విద్యార్థిని, విద్యార్థులకు మంచి విద్యా బుద్ధులతో పాటు మంచి ఫలితాలు రావాలని కోరుకుంటూ నూతతెలుగు సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకటరెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాసురేష్ తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నవోదయకు రుద్రంగి విద్యార్థులు ఎంపిక

**రుద్రంగి ప్రభాత వార్త:** రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూలుకు చెందిన ఇద్దరు 5వ తరగతి విద్యార్థులు జవహర్ నవోదయ విద్యాలసమితికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు మాట్లాడుతూ.. జవహర్ నవోదయ విద్యాలయ సమితి ప్రవేశ పరీక్షలు నిర్వహించగాబుధవారం ఫలితాలు విడుదలైయ్యాయని కృష్ణవేణి టాలెంట్ స్కూల్కు చెందిన 5వ తరగతి విద్యార్థులు అల్లురి ఆరాధ్య, ఎర్రం శివాన్స్ లు ఉత్తమ ప్రతిభ కనబరిచి6వ తరగతికి ఎంపిక అయ్యారని తెలిపారు. నవోదయకు అర్హత సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకటరెడ్డి, ఎర్రంగంగనర్సయ్య, పడాల సురేష్ తో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.




# అనారోగ్య బాధితుడికి 2లక్షల 50 వేల ఎల్ఓసి అందజేత

**చందుర్తి ప్రభాతవార్త:** చందుర్తి మండల కేంద్రానికి చెందిన బండి దయాకర్ తలకు సంబంధించిన వ్యాధితో బాధపడుతుండగా ఆపరేషన్ కోసం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ రెండు లక్షల 50 వేల విలువగల ఎలుఓసిని మంజూరు చేసినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గొట్టె ప్రభాకర్ తెలిపారు, దయాకర్ కు తలలో న్యూరో నరాలలో రక్తస్రావం కావడంతో ఖరీదైన వైద్యం కోసం చేతిలో డబ్బులు లేకపోవడంతో హైదరాబాద్ నిమ్స్ లో శస్త్ర చికిత్స కోసం రెండు లక్షల 50వేల ఎల్ఓసిని మంజూరు చేసినట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దారం చంద్రం పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

-తాసిల్దార్ వరలక్ష్మి

**ప్రభాత వార్త కోనరావుపేట:** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తాసిల్దార్ వరలక్ష్మి అన్నారు బుధవారం మండల కేంద్రంలోని మోడల్ బాలికల వసతిగృహాన్ని ఆమె సందర్శించి విద్యార్థుల భోజన వసతులపై సమక్షి ంచారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందని విద్యార్థులు కు వసతి గృహ నిర్వాహకులు నాణ్యమైన భోజనం అందించాలని విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు ఆమె వెంట ఆర్ఐ ప్రవీణ్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పాల్గొన్నారు



# శ్రీ పరాభవ నామ సంవత్సరంలో ప్రతి ఒక్కరు విజయం సాధించాలి

## -కాకతీయ పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి

మంథని రూరల్ ప్రభాతవార్త:

తెలుగు సంవత్సరమైనా ఉగాది వేడుకలు కాకతీయ పాఠశాలలో ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం మంథని పట్టణం కాకతీయ పాఠశాలలో శ్రీ పరాభవ నామ సంవత్సర వేడుకలను అత్యంత వైభవంగా సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ముందస్తుగా ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి ప్రతి ఒక్కరికి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పర్వదినం పురస్కరించుకొని ఉగాది పచ్చడి, భక్ష్యాలు అందరికీ పంపిణీ చేశారు. తెలుగుదనం ఉట్టిపడేలా ఏర్పాటుచేసిన కార్యక్రమం పలువురిని ఆకట్టుకుంది. విద్యార్థుల ఉద్దేశించి ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తెలుగు సంవత్సరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. సాంప్రదాయ బద్ధంగా ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులందరూ పండుగ జరుపుకోవాలని పేర్కొన్నారు. యుగం ప్రారంభమైన సందర్భంగా జరుపుకునే అత్యంత గొప్ప పండుగ




ఉగాది అని పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ప్రస్తుత సాంకేతిక రోజుల్లో తెలుగు సంవత్సరాలు మర్చిపోవడం జరుగుతుందని, ప్రతి విద్యార్థి వాటి యొక్క ఔన్నత్యాన్ని తెలుసుకోవాలని సూచించారు. ఉగాది వేడుకలలో విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రవి కిరణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, స్రవంతి రెడ్డి, పావని రెడ్డి, ఉపాధ్యాయుల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బేగంపేటలో భక్తి శ్రద్ధలతో లక్ష్మీ దేవర అమ్మవారి ఉత్సవాలు

## అమ్మవారికి మాజీ సర్పంచ్ దంపతుల ప్రత్యేక పూజలు

రామగిరి ప్రభాతవార్త:

రామగిరి మండలంలోని బేగంపేట గ్రామంలో నిర్వహిస్తున్న లక్ష్మీ దేవర అమ్మవారి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బుర్ర పద్మ - శంకర్ గౌడ్ దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకున్నారు. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఉత్సవాల సందర్భంగా బుధవారం లక్ష్మీ దేవర అమ్మవారిని గ్రామంలో ఊరేగింపుగా తీసుకువెళ్లి ఇంటింటి దర్శనం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారిని ఘనంగాఆహ్వానించి పూజలు చేశారు. అమ్మవారు తమ ఇంటికి విచ్చేసిన సందర్భంగా మాజీ సర్పంచ్ దంపతులు హారతి ఇచ్చి, కొబ్బరికాయలు కొట్టి, నైవేద్యాలు సమర్పించి భక్తి భావంతో ప్రార్థనలు చేశారు. కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు భక్తులు కూడా పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ముదిరాజ్ సంఘం సభ్యులు, మహిళలు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉత్సవాలు గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పుతున్నాయి.



# ప్రోటోకాల్ విస్మరించిన వారి పైన చర్యలు తీసుకోవాలి

## -6వ వార్డు కౌన్సిలర్ శ్రీలత క్రాంతి

మంథని ప్రభాతవార్త:



మహిళ కౌన్సిలర్ ను అవమానించి ప్రోటోకాల్ ఉల్లంఘించిన వారి పైన చర్యలు తీసుకోవాలని మంథని మున్సిపల్ 6 వార్డు కౌన్సిలర్ పోతర బోయిన శ్రీలత క్రాంతి కుమార్ బుధవారం లోకల్ బాడీస్ అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీని కలిసి వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఇటీవలే మేము ప్రాతినిధ్యం వహించే బోయిని పేట వార్డులో మున్సిపల్ పాలకవర్గ సభ్యులు కనీసం సమాచారం అందించకుండా ప్రత్యేక పారిశుద్ధం కార్యక్రమం నిర్వహించారని, ప్రోటోకాల్ ఉల్లంఘించి బీసీ మహిళ ప్రతినిధిని అవమానపరిచారని పేర్కొన్నారు. ప్రోటోకాల్ ఉల్లంఘించకుండా చూసుకునే ఆదేశాలు మున్సిపల్ సంబంధిత అధికారులకు ఇవ్వాలని ఆమె కోరారు.

# మా తండ్రి రాం రెడ్డి ఆశయాలు కొనసాగిస్తాం

## బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు సునీల్ రెడ్డి

**మంథని ప్రభాతవార్త:**మా తండ్రి మాజీ ఎమ్మెల్యే రామ్ రెడ్డి ఆశయ సాధన కోసం కృషి చేస్తామని మాజీ బిజెపి అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలో గాంధీ చౌక్ లో ఏర్పాటు చేసిన మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రాం రెడ్డి జయంతి వేడుకలో ఆయన మాట్లాడారు. ఖమ్మంపల్లి సర్పంచ్‌గా, రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టి ఎంపిపిగా మంథని శాసన సభ్యులుగా ఎదిగారని రాంరెడ్డి బౌతికంగా మా నుండి దూరమైనా ఆయన ప్రజల గుండెల్లో చిరకాలం కొలువై ఉంటారని అన్నారు. రాంరెడ్డి రైతు పక్షపాతి అని నిరంతరం రైతుల కోసం శ్రమించే వారని ఆయన కుమారుడు గా పుట్టడం నా అదృష్టం గా భవిస్తున్న, ఆయన ఆశయ సాధన కోసం పని చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, మాదాడి ప్రభాకర్ రెడ్డి, సత్య ప్రకాష్ , అనంతరెడ్డి రామిరెడ్డి తనయుడు చందుపట్ల అనిల్ రెడ్డి తో పాటు పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



# డే కేర్ సెంటర్‌లో ముందస్తు ఉగాది సంస్కృతిక సమ్మేళనం

మంథని ప్రభాతవార్త:



ఉగాది ఉత్సవాలు భాగంగా ముందస్తుగా బుధవారం వయోవృద్ధుల సంక్షేమ శాఖ ప్రనామ్ డే కేర్ సెంటర్ మంథనిలో ఉగాది సాంస్కృతిక సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా డే కేర్ సెంటర్ ను మంథనిలో ప్రారంభించేసి అన్ని వసతులు కల్పించిన మంత్రి శ్రీధర్ బాబు కు ఈ సమావేశం ద్వారా నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆరుగురు కవు లు నరసింహ చారి, వసుధ రాణి ,అరుణ ,గీత , రావికంటి మనోహర్ లకు సన్మానం చేశారు. ఈ సమావేశమునకు ముఖ్య అతిథులుగా మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పెద్దపెల్లి జిల్లా పెన్షనర్స్ సహా అధ్యక్షులు రామడుగు మారుతి, నిర్వాహకులు సత్యనారాయణ కు స్వచ్ఛంద సంస్థల కో ఆర్డినేటర్ మేడగోని రాజమోళి గౌడ్ కు సన్మానం చేశారు.

# సమస్యలు పరిష్కరించాలని సింగరేణి డైరెక్టర్లకు వినతి

**రామగిరి ప్రభాతవార్త:**దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఎలక్ట్రికల్ ఫోర్మేన్ డిప్లొమా హోల్డర్స్ అండర్గ్రౌండ్ నుండి సర్ఫేస్ ట్రాన్స్ఫర్స్ కోసం డైరెక్టర్ (ఈ అండ్ ఎం), డైరెక్టర్ (పా), జి.ఎం (పర్సనల్), కు ఎలక్ట్రికల్ ఫోర్మేన్ మరియు డిప్లో మా హోల్డర్స్ కార్మికులు బుధవారం వినతి పత్రం అందజేశారు. సీనియారిటీ ప్రాతిపదికన వెబ్ కౌన్సెలింగ్ నిర్వహిస్తామని యాజమాన్యం తెలపడం జరిగిందనీ, దీనికి గుర్తింపు సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రటరీ కోరిమీ రాజకుమార్, రమణమూర్తి కొత్తగూడెం బ్రాంచ్ సెక్రటరీ త్వరలో వెబ్ కౌన్సెలింగ్ నిర్వహించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అన్ని ఏరియాల ఎలక్ట్రికల్ ఫోర్మేన్ డిప్లొమా హోల్డర్స్ హర్షం వ్యక్తం చేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.






# ఆరు గ్యారెంటీలు తక్షణమే అమలు చేయాలి

## తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసిన బిజెపి శ్రేణులు



**రామగిరి ప్రభాతవార్త:**కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో విఫలమైందని వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేయాలని నిరసిస్తూ మండల బిజెపి అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ ఆధ్వర్యంలో రామగిరి మండల తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం రెవిన్యూ ఇన్స్పెక్టర్లు రవిశంకర్, కే మహేష్ లకు వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేయడంలో విఫలమైందని మ్యానిఫెస్టోలో అడ్డగోలుగా హామీలిచ్చి తెలంగాణ ప్రజల్ని మోసం చేశారని ఇప్పుడు హామీలను నెరవేర్చకుండా మాయ మాటలు చెబుతూ కాలయాపన చేస్తున్నారని పేదల ఇండ్లను కూల్చడంలో ఉన్న ఆరాటం పథకాలు అమలు చేయడంలో లేదని రైతు భరోసా ఇవ్వకుండా ఇదిగో అదిగో అంటూ ఆశ చూపుతూ రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. ఇప్పుడు జరిగే యుద్ధాల వల్ల కొద్ది గ్యాస్ కొరత ఏర్పడడంతో కాంగ్రెస్ పార్టీ రాద్ధాంతం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుందని ఎన్నో స్కామ్ లతో దేశాన్ని భ్రష్టు పట్టించిన ఘనత కాంగ్రెస్కే దక్కిందన్నారు. అసలు స్కాంలకు పుట్టినిల్లే ఈ కాంగ్రెస్ పార్టీ అని దేశంలో ఈ పార్టీకి నూకలు చెల్లాయని రానున్న రోజుల్లో రాష్ట్రంలో కూడా ఈ పార్టీ కనుమరుగు కాబోతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తోట్ల రాజు, ఉపాధ్యక్షుడు నాంసాని మహేష్, పట్టణ అధ్యక్షుడు చిదురాల శివ, కార్యదర్శి కొత్త కమలాకర్, బిఎంఎస్ నాయకులు ఎండి జానీ, ఓబీసీ అధ్యక్షుడు మైద్నా సందీప్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి ముక్కెర మణికంత తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు ప్రారంభం

మంథని ప్రభాతవార్త:



మండల స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు బుధవారం మంథని ప్రభుత్వ హైస్కూల్లో ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను మున్సిపల్ చైర్ పర్సన్ ఓడ్నాల శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ ఎంపిక పోటీలలో మూడవ తరగతి చదువుతున్న సుమారు 30 మంది బాలబాలికలు పాల్గొన్నారు. ఈ పోటీలలో ఎంపికైన విద్యార్థులు ఈ నెల 28వ తేదీ నుండి పెద్దపెల్లి జిల్లా స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పోటీలలో పాల్గొననున్నట్లు ఎంఈఓ దాసరి లక్ష్మీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, కౌన్సిలర్ మాచిడి రాజు గౌడ్, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ సురేష్, సోమనపల్లి సర్పంచ్ దామోదర్, వ్యాయామ ఉపాధ్యాయులు కొమురోజు శ్రీనివాస్, అవధానుల మాధురి, సిఆర్పి మల్లయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

# సిపిఆర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**-డిఎంహెచ్ఓ సుజాత**

**గొల్లపల్లి, ప్రభాతవార్త:**

సిపిఆర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జగిత్యాల జిల్లా డిఎంహెచ్ఓ డా"సుజాత అన్నారు. గుండెపోటు వచ్చిన సమయంలో సిపిఆర్ చేయడం ద్వారా ప్రాణాపాయం నుంచి వ్యక్తిని కాపాడవచ్చని ఆమె పేర్కొన్నారు.బుధవారం గొల్లపల్లి మండల కేంద్రంలోని ఎంజేపీ గురుకుల బాలికల పాఠశాలను ఆర్ బి ఎస్ కే మరియు వైద్య సిబ్బందితో కలిసి ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా జనవరి నెలలో నిర్వహించిన కంటి వైద్య పరీక్షల్లో గుర్తించిన 63 మంది విద్యార్థులకు కంటి అద్దాలను పంపిణీ చేశారు.అనంతరం వారువిద్యార్థులకు సిపిఆర్ చేయడం విధానం గురించి అవగాహన కల్పిస్తూ, అత్యవసర పరిస్థితుల్లో సమయానికి స్పందించడం ఎంతో కీలకమని వివరించారు.అలాగే హెచ్‌పివి వ్యాక్సినేషన్‌పై కూడా అవగాహన కల్పించారు. గర్భాశయ క్యాన్సర్ నివారణకు కేంద్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న హెచ్‌పివి వ్యాక్సిన్‌ను ఆడపిల్లలు, మహిళలు



తప్పనిసరిగా వేయించుకోవాలని సూచించారు.9 నుండి 14 సంవత్సరాల బాలికలకు రెండు డోసులు, 15 నుండి 45 సంవత్సరాల వయస్సు గల వారికి మూడు డోసులు వేయించుకోవాలని తెలిపారు. దీనివల్ల గర్భాశయ క్యాన్సర్‌ను సమర్థంగా నివారించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ రాజేందర్, సుజాత, గొల్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ శ్రీకాంత్, ఎంజేపీ పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ నిర్మల ,పాఠశాల సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పేద ముస్లింలకు అండగా ప్రభుత్వం

**ప్రభాతవార్త కోనరావుపేట:** పేద ముస్లింలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం అని మార్కెట్ చైర్మన్ కచ్చు కాయల ఎల్లయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఫిరోజ్ పాషా అన్నారు బుధవారం కోనరావుపేట మండల కేంద్రంలో రంజాన్ పండుగను పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేద ముస్లింలకు 'రంజాన్ తోఫా' కిట్లను పంపిణీ చేశారు. మండలంలో ఉన్న 10 మసీదుల పరిధిలో మొత్తం 125 కిట్లను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పండుగను ప్రతి ఒక్కరూ సంతోషంగా, ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా నిరుపేద ముస్లిం సోదర సోదరీమణులు నూతన వస్త్రాలతో ఆనందోత్సాహంతో పండుగను జరుపుకోవాలని అందరికీ రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మస్కూర్ కాశిరాం, , వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, తహసీల్దార్ వరలక్ష్మి ్మ,



గ్రామ అధ్యక్షులు మందాల లింబయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టి రుక్మిణి, చందనగిరి గోపాల్, ప్రభాకర్, దేవరకొండ నరసింహాచారి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్ పాషా, నాయకులు మూదం ప్రదీప్, సత్యం, మానుక సత్యం, రాస రవీందర్, అనిల్ శేఖర్, డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, ఆర్ఐ సంతోష్,ముస్లిం సోదర సోదరీమణులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి మున్సిపల్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం

ధర్మపురి,ప్రభాతవార్త.



ధర్మపురి మున్సిపల్ కార్యాలయంలో బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి ్మ అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించగా, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారాపు రామన్న తో పాటు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు సమావేశానికి హాజరయ్యారు. ఇట్టి సమావేశంలో 14 అంశాలపై చర్చించగా, కౌన్సిల్ వాటిని ఆమోదించారు. బ్రహ్మోత్సవాలకు సంబంధించి ఖర్చులతో పాటు బ్యూటిఫికేషన్,ఇతర అంశాల గురించి సభ్యులు ఆమోదం తెలిపారు. కాగా బ్రహ్మోత్సవాలకు సంబంధించిన కొన్ని ఖర్చుల విషయంలో కొందరు కౌన్సిలర్లు అభ్యంతరం తెలుపగా అధికారులు వాటిని కొంత మొత్తాన్ని తగ్గించగా, పబ్లిక్ టాయిలెట్ విషయంలో రూ.2 లక్షలు ఖర్చు అంశాన్ని సైతం కౌన్సిలర్లు ఆమోదించకుండా అభ్యంతరం తెలిపినట్టు సమాచారం. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# నవోదయ విద్యార్థులను అభినందించిన ఎంఈఓ

**కోనరావుపేటరూరల్ ప్రభాతవార్త:**



ఇటీవల విడుదలైన జవహర్ నవోదయ విద్యాలయానికి ఎంపికైన విద్యార్థులను మండల విద్యాధికారి మురళి నాయక్ అభినందించారు. మండలంలోని సుద్దాల గ్రామంలోని ఋషి వాణి విద్యానికేతన్‌కు చెందిన మంగళ గిరి జయ కేశవ్, ఎనుగంటి మను శ్రీ, ఎరవెల్లి చైత్రలు ఆరవ తరగతి లో ప్రవేశానికి అర్హత సాధించిన విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కరస్పాండెంట్ స్వామి దాస్, విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

# పోలీస్ కళా బృందం వారిచే అవగాహన కార్యక్రమం



**బీర్‌పూర్ ప్రభాత వార్త.**జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం రంగసాగర్ గ్రామంలో పోలీస్ కళాబృందం వారిచే అవగాహన కార్యక్రమం నిర్వహించారు.జిల్లా ఎస్.పి శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మండలంలోని రంగ సాగర్ గ్రామంలో పోలీస్ కళా బృందం వారు జానపద కళా రూపాలు, నాటకాలు, పాటల రూపం లో ప్రజల లో అవగాహన కల్పించారు. మూఢ నమ్మకాలు, సైబర్ నేరాలు, గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే నష్టాలు, ట్రాఫిక్ నియమాలు, సామాజిక రుగ్మతలు మరియు సి సి కెమెరా ల వల్ల లాభాలు పై ప్రజల్లో అవగాహన కల్పించారు. సంస్కృతి కార్యక్రమాలు పాటల రూ పంలో చూడచక్కని నృత్యాలతో జానపద గేయాలతో కళాకారులు చూపరులను ఆకట్టుకున్నారు. సమాజంలో జరిగే సైబర్ మోసాల పైన జాగ్రత్తగా ఉండే విధానం లింకుల ద్వారా జరిగే నష్టాన్ని మద్యం సేవించడం ద్వారా జరిగే అనర్థాలను అర్థమయ్యే విధంగా కళాకారులు వివరించారు.ఈ కార్యక్రమంలో బీర్ పూర్ ఎస్.ఐ రాజు, రంగసాగర్ గ్రామ సర్పంచ్ సాగర్ మరియు పోలీస్ కళాబృందం, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి భరోసా

**నాంపల్లి చంద్రమ్మ ఫౌండేషన్ ఉదారత**

**విషాదంలో ఉన్న కుటుంబానికి బాసట**

**సామాజిక సేవే లక్ష్యం సర్పంచ్ సంపత్ కుమార్**

**జూలపల్లి,ప్రభాతవార్త:**తేలుకుంట గ్రామంలో నిరుపేద కుటుంబమైన నేవూరి రజిత భర్త నేవూరి ఐలోని కిడ్నీ వ్యాధితో ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను నాంపల్లి చంద్రమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు మానవతా దృక్పథంతో పరామర్శించి,వారికి తక్షణ సహాయంగా 3000 రూపాయలు, 25 కిలోల బియ్యం పంపిణీ చేసి తమ ఉదారతను చాటుకుంది.ఈ సేవా కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్ పాల్గొని,ఆపదలో ఉన్న పేద కుటుంబాలను ఆదుకోవడం అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, అడ్డగుంట నర్సయ్య, పర్శరాములు,ధర్మరాజు,సంగెం వేణు గోపాల్,దాడి శ్రీనివాస్,సది,కుమార్,నర్సింగం,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాధితులకు తమ సానుభూతిని తెలియజేశారు.నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ సామాజిక బాధ్యతను నెరవేరుస్తున్న నాంపల్లి చంద్రమ్మ ఫౌండేషన్ చైర్మన్ నాంపల్లి స్వామిని నేవూరి రజిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.గ్రామ ప్రజలు సైతం ఫౌండేషన్ చేస్తున్న ఇటువంటి స్వచ్ఛంద కార్యక్రమాలపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# ధర్మపురి వార్త

## తెలుగు సంవత్సరాది క్యాలెండర్ ఆవిష్కరణ



**పెగడపల్లి, ప్రభాతవార్త:**రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పెగడపల్లి శాఖ ఆధ్వర్యంలో తెలుగు సంవత్సరాది నూతన క్యాలెండర్ను శివాజీ విగ్రహము ముందు బుధవారం ఆవిష్కరించారు. ఇట్టి కార్యక్రమంలో స్వయం సేవకులు జడల రాజేశం, కాటం నరసింహారెడ్డి, మాసూరి పార్థసారధి, కొత్త కొండ శ్రీనివాస్,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు ప్రారంభం

**పెగడపల్లి, ప్రభాతవార్త:**



మండలంలోని నరసింహుని పేట గ్రామంలో బుధవారం ఉపాధి హామీ పనులను సర్పంచ్ సంధి రాజమణి మలారెడ్డి ప్రారంభించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా ఉపాధి హామీ కూలీలచే పంట పొలాలకు వెళ్లే సాగునీరు కాలువ పూడిక మట్టిని తీయించాలి.ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి పద్మ , ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## నవోదయలో సీటు సాధించిన కళ్యాణి స్కూల్ విద్యార్థి నక్క గౌరీనాథ్



**బుగ్గారం ప్రభాతవార్త:**బుగ్గారం మండల కేంద్రంలోని కళ్యాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో మెరిసిన విద్యా కుసుమం బుగ్గారం మండల కేంద్రానికి చెందిన నక్క గౌరీనాథ్ ఇటీవలే వెలువరచిన నవోదయ ఫలితాలలో అత్యుత్తమ ర్యాంకు సాధించి పలువురు ప్రశంసలను అందుకున్నారు. వివరాల్లోకెళ్తే బుగ్గారం మండల కేంద్రంలో స్థానిక కళ్యాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థి నక్క గౌరినాథ్ నవోదయ కాంపిటీటివ్ ఎగ్జామ్ లో అత్యుత్తమ మార్కులు సాధించి ర్యాంకు సాధించాడు దీనితో విద్యార్థిని నక్క గౌరీనాథ్ ను కరస్పాండెంట్ అబ్దుల్ రహమాన్ సన్మానించి అభినందించారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని తల్లిదండ్రులు నక్క శంకర్ లేహ ప్రిన్సిపాల్ పంజాల తిరుపతి ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# దంచికొట్టిన వాన...సింగరేణి విలవిల!

- రామగుండం పారిశ్రామిక క్షేత్రంలో వరుణుడి బీభత్సం
- ఓపెన్ కాస్ట్ గనుల్లో నిలిచిన బొగ్గు ఉత్పత్తి
- సుమారు 30 వేల టన్నుల మేర ఉత్పత్తికి విఘాతం
- జలమయమైన రామగుండం (I) ఏరియా.. జనజీవనం అస్తవ్యస్తం

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**





ఒక్కసారిగా కురిసిన కుండపోత వర్షం రామగుండం పారిశ్రామిక ప్రాంతాన్ని అతలాకుతలం చేసింది. గంటలకొద్దీ ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షం కారణంగా సింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల్లో బొగ్గు ఉత్పత్తి పూర్తిగా నిలిచిపోయింది. గనుల్లో భారీగా నీరు చేరడంతో యంత్రాలు నిలిచిపోవడమే కాకుండా, కార్మికుల పనులు సైతం అంతరాయం చెందాయి.ముఖ్యంగా రామగుండం వన్ ఏరియాలోని పలు ఓపెన్ కాస్ట్ గనులు పూర్తిగా జలమయమయ్యాయి. గనుల లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండటంతో బొగ్గు తవ్వకాల ప్రక్రియకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఒక్క రోజులోనే సుమారు 30 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయినట్లు అంచనా. ఈ పరిస్థితి కొనసాగితే మరిన్ని రోజులు ఉత్పత్తి దెబ్బతినే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వర్షం తీవ్రతతో గనులలో ఉపయోగించే భారీ యంత్రాలు నీటిలో మునిగిపోయే స్థితికి చేరాయి. డంపర్లు, ఎక్స్కవేటర్లు, డ్రిల్లింగ్ యంత్రాలు పనిచేయలేని పరిస్థితి నెలకొంది. విద్యుత్ సరఫరాలో కూడా అంతరాయం కలగడంతో పనులు పూర్తిగా నిలిచిపోయాయి.ఇక గనుల పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కాలనీలు, రోడ్లు నీటితో నిండిపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి వర్షపు నీరు చేరి ప్రజలు ఆందోళనకు గురయ్యారు. కొన్ని చోట్ల విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో చీకట్లోనే ప్రజలు గడపాల్సి వచ్చింది.వర్షపు నీరు డ్రైనేజీ వ్యవస్థలను ముంచెత్తడంతో మురుగు నీరు రోడ్లపైకి వచ్చి దుర్వాసన వ్యాపించింది. పాఠశాలలు, చిన్న వ్యాపార సంస్థలు కూడా ప్రభావితమయ్యాయి. పలుచోట్ల వాహనాలు నీటిలో ఇరుక్కుపోవడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి.ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని సింగరేణి అధికారులు అప్రమత్తమయ్యారు. గనుల్లో నిలిచిన నీటిని బయటకు పంపేందుకు భారీ మోటార్లు ఏర్పాటు చేసి పంపింగ్ చర్యలు ప్రారంభించారు. అత్యవసర బృందాలను సిద్ధం చేసి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. అదేవిధంగా కార్మికుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ, గనుల్లో పనులను తాత్కాలికంగా నిలిపివేశారు. నీటి మట్టం తగ్గిన తర్వాతే పనులు పునఃప్రారంభించే అవకాశముందని అధికారులు తెలిపారు.ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని స్థానిక అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. లోతట్టు ప్రాంతాల్లో నీరు తొలగించేందుకు మున్సిపల్ సిబ్బంది కృషి చేస్తున్నారు. అవసరమైన చోట్ల తాత్కాలిక ఆశ్రయ కేంద్రాలను కూడా ఏర్పాటు చేశారు.మరోవైపు, వర్షాలు ఇంకా కొనసాగవచ్చని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అనవసరంగా బయటకు రావద్దని, అత్యవసర పరిస్థితుల్లోనే ప్రయాణాలు చేయాలని విజ్ఞప్తి చేశారు.మొత్తానికి, ఒక్కరోజు కురిసిన భారీ వర్షం రామగుండం పారిశ్రామిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపింది. గనుల ఉత్పత్తి నిలిచిపోవడం, ప్రజల దైనందిన జీవితం అస్తవ్యస్తం కావడం వంటి పరిణామాలు చోటుచేసుకోవడంతో పరిస్థితి సాధారణ స్థితికి రావడానికి మరికొన్ని రోజులు పట్టే అవకాశముంది.

# రైతుల కోసం జైలుకెళ్లిన చరిత్ర నాది

- రైతుల కోసమే మాట్లాడుతా... వారి కోసమే జీవిస్తా
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



రైతుల కోసం జైలుకెళ్లిన చరిత్ర నాదని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. బుధవారం హైదరా బాద్‌లోని అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిఆరఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి మక్కలు తీసుకువచ్చి ప్రభుత్వంపై అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని మండి పడ్డారు. సభలోకి మక్కలు తీసుకువచ్చి కింద పారబోసి, అవి నెట్టుకుంటే పడిపోయాయని చెప్పడం సిగ్గుచేటని విమర్శించారు. తాను ఒక రైతు బిడ్డనని, రైతు కుటుంబంలో పుట్టి వ్యవసాయం గురించి పూర్తి అవగాహన ఉన్న వ్యక్తిని అని ఆయన ఘాటుగా స్పందించారు. మక్కలు ఏమీ ఆకాశం నుండి ఊడి పడలేదని ఎద్దేవా చేస్తూ, రైతుల శ్రేయస్సు కోసమే తాను జీవిస్తానని, వారి పక్షాన ఎల్లప్పుడూ గళం విప్పుతానని స్పష్టం చేశారు. పెద్దపల్లి నియోజకవర్గంలో చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు అందరూ తనను ప్రేమతో 'విజ్జన్న' అని పిలుచుకుంటారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- గంభీరావుపేట సామాజిక ఆరోగ్య కేంద్రం పరిశీలన



**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. బుధవారము గంభీరావుపేట మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలోని పలువురు రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో ఏ ఏ సేవలు అందుబాటులో ఉన్నాయో వైద్యుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇన్ పేషెంట్ వార్డులు, మందులు ఇచ్చే గది, స్టోర్ రూమ్, వ్యాక్సినేషన్ గది, ఎక్స్ రే గది, యునాని హాస్పిటల్, ఆసుపత్రి ఆవరణ అంతా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రి ఆవరణ శుభ్రంగా ఉండాలని ఎంపీడీఓకు సూచించారు. ఆసుపత్రిలో అవసరమైన మరమ్మత్తు పనులు చేయించాలని అధికారులను ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ప్రభుత్వ వైద్య సేవలపై అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో టీజీఈడబ్ల్యూఐడీసీ ఈఈ అశోక్ కుమార్, జిల్లా వైద్య అధికారి రజిత, డీసీ హెచ్ ఎస్ రవీందర్, స్థానిక సర్పంచ్ మల్లుగారి పద్మ, తహసీల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీవో రాజేందర్, వైద్యాధికారి సృజన్ లతోపాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రంగంలోకి కాంగ్రెస్ అధిష్టానం

- మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఇంటికి ఏఐసీసీ సభ్యులు కత్తి వెంకటస్వామి రాక
- ఇంటీలో గంట సేపు సమావేశం
- జీవన్ రెడ్డికి ఫోన్ చేసిన రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షి నటరాజన్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలియడంతో ఎఐసిసి రంగంలోకి దిగి మాజీ మంత్రి జీవన్ రెడ్డిని బుజ్జగించే ప్రయత్నాలు చేస్తుంది.కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలు అధిష్టానం తను తెలిపిన వారికి నామినేటెడ్ పదవులు, కానీ ఇతర విషయాలపై కాంగ్రెస్ అధిష్టానం మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాటకు విలువ ఇవ్వకపోవడం తనను అన్ని రకాలుగా వేధింపులకు గురి చేయడంతో పాటు పార్టీలో తనను గౌరవించడం లేదని ఈనెల 25 తర్వాత కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలపడంతో కాంగ్రెస్ అధిష్టానం రెండు రోజులు నుండి బుజ్జగించే ప్రయత్నాలు చేస్తున్నది.అందులో భాగంగానే బుధవారం కాంగ్రెస్ అధిష్టానం ఏఐసీసీ ఆదేశాలతో ఏఐసీసీ సభ్యులు రాహుల్ కత్తి వెంకటస్వామి జగిత్యాల జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఇంటికి వచ్చి గంటసేపు జీవన్ రెడ్డితో పలు విషయాలపై మాట్లాడి బుజ్జగించే ప్రయత్నాలు చేశారు. ఈ సందర్భంగా ఏఐసీసీ సభ్యులు కత్తి వెంకటస్వామి మాట్లాడుతూ సీనియర్ నాయకులు మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలతో తీవ్ర ఆవేదనకు గురైనట్లు తెలిపారని ఇట్టి విషయాలు పరిశీలిస్తామని తెలిపానని పూర్తి విషయాలు అధిష్టానంతో మాట్లాడి



తెలుపుతానని 40 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీలో సేవలు అందించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వదులుకోదనీ సీనియర్ నాయకులకు తగిన గౌరవం గుర్తింపు ఎప్పటికీ ఉంటదని కొన్ని సమస్యలు వచ్చినప్పుడు ధైర్యంతో ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. ఇంకా ఐదు రోజులు సమయం ఉన్నది కాబట్టి చివరలో ఎలాంటి మీ రాఖీలైనా జరగవచ్చునని జీవన్ రెడ్డి పార్టీ నుండి వెళ్లిపోకుండా కాంగ్రెస్ అధిష్టానం జీవన్ రెడ్డికి సముచిత స్థానం కల్పించే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.అంతేకాకుండా రెండు రోజుల క్రితం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఇంటికి వచ్చి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయవద్దని కొంతసేపు పలు విషయాలపై మాట్లాడిన విషయం తెలిసిందే .అంతేకాకుండా మంగళవారం రోజున కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ మాజీ మంత్రి జీవన్ రెడ్డికి ఫోన్ చేసి కాంగ్రెస్ పార్టీ విడవద్దని ఏమైనా ఇబ్బందులు సమస్యలు ఉంటే కాంగ్రెస్ అధిష్టానం అట్టి విషయాలపై చర్చిస్తుందని రాజీనామా నిర్ణయాన్ని మానుకోవాలని తెలిపింది.అనంతరం మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ 40 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీలో ఎంతగానో సేవ చేసానని తను కాంగ్రెస్ పార్టీ కి రాజనామా చేద్దామనడానికి అనేక బలమైన కారణాలు ఉన్నాయని, ఎన్నో అవమానాలకు అటుపోట్లకు గురయ్యానని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మాకు తగిన గుర్తింపు ఇవ్వకపోవడంతోనే రాజీనామా చేయడానికి సిద్ధపడ్డానని ఉగాది కొత్త పంచాంగం తర్వాత ఏ రోజున రాజీనామా చేయబోతున్నానని తెలుపుతానని పేర్కొన్నారు.

# మీ సేవా దూరం..

- –సర్టిఫికెట్ల కోసం తంటాలు
- –ఊరి నుంచి మరో ఊరి శివారులోకి తరలింపు
- –చోద్యం చూస్తున్న అధికారులు

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**

ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రజలకు త్వరగా చేరెందుకు సేవలాందించేందుకు పల్లెల్లో మీ సేవా కేంద్రాలను ఏర్పాటు చేసింది.నిర్వాహకుల ఇష్టారాజ్యం, అధికారుల పర్యవేక్షణ లోపం ప్రజలకు శాపంగా పరిణమించింది.మీ సేవా కేంద్రం నిర్వహణ అనుమతులు పొంది, కొన్ని రోజులు నిర్వహణ చేసిన అనంతరం మరో గ్రామ శివారు లో ఏర్పాటు చేసిన వైనం కోనరావుపేట మండలం సుద్దాలలో చోటు చేసుకుంది.కొద్ది రోజులుగా సుద్దాల లో ఉన్న మీ సేవా కేంద్రం పక్షం రోజుల క్రితం మంగళ్లపల్లి గ్రామ శివారు లోకి తరలించారు. సుద్దాల, పల్లిమక్త, మంగళ్లపల్లి గ్రామాల ప్రజలకు మీ సేవా కేంద్రం సేవలాందించేందుకు సుద్దాల కేంద్రంగా మీ సేవా కు నోటిఫికేషన్ అధికారులు విడుదల చేశారు. మంగళ్లపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి మీ సేవా కేంద్రం ను దక్కించుకొని సుద్దాల గ్రామ పంచాయతీ సమీపంలో కొద్ది రోజులుగా నిర్వహిస్తున్నాడు. ఎక్కడైతే కేంద్రం నిర్వహణ కు అనుమతులు లభించిన చోటే నిర్వహించాల్సి ఉండగా, నిబంధనలకు విరుద్ధంగా మరోచటకు తరలించారు. మూడు గ్రామాలకు సేవలందించాల్సి ఉండగా కేవలం ఒక్క గ్రామానికి మీ సేవలు పరిమితమయ్యే పరిస్థితి నెలకొంది.

## గ్రామ సభ దృష్టి కి తీసుకవెల్లిన ప్రజలు

రెండు రోజుల క్రితం గ్రామంలో గ్రామ సభ నిర్వహించగా మీసేవ కేంద్రం సుద్దాల నుండి తరలిపోవడానికి తీవ్రంగా పరిగణించిన ప్రజలు సర్పంచ్ కుంటెల్లి నాగరాజు దృష్టికి తీసుకువెళ్లారు. మీసేవ కేంద్రం తరలిపోకుండా కృషి చేస్తామని సర్పంచ్ హామీ ఇచ్చారు.

## తహసిల్దార్ వరలక్ష్మి మ్రకి ఫిర్యాదు

**కుంటెల్లి నాగరాజు, సర్పంచ్ సుద్దాల**



మీ సేవా కేంద్రం మరో చోటు కి తరలిపోకుండా గట్టి చర్యలు తీసుకోవాలని సోమవారం తహసిల్దార్ వరలక్ష్మి మ్రకి ఫిర్యాదు చేశా, వెంటనే మీ సేవ కేంద్రం గ్రామానికి తీసుకువచ్చి, యధావిధిగా గతంలో కొనసాగిన ప్రాంతంలోనే సేవలు అందించాలని, లేనిపక్షంలో మీ సేవ కేంద్రాన్ని రద్దు చేసి సుద్దాల గ్రామంలోనే మరొకటి ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరాం.

# గోదావరిఖనిలో ఉగాది వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జై కిషన్ ఓజా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఓజా మాట్లాడుతూ, పరాభవ నామ సంవత్సరంలో అహంకారాన్ని జయించి సత్సంకల్పాలతో ముందుకు సాగితే జీవితం సార్థకం అవుతుందని తెలిపారు. కొత్త సంవత్సరంలో విద్యార్థులు నూతన ఆశయాలతో చదువులో రాణించాలని ఆకాంక్షి స్తూ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అధ్యాపక బృందం కూడా విద్యార్థులకు తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపింది. వేడుకల భాగంగా ముగ్గుల పోటీలు, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలను ప్రకటించారు. తెలుగు విభాగం ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం నిర్వహించి, కొత్త సంవత్సర విశేషాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డా. సతీష్, సమత తదితర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి శస్త్ర చికిత్సలు

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల:మండల కేంద్రానికి చెందిన రామినేని రాజయ్య తోడి రాజేశ్వరి కి ఉచిత కంటి శ్నుక్ల అత్యాధునిక శస్త్ర చికిత్సలు (ఫాకో..కోత, కుట్టు లేకుండా) చల్మెడ ఆనందరావు ఆసుపత్రి కరీంనగర్ లో బుధవారం విజయవంతం మయ్యాయని నేత్రవైద్య సహాయకులు లగిశెట్టి వంశీ తెలిపారు వీరికి అన్ని వసతులు కల్పించామన్నారు ఉచిత కంటి శస్త్ర చికిత్సలకు సహకరించిన లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు నేత్రవైద్య నిపుణులు పూదరి దత్తాగౌడ్ కు రామినేని రాజయ్య తూడి రాజేశ్వరి వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఇంకా ఎవరైనా కంటిలో పొరలు ఉన్నవారు నేరుగా సంప్రదిస్తే వారికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని లక్షి ౖ ఐ కేర్ ఆర్టికల్స్ ఓదెలలో సంప్రదించాలని 7032975096 సెల్ నెంబర్ కి ఫోన్ చేయాలని వంశీ తెలిపారు

# గృహ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వాడితే కఠిన చర్యలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

వాణిజ్య అవసరాలకు గృహ గ్యాస్ సిలిండర్లను వాడితే కఠిన చర్యలు తప్పవని సివిల్ సప్లై అధికారులు హెచ్చరించారు. బుధవారం గోదావరిఖని ప్రాంతంలోని పలు హోటళ్లలో సివిల్ సప్లై అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో నిబంధనలకు విరుద్ధంగా గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాల కోసం వినియోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. దీనిపై స్పందించిన అధికారులు ఐదు హోటళ్లపై కేసులు నమోదు చేయడంతో పాటు, అక్కడ వాడుతున్న 5 గృహ గ్యాస్ సిలిండర్లను సీజ్ చేశారు. ప్రభుత్వం కేవలం గృహ అవసరాల కోసం కేటాయించిన సబ్సిడీ సిలిండర్లను వ్యాపార సంస్థల్లో వాడటం చట్టరీత్యా నేరమని, ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# రైతులకు ఆర్థిక భరోసా..

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం యాసంగి 202526కు అర్హులైన రైతుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి పైడితల్లి తెలిపారు. ఈ పథకం ద్వారా రైతులకు ఆర్థిక సహాయం నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయబడుతుందని వెల్లడించారు. మండలంలోని రైతులు, ముఖ్యంగా 28022026 వరకు కొత్త పట్ట పాస్‌బుక్ పొందిన వారు కూడా ఈ పథకానికి అర్హులని పేర్కొన్నారు. అర్హులైన రైతులు తమ వివరాలతో వెంటనే రైతు వేదికలు లేదా మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. దరఖాస్తు చేసుకునే రైతులు రైతు భరోసా దరఖాస్తు ఫారం, పాస్‌బుక్ కాపీ, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్ మొదటి పేజీ లేదా క్యాన్సిల్ చెక్, మొబైల్ నంబర్ వంటి పత్రాలను సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ఇప్పటికే రైతు భరోసా నిధులు పొందుతున్న రైతులు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని పొందాలని అధికారులు సూచించారు.

# హామీలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలి

బీజేపీ రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** హామీలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని బీజేపీ రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి డిమాండ్ చేశారు. బుధవారం రామగుండం మండల పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బీజేపీ నాయకులు ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించారు. బీజేపీ మండల అధ్యక్షులు ఊరగొండ అపర్ణ, గుండెబోయిన భూమయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కందుల సంధ్యారాణి పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్, రైతు భరోసా, కళ్యాణ లక్షి ౖ వంటి హామీలను నెరవేర్చడంలో విఫలమైందని విమర్శించారు. అర్హులైన వృద్ధులు, వితంతువులకు ఆసరా పెన్షన్లు అందడం లేదని, గృహ నిర్మాణ పథకం మంజూరులో జాప్యం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. భూభారతి సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని, గ్రామాల్లో పారిశుద్ధం, వీధి దీపాల వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ముసుకుల భాస్కర్ రెడ్డి, సుల్వ లక్షీ ౖనరసయ్య, కోడూరి రమేష్, మాదరబోయిన రాకేష్, రామగిరి నరేష్, పాకాల నరసింహారెడ్డి మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమృద్ధిగా అందుబాటులో ఎల్.పి.జి గ్యాస్ సిలిండర్లు

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** సమృద్ధిగా అందుబాటులో ఎల్.పి.జి గ్యాస్ సిలిండర్లు ఉన్నాయని, ప్రజలు అనవసర ఆందోళనలతో ముందస్తు బుకింగ్‌లు చేసుకోవద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. బుధవారం జిల్లాలో గ్యాస్ సిలిండర్ల సరఫరాపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గ్యాస్ స్టాక్ పుష్కలంగా ఉందని, గత రెండు రోజులుగా సరాసరి కంటే 40!! అధికంగా బుకింగ్‌లు జరగడం పట్ల ప్రజలు భయాందోళనలకు గురికావద్దని కోరారు. బుక్ చేసిన మూడు నుండి నాలుగు రోజుల్లోనే డెలివరీ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని, సరఫరాను జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షి స్తుందని తెలిపారు. గ్యాస్ సిలిండర్లను బ్లాక్ మార్కెట్‌కు తరలించి కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే జిల్లాలో 12 కేసులు నమోదు చేసి 29 సిలిండర్లను సీజ్ చేశామని వెల్లడించారు. జిల్లాలోని 15 డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల ద్వారా పంపిణీ జరుగుతుందని, డెలివరీలో ఏవైనా సమస్యలు ఉంటే కంట్రోల్ రూమ్ నంబరు 08728 224045ను సంప్రదించాలని సూచించారు. వదంతులను నమ్మవద్దని, గృహ అవసరాలతో పాటు ఆసుపత్రులు, విద్యా సంస్థలకు నిరంతరం సరఫరా చేసేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు.

# గాయత్రి విద్యానికేతన్‌లో ఘనంగా ముందస్తు ఉగాది సంబరాలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లిలోని గాయత్రి విద్యానికేతన్ లో ఘనంగా ముందస్తు ఉగాది సంబరాలు నిర్వహించారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పండుగ ప్రాముఖ్యత, విశిష్టతను అధ్యాపకులు వివరించారు. ఉగాది అంటే నూతన సంవత్సరానికి ఆరంభమని ప్రకృతి కాలచక్రంలో చోటుచేసుకునే మార్పులను అనుసరించి ఈ పండుగ జరుపుకుంటామని పిల్లలకు తెలియజేశారు. ఉగాది పచ్చడిలోని పదార్థాలు జీవితంలోని ఆనందం, దుఃఖం, కోపం, ఆశ్చర్యం వంటి అనుభవాలకు ప్రతీకలని వివరిస్తూ విద్యార్థుల చేతనే పచ్చడి తయారు చేయించి అందరికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులు ఉగాది పాటలు మరియు భక్తి గీతాలపై చేసిన నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యానికేతన్ చైర్మన్ శ్రీనివాస్, కరస్పాండెంట్ రజిని, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# ప్రజలు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కోరారు. బుధవారం పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాతా శిశు విభాగం, రేడియాలజీ, లేబర్ రూమ్, ఫార్మసీ సహా పలు విభాగాలను పరిశీలించి రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందుబాటులో ఉందని, గర్భిణీలకు ఈ.డీ.డీ క్యాలెండర్ ద్వారా ముందస్తు సమాచారం అందిస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలో నెలకు 60 నుండి 70 వరకు ఆర్థోపెడిక్ ఆపరేషన్లు విజయవంతంగా జరుగుతున్నాయని, కొత్తగా అందుబాటులోకి వచ్చిన ఫాకో పరికరం ద్వారా కంటి వైద్య సేవలు పొందవచ్చని తెలిపారు. వార్డులలో రోగులతో స్వయంగా మాట్లాడి మందుల పంపిణీ, సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, ఆసుపత్రిలో వెయిటింగ్ ఏరియా సౌకర్యాలను మరింత మెరుగుపరచాలని సూచించారు. వైద్య సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని, సెలవుల విషయంలో నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఆరఎంఓ డాక్టర్ విజయకుమార్ మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పండుగల పూట కార్మికుల పస్తులు

నిధుల మళ్లింపుపై కమిషనర్‌పై ఆగ్రహ జ్వాలలు

గోదావరిఖని ,ప్రభాతవార్త:

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో కార్మికుల పట్ల అధికారుల నిరక్ష ్యం పరాకాష్టకు చేరింది. నాలుగు నెలలుగా జీతాలు చెల్లించకుండా కార్మిక కుటుంబాలను తీవ్ర ఇబ్బందుల్లోకి నెట్టారని తెలంగాణ మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పండుగల సమయంలో కూడా వేతనాలు ఇవ్వకపోవడం అమానుషమని మండిపడ్డారు. కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లలో పనిచేస్తున్న సుమారు 550 మంది కార్మికులు జీతాలు లేక అప్పుల పాలై విలవిల్లాడుతున్నారని యూనియన్ నేతలు మద్దెల దినేష్, ఎం.ఏ. గౌస్ తెలిపారు. ఉగాది, రంజాన్ పండుగల వేళ కుటుంబాలతో సంతోషంగా గడపాల్సిన కార్మికులు పస్తులతో గడపాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల జీతాల కోసం ప్రభుత్వం కేటాయించిన స్టాంప్ డ్యూటీ నిధులను ఇతర అవసరాలకు మళ్లించడం అత్యంత దారుణమని ఆరోపించారు. అత్యవసర పరిస్థితుల్లో ఆరు నెలల జీతాలకు సరిపడా నిధులు నిల్వగా ఉంచాల్సి ఉన్నప్పటికీ, వాటిని అభివృద్ధి పనుల పేరిట ఖర్చు చేయడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందన్నారు. జీతాలు లేక కార్మికులు బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థల వద్ద తీసుకున్న రుణాలను చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చెక్కులు బౌన్స్ అవుతూ, వడ్డీపై వడ్డీ పడుతూ కుటుంబాలు కష్టాల్లో కూరుకుపోయాయని పేర్కొన్నారు. జీతాలు అడిగితే ఉద్యోగాల నుంచి తొలగిస్తామని బెదిరింపులు చేయడం మరింత దారుణమని ఆరోపించారు. రామగుండం కార్పొరేషన్ కార్యాలయం అవినీతికి అడ్డాగా మారిందని యూనియన్ నేతలు విమర్శించారు. కార్మికుల జీతాలను నిరక్ష ్యం చేసిన కమిషనర్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని, పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి కార్మికులకు న్యాయం చేయాలని కోరారు.

# మండల స్థాయి రీడింగ్ ఛాంపియన్ షిప్ విజేతలు వీరే

జూలపల్లి, ప్రభాతవార్త:

తెలంగాణ సమగ్ర శిక్షణ లో భాగంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు పఠన పోటీలు స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో బుధవారం నిర్వహించారు. మొదట వివిధ పాఠశాలల నుండి క్లస్టర్ స్థాయిలో తెలుగు, ఆంగ్ల భాషలలో పోటీ నిర్వహింపబడి ప్రథమ, ద్వితీయ స్థాయి ఎంపిక జరిగింది. అనంతరం మండల స్థాయిలో వీరికి పోటీలు జరిగాయి. ఉచ్చారణ దోషాలు లేకుండా, విరామ చిహ్నాలు ఉపయోగిస్తూ స్పష్టంగా, హావభావాలతో చదివిన విద్యార్థులను ఎంపిక చేసినట్లు ఎంఈఓ సరస్వతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి తెలుగులో జూనియర్ ప్రథమ స్థానం టి. నిశాంత్ ఎంపీపీఎస్ అబ్బాపూర్, సీనియర్ ప్రథమ స్థానం పి. శివ వర్దిని ఎంపీపీఎస్ పెద్దాపూర్, ఆంగ్లంలో జూనియర్ ప్రథమ స్థానం కె. శాన్విక ఎంపీపీఎస్ పెద్దాపూర్, సీనియర్ ప్రథమ స్థానం ఎండీ. మహేరా ఎంపీపీఎస్ ఎస్సీ కాలనీ జూలపల్లి లు నిలిచినట్లు ఎంఈవో సరస్వతి తెలిపారు. వీరు జిల్లా స్థాయి రీడింగ్ ఛాంపియన్ పోటీలలో పాల్గొంటారని వివరించారు.

## చిన్ననాటి మిత్రుని కుటుంబాన్ని పరామర్శించిన

### టి.ఎస్.టి.ఎస్ మాజీ చైర్మన్ డాక్టర్ చిరుమిల్ల రాకేష్

**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** చిన్ననాటి మిత్రుని కుటుంబాన్ని టి.ఎస్.టి.ఎస్ మాజీ చైర్మన్, బి.ఆర్.ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చిరుమిల్ల రాకేష్ కుమార్ పరామర్శించారు. పెద్దపల్లి మండలం రాఘవాపూర్ గ్రామానికి చెందిన చిన్ననాటి మిత్రుడు వడ్నాల శంకర్ తల్లి ఇటీవల మరణించగా, వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మిత్రుని కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి కొమురయ్య, శిలారపు కిషన్, వడ్నాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 56వ డివిజన్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం

### భవ్య కంటి ఆసుపత్రి సేవలకు ప్రజల అభినందనలు

**గోదావరిఖని ,ప్రభాతవార్త:** రామగుండం మున్సిపల్ పరిధిలోని 56వ డివిజన్‌లో ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. స్థానిక చంద్రశేఖర్ నగర్ ప్రాంతంలో కార్పొరేటర్ కొమ్ము స్వప్నవేణు ఆధ్వర్యంలో భవ్య కంటి ఆసుపత్రి సిబ్బంది ఈ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కొమ్ము స్వప్నవేణు మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా ఇటువంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. శిబిరంలో పరీక్షలు నిర్వహించిన వైద్యులు, అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. శస్త్రచికిత్స అవసరమున్న రోగులకు త్వరలోనే ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తామని ఆసుపత్రి సిబ్బంది హామీ ఇచ్చారు. డాక్టర్ భవ్య ఆధ్వర్యంలో వైద్య బృందం పాల్గొని సేవలు అందించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన వైద్య సిబ్బందికి డివిజన్ ప్రజల తరఫున కార్పొరేటర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## హిందూ ఐక్యత చాటేలా మహాశోభాయాత్ర

### హిందూవాహిని జిల్లా ఉపాధ్యక్షుడు ఉయ్యంకార్ సాయికుమార్

**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** హిందూ ఐక్యత చాటేలా మహాశోభాయాత్ర ప్రతి గడప కదిలేలా చేపట్టనున్నట్లు హిందూవాహిని జిల్లా ఉపాధ్యక్షుడు ఉయ్యంకార్ సాయికుమార్ తెలిపారు. ఈనెల 27న చేపట్టబోయే శోభాయాత్రకు పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి గ్రామంలో ప్రముఖులను బుధవారం కలిసి ఆహ్వానించారు. హిందూవాహిని ఆధ్వర్యంలో చేపడుతున్న శోభాయాత్ర 10 ఏళ్ళ పూర్తి చేసుకుంటున్న సందర్భంగా 10000 మంది హిందువులతో మహాశోభాయాత్రకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. శ్రీలింగేశ్వర ఆశ్రమ పీఠాధిపతి పిట్ల కృష్ణమహారాజ్, హిందూశివంగి, ప్రముఖ నటి కరాటే కళ్యాణి హాజరవుతారని తెలిపారు. ఈనెల 27 శుక్రవారం సాయంత్రం 4 గంటలకు కంచరబావి హనుమాన్ దేవాలయం నుండి శోభాయాత్ర ప్రారంభమవుతుందని, అన్ని వర్గాలకు చెందిన హిందువులు పెద్దఎత్తున మహాశోభాయాత్రలో పాల్గొని శక్తి ప్రదర్శన చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిమ్మనపల్లి సర్పంచ్ వేల్పుల రమేష్, వేల్పుల సురేందర్, ముక్కెర శ్రీనివాస్, వేల్పుల మనోజ్, ముస్త్యాల సతీష్, ముస్త్యాల భరత్, బండారి శ్రవణ్, మధుకర్, భిలాష్, అజయ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఎకో ఫ్రెండ్లీపై విద్యార్థులకు అవగాహన అవసరం

**రామగిరి ప్రభాతవార్త**

ప్రతి విద్యార్థి ఎకో ఫ్రెండ్లీ అంశాలపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని తెలంగాణ రాష్ట్ర నేషనల్ గ్రీన్ కార్ప్స్ ప్రాజెక్టు అధికారి బి. విద్యాసాగర్ అన్నారు. మంథనిలోని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న నేషనల్ గ్రీన్ కార్ప్స్ కార్యక్రమాలను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బి. విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను ఉద్దేశించి విద్యాసాగర్ మాట్లాడుతూ పర్యావరణ అభివృద్ధి ఎంతో ముఖ్యమన్నారు. విద్యార్థులు పర్యావరణంతో మమేకం కావాలని సూచించారు. విరివిగా చెట్లను పెంచడంతో పాటు వ్యర్థ పదార్థాలను తిరిగి వినియోగించుకునే విధంగా చర్యలుతీసుకోవాలని తెలిపారు. భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణాన్ని అందించడం మన బాధ్యత అని చెప్పారు. లేకపోతే భవిష్యత్తులో ఆక్సిజన్ సిలిండర్లపై ఆధారపడాల్సిన పరిస్థితి రావచ్చని హెచ్చరించారు. కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులు మట్టితో విగ్రహాల తయారీ, సీడ్ బాల్స్ తయారీ, బట్ట సంచుల తయారీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం. ఉదయ్ కుమార్, కాంట్రాక్ట్ అధ్యాపకురాలు కావ్య, పింగిలి కృష్ణారెడ్డి, శంకర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సిబ్బందికి చీరల పంపిణీ

**వేములవాడ, ప్రభాతవార్త:**

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో పని చేస్తున్న మహిళా సిబ్బందికి, ఫోర్ క్లాస్ ఉద్యోగులకు ఆలయ ఈవో ఎల్.రమాదేవి ఆలయం తరుపున రెండు చీరలను బుధవారం పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం ఒకసారి నిర్వహించే ఈ కార్యక్రమం ఆలయంలో కొన్ని సంవత్సరాలుగా ఆనవాయితీగా కొనసాగుతోందన్నారు. మహిళా సిబ్బంది

## నిరుపేదలకు రంజాన్ వంట సామాగ్రి అందజేత

**రామగిరి ప్రభాతవార్త:**



కమాన్ పూర్ మండలం గుండారం గ్రామంలో నిరుపేద ముస్లింలకు రంజాన్ వంట సామాగ్రిని బుధవారం మెహరాజ్ ఖాన్ అందజేశారు. కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన దివంగత మహమ్మద్ ఖాన్ తనయుడు మెహరాజ్ ఖాన్ తన తండ్రి జ్ఞాపకార్థం బీదలకు రంజాన్ వంటకాలు చేసేందుకు ఈ సామాగ్రిని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ జబ్బార్ ఖాన్, జాఫర్, అక్బోజ్ , షోయబ్, జాకీర్ తదితరులు ఉన్నారు.

## నేత్రదానం చేసిన కుటుంబ సభ్యుల నిర్ణయం సమాజానికి ఆదర్శం

### మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి

**రామగిరి ప్రభాతవార్త:** నేత్రదానం చేసిన గుండా సత్తయ్య కుటుంబ సభ్యుల నిర్ణయం సమాజానికి ఆదర్శమని మాజీ జెడ్పిటిసి, లయన్స్ క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణ రెడ్డిఅన్నారు. రామగిరి మండలం బేగంపేట్ గ్రామానికి చెందిన గుండా సత్తయ్య ఇటీవల మృతిచెందిన నేపథ్యంలో, వారి కుటుంబ సభ్యులు చేసిన గొప్ప సేవగా నేత్రదానం నిర్వహించగా ద్వాదశ కార్యక్రమం సందర్భంగా బుధవారం కుటుంబానికి అభినందన పత్రం లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ మరియు సదాసేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. కుటుంబ సభ్యులు తీసుకున్న ఈ సేవా నిర్ణయం సమాజానికి ఆదర్శంగా నిలిచిందని, నేత్రదానం అనేది మరణానంతరం కూడా ఇద్దరికి చూపు అందించే అత్యంత గొప్ప దానం అని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇలాంటి సేవా కార్యక్రమాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సదాశివ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి లింగమూర్తి, లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ సెక్రటరీ నల్లవెల్లి శంకర్, మొల్మూరి శ్రీనివాస్, కాటం సత్యం, ముస్త్యాల శ్రీనివాస్, బేగంపేట గ్రామ సర్పంచ్ మంతెన చంటి, ఉప సర్పంచ్, రేణుక కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు కొరకు కౌన్సిలింగ్

**రామగిరి ప్రభాతవార్త:**

రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ ఆదేశాల మేరకు రామగుండం3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కేటాయింపు కొరకు బుధవారం సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మొత్తము 185 ఖాళీ క్వార్టర్లు ఉండగా, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 34 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 12 మంది ఉద్యోగులు హాజరై, 10 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే క్వార్టర్ల కేటాయింపు పత్రాలు ఇస్తామని ఎస్వోటుజియం యం.రామ్మోహన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం. రామచంద్ర రెడ్డి, ఎన్.శ్రీనివాస రావు, ఇంచార్జ్ పర్సనల్ విభాగాధిపతి వి.సునీల్ ప్రసాద్ ఎస్టేట్స్ అధికారి ఎస్.శ్యామల, సివిల్ విభాగం అధికారి దుర్గం శ్రీనివాస్, క్వార్టర్ల విభాగం సిబ్బంది రమ్య రెడ్డి, దాసు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డి జయంతి వేడుకలు

**రామగిరి ప్రభాతవార్త:** మంథని మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డి జయంతి వేడుకలు రామగిరి మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ అధ్యక్షుడు కొండ లక్ష్మణ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాంరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన ఇటీవల చనిపోయిన ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన గొప్ప నేతగా గుర్తుండిపోతారని, ముఖ్యంగా రైతుల కష్టాలు గ్రామీణ అభివృద్ధి అంశాలపై రాంరెడ్డి చూపిన చిత్తశుద్ధి ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి తోట్ల రాజు, ఉపాధ్యక్షుడు నాంసాని మహేష్, పట్టణ అధ్యక్షుడు చిదురాల శివ, కార్యదర్శి కొత్త కమలాకర్, బిఎంఎస్ నాయకులు ఎండి జానీ,ఓబీసీ అధ్యక్షుడు మైద్నా సందీప్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి ముక్కెర మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు సురక్షితమైన, పరిశుభ్రమైన ప్రసాదం అందించడమే లక్ష్యం

### - జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ అనూష

**వేములవాడ, ప్రభాతవార్త:**

భక్తులకు సురక్షితమైన, పరిశుభ్రమైన ప్రసాదం అందించడమే తమ లక్ష్యమని జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ అనూష అన్నారు. బుధవారం వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ప్రసాద తయారీ విభాగం, నిత్యాన్నదాన కేంద్రంలో పని చేస్తున్న సిబ్బందికి ప్రత్యేక శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణలో ఆహార భద్రతా ప్రమాణాలు, పరిశుభ్రత, తయారీ విధానాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. శిక్షణ అనంతరం సిబ్బందికి పరీక్ష కూడా నిర్వహించారు. శిక్షణలో పాల్గొన్న వారికి త్వరలో సర్టిఫికేట్లు జారీ చేస్తామని ఫుడ్ సేఫ్టీ అధికారులు తెలిపారు. దేవస్థానంలోని ప్రసాద తయారీ, నిత్యాన్నదాన సేవలో త్వరలో ఫుడ్ సేఫ్టీ అధికారుల బృందం పరిశీలించి, భోగ్ సర్టిఫికేట్ జారీ చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు శ్రీకాంత్ చారి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భీమేశ్వర స్వామిని దర్శించుకున్న హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ

**వేములవాడ, ప్రభాతవార్త:**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయం శ్రీ భీమేశ్వర స్వామివారిని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ తమిడిశెట్టి బసవ రాజు దర్శించుకున్నారు. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ ఆంజనేయ స్వామివారికి పూజలు చేశారు. ఆయన వెంట చక్రధర్ గౌడ్ ఉన్నారు. అనంతరం ఆయనను ఆలయ అర్చకులు ఆశీర్వదించి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## రంజాన్ కిట్ల పంపిణీ

### ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** రంజాన్ పర్వదినం పురస్కరించుకుని నిరుపేద మైనార్టీలకు బుధవారం రాత్రి రంజాన్ కిట్లు పంపిణీ చేశారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని షాది ఖానా లో కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యాప్తంగా దాదాపు 120 కిట్లు నిరుపేద మైనార్టీ లకు అందజేశారు. అనంతరం ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉపవాస దీక్ష మైనార్టీ సహోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. రంజాన్ పర్వదినం సందర్భంగా మైనార్టీ సోదరులు మహిళలకు తహసిల్దార్ మారుతి రెడ్డి ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి భారతి, ఎస్ఐ అనిల్ కుమార్, ఉపసర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి మల్లు గారి నర్సా గౌడ్ , ఆర్ఐ లు ప్రశాంత్, సత్యం లతోపాటు పంచాయతీ వార్డు సభ్యులు మైనార్టీ సహోదరులు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ముస్లిం కుటుంబాలకు 'రంజాన్ తోఫా' పంపిణీ

**సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:**

సిరిసిల్ల పట్టణంలోని 34వ వార్డులో మున్సిపల్ వైస్ ఛైర్మన్ దార్ల సందీప్ ఆధ్వర్యంలో పేద ముస్లిం కుటుంబాలకు బుధవారం ఖీరంజాన్ తోఫాఖీ పంపిణీ చేశారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని వార్డులోని నిరుపేదలకు నిత్యావసర వస్తువుల కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ ఛైర్మన్ దార్ల సందీప్ మాట్లాడుతూ.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ, పండుగల వేళ పేదలకు అండగా నిలిచే సంప్రదాయాన్ని ప్రారంభించారని గుర్తుచేశారు. వారి ఆలోచనలకు అనుగుణంగానే ఈరోజు 34వ వార్డులో ఈ సేవా కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఎదుటివారికి సహాయం చేయాలనే గొప్ప మార్గాన్ని అల్లా చూపారని, దాతృత్వ హృదయంతో ఇటువంటి పనులు చేయడం సంతృప్తిని ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రముఖులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఎల్‌పీజీ గ్యాస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :** జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ సరఫరాపై పర్యవేక్షణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా స్థాయి ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ ఏర్పాటుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో జిల్లా పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో ఎల్‌పీజీ గ్యాస్ కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించినట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్‌లో విధులు నిర్వహించేందుకు టి. సృజన, వి. వినాయక్ లు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. జిల్లాలో ఎల్‌పీజీ గ్యాస్‌కు సంబంధించిన సమస్యలు ఎదురైతే వినియోగదారులు 8008429738 ఫోన్ నంబర్‌కు సంప్రదించి తమ ఫిర్యాదులను తెలియజేయవచ్చని తెలిపారు.

## బీసీ వర్గాల కోసం కనీసం లక్ష కోట్లు కేటాయించాలి

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

ఎన్నికల సమయంలో కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో పెద్దఎత్తున హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలను పూర్తిగా మోసం చేసిందని ఆయన తీవ్రంగా విమర్శించారు. హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక బీసీలను పట్టించుకోకపోవడం కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని అన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీ వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి వారికి గౌరవప్రదమైన స్థానం కల్పించిన మహానాయకుడని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో బీసీలకు నిజమైన న్యాయం జరిగిందని పేర్కొన్నారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పట్ల సవతి తల్లి ప్రేమ చూపుతూ నిరక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి బడ్జెట్‌లో బీసీలకు భారీగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.బీసీలు బిచ్చగాళ్లు కాదని, వారికి రావాల్సిన హక్కు వాటాను ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని స్పష్టం చేశారు. బీసీలకు అన్యాయం కొనసాగితే ఊరుకునే ప్రసక్తేలేదని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు మట్టే శ్రీనివాస్ అరే వెల్లి వినయ్ కుమార్ నవీన్ విష్ణు షాద్ శేఖర్ జుమీర్ రమేష్ అజిత్ రాజు నరేష్ తదితరులు పాల్గొన్నారు

## మత సామరస్యానికి ప్రతీకగా 'ఇఫ్తార్' విందు

మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా, బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా దావ వసంత సురేష్ మాట్లాడుతూ,కేసీఆర్ హయాంలో మైనారిటీల సంక్షేమం కోసం అద్భుతమైన పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు.రంజాన్ తోఫా, షాదీ ముబారక్ వంటి పథకాల ద్వారా పేద మైనారిటీ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదే అని మైనారిటీ విద్యార్థుల కోసం ప్రత్యేక గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి, వారిని ఉన్నత చదువుల వైపు నడిపించారని పేర్కొన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని, ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు.అధికారిక ఇఫ్తార్ విందుల నిర్వహణలో కూడా ప్రభుత్వం నిరక్ష్యం వహిస్తోందని ఆమె మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఐల్నేని వెంకటేశ్వర్ రావు కౌన్సిలర్ లు దేవేందర్ నాయక్ అవారి శివ కేసరి బాబు,హరీష్ ,జడ్పీ మాజీ వైస్ చైర్మన్ హరి చరణ్ రావు,మైనార్టీ నాయకులు రియాజ్ ఖాన్ ఆసిఫ్ జూనిద్ అసిం సవన్ కమల్ జబెర్ ఫయాజ్ చాంద్ ఆరిఫ్ సాజిల్ బి ఆర్ ఎస్ నాయకులు శీలం ప్రవీణ్,బండారి విజయ్ రెడ్డి, ప్రశాంత్ రావు, చింతల గంగాధర్ బండి వంశీ బాబు, అనురాధ,మల్లీశ్వరి మానస మైనార్టీ నాయకులు,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్ సంక్షేమానికి నిధులకై భట్టికి విజ్ఞప్తి

బడ్జెట్ సాధన కోసం...

అసెంబ్లీకి వెళ్లిన గల్ఫ్ నాయకులు

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసిన ఎన్నారై అడ్వయిజరీ కమిటీ జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి బడ్జెట్ లో నిధులు కేటాయించాలని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో... ఎన్నారై అడ్వయిజరీ కమిటీ ప్రతినిధి బృందం బుధవారం అసెంబ్లీ ఆవరణలో ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ బృందంలో ఎన్నారై అడ్వైజరీ కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి, మెంబర్లు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, స్వదేశ్ పరికిపండ్ల ఉన్నారు. మల్లు భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.

## కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కు విన్నపం

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**జగిత్యాల మండలం రూరల్ వంజరు పల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామ రైతులు జగిత్యాల ఎమ్మెల్యే!!డాక్టర్ సంజయ్ కుమార్ ని బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలసి వినతి పత్రాన్ని అందజేశారు.గ్రామంలో పండిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యేకు రైతులు వివరించారు.రైతుల విన్నపంపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి,వంజరు పల్లిలో కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం సేకరణ ప్రక్రియ సాఫీగా జరిగేలా చూస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వంజరు పల్లి గ్రామ సర్పంచ్!! గంగమల్లయ్య,గ్రామ రైతులు పాల్గొన్నారు.తమ సమస్యపై సానుకూలంగా స్పందించి,త్వరలోనే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే!!సంజయ్ కుమార్ కి గ్రామ రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇల్లకు నిధులు విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసిన మాజీ కౌన్సిలర్ జయశ్రీ

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**గతంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణాల చేపట్టి మధ్యన లో ఆగిపోయిన వాటికి నిధులు విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మున్సిపల్ కౌన్సిలర్ అనుమాండ్ల జయశ్రీ రఘు బుధవారం లేక రాశారుజగిత్యాల పట్టణంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల దశాబ్దాల కల నేటికీ అసంపూర్తిగానే మిగిలిపోయింది.2008లో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నిరుపేదలకు కేటాయించిన ఇళ్ల స్థలాలు,సగంలో ఆగిపోయిన నిర్మాణాలు నేడు శిథిలావస్థకు చేరుకున్నాయి.ఈ సమస్యపై మాజీ కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ స్పందిస్తూ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఖిఇందిరమ్మ ఇళ్లఖి పథకం ద్వారా ఈ పెండింగ్ నిర్మాణాలను పూర్తి చేయాలని కోరారు.2008లో సుమారు 4,000 మంది లబ్ధిదారులకు 70 గజాల చొప్పున స్థలాలను కేటాయించి, ఒక్కో ఇంటికి 70 వేల ఆర్థిక సాయం,సిమెంటు బస్తాలను అప్పటి ప్రభుత్వం అందించింది. అయితే,నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టర్ అనారోగ్యంతో మరణించడంతో చాలా ఇళ్లు వివిధ దశల్లో నిలిచిపోయాయి.ఆర్థిక స్తోమత ఉన్న కొందరు స్వయంగా నిర్మించుకోగా,పేద వర్గాలకు చెందిన 1611 మంది ఇళ్లు నేటికీ పూర్తి కాలేదు.గత ప్రభుత్వం ఈ ప్రాంతంలో 4520 డబుల్ బెడ్రూం ఇళ్లను నిర్మించినప్పటికీ,పాత లబ్ధిదారుల సమస్యను విస్మరించింది.ప్రస్తుతం ఈ 1611 మంది లబ్ధిదారులు డబుల్ బెడ్రూం ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకుంటే,ఆన్‌లైన్‌లో వీరికి ఇప్పటికే ఇందిరమ్మ ఇల్లు ఉంది అని చూపిస్తోంది.దీంతో వీరు ఏ పథకానికీ అర్హులు కాకుండా పోతున్నారు.ఎమ్మార్వో, కలెక్టర్ ఆఫీసుల చుట్టూ తిరుగుతూ ప్రజావాణిఖిలో మొరపెట్టుకున్నా ఫలితం శూన్యంగా ఉందని జయశ్రీ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ 1611 ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయడానికి సుమారు 54 కోట్లు ఖర్చవుతుందని గృహ నిర్మాణ శాఖాధికారులు అంచనా వేశారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఈ నిధులను మంజూరు చేసి,ఆన్‌లైన్ సమస్యను పరిష్కరించి నిరుపేదలకు న్యాయం చేయాలని,దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న లబ్ధిదారుల కలను సాకారం చేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు.

## మత్తు మహమ్మారిని తరిమికొడదాం

యువశక్తిని కాపాడుకుందాం

డ్రగ్స్ రహిత గ్రామమే లక్ష్యం

సర్పంచ్ పొన్నెట్టి మహేష్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పొన్నెట్టి మహేష్ మాట్లాడుతూ నేటి యువత మత్తు పదార్థాలకు బానిసలై తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని,బాధ్యతాయుత ప్రవర్తనతో గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.యువశక్తి దేశానికి వెన్నెముక వంటిదని,అటువంటి శక్తి మత్తు పదార్థాల బారిన పడి నిర్వీర్యం కాకూడదని హితవు పలికారు. డ్రగ్స్ రహిత గ్రామమే లక్ష్యంగా ప్రతి యువకుడు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని కోరారు.సమాజంలో పేరుకుపోతున్న సామాజిక రుగ్మతలను తరిమికొట్టేందుకు యువత నడుం బిగించాలని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, 99 రోజుల ప్రత్యేక ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రతి ఇంటికీ ప్రభుత్వ ఫలాలు అందేలా చూస్తున్నామని సర్పంచ్ తెలిపారు.గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దేందుకు పరిసరాల పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని కోరారు.అనంతరం, సాంస్కృతిక సారథి కళాకారులు తమ ఆటపాటల ద్వారా డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను,ప్రభుత్వ పథకాల ప్రాముఖ్యతను గ్రామస్తులకు వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు,వార్డు సభ్యులు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలి

అదనపు కలెక్టర్ బి.రాజాగౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలో ఉపాధి హామీ పథకం అమలు వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై జగిత్యాల అదనపు కలెక్టర్!!బి.రాజాగౌడ్!!బుధవారం జిల్లాలోని అన్ని మండలాల పరిషత్ అభివృద్ధి అధికారులు,పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్లు,ఉపాధి హామీ సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఉపాధి హామీ కూలీల సంఖ్యను గణనీయంగా పెంచాలని,వారికి నిరంతరం పనులు కల్పించాలని అధికారులను ఆదేశించారు.పెండింగ్‌లో ఉన్న గ్రామ పంచాయతీ భవనాలు,అంగన్వాడీ కేంద్రాలు, సి.సి.రోడ్లు,పశువుల పాకలు,కోళ్ల పాకల నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు.పూర్తయిన పనులకు సంబంధించిన బిల్లులను వెంటనే ఆన్‌లైన్‌లో జనరేట్ చేసి,నిధుల విడుదలయ్యేలా చూడాలని స్పష్టం చేశారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయించి,లబ్ధిదారులు త్వరగా గృహప్రవేశం చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జగిత్యాల డి.ఆర్.డి.ఓ రఘువరన్, పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్!!లక్ష్మణ్ రావు,ప్రాజెక్ట్ డైరెక్టర్!!ప్రసాద్,హౌసింగ్ విభాగం అధికారులు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళ సంఘాల సభ్యుల జీవనోపాధులకు కృషి చేయాలి

జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ అధికారి యం.రఘువరణ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మహిళ సంఘాల జీవనోపాధులు కల్పించడం కోసం నిర్దేశించిన బ్యాంక్ లింకేజి రుణాలను అందివ్వాలని, తద్వారా వారికీ ఆదాయభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఆర్థికంగా ఎదిగేలా జిల్లా, మండల సమాఖ్య లు కృషి చేయాలనీ జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ అధికారి యం.రఘువరణ్ అన్నారు.ఈరోజు జిల్లా కేంద్రం లో జిల్లా సమాఖ్య సమావేశం, సమాఖ్య సమావేశ మందిరంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్బంగా అయన పాల్గొని మాట్లాడుతు..సెర్ప్ ద్వారా మహిళా సంఘాలకు వివిధ రకాల పథకాలు అందజేసి వారి జీవనోపాదులు అందజేసి వారి కుటుంబాలు ఆర్థికంగా ఎదిగేలా చేయడం జరుగుతుందని ఆరోగ్య మహిళా, బ్యాంక్ లింకేజీ రుణాలు, స్త్రీనిధి రుణాలు, గొర్రెలు, పశువుల యూనిట్లు, షోలర్ ప్లాంట్స్ ఏర్పాటు, ఆర్. టీ. సి. బస్సులు, గ్రామ సంఘాల కు ఉపాధి హామీ ద్వారా భవనాల మంజూరి,స్కూల్ డ్రెస్ ల తయారీ, ఆర్.సెటి ద్వారా ఉచిత శిక్షణలు తదితర అంశాలను మహిళలు వినియోగించు కోవాలని అన్నారు.

## అర్థశాస్త్ర విభాగంలో అరికెల జగన్‌కు కేయూ డాక్టరేట్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;



కాకతీయ విశ్వవిద్యాలయం అర్థశాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి అరికెల జగన్‌కు డాక్టరేట్ లభించింది. సోషియో ఎకనామిక్ డెవలప్మెంట్ ఆఫ్ ఆదివాసి ట్రైబల్స్ ఏ స్టడీ ఇన్ తెలంగాణ అనే అంశంపై ఆయన చేసిన పరిశోధనకు గాను ఈ అవార్డును ప్రకటించారు.తెలంగాణ తొలి ఉన్నత విద్యా మండలి మాజీ చైర్మన్,అర్థశాస్త్ర విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ తుమ్మల పాపి రెడ్డిపర్యవేక్షణలో జగన్ తన పరిశోధనను పూర్తి చేశారు.కాకతీయ విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ కట్ల రాజేందర్ ఈ పిహెచ్‌డి అవార్డును అందజేశారు.జగిత్యాల జిల్లా, బుగ్గారం మండలం, శకల్ల గ్రామానికి చెందిన జగన్ అరికెల రాజనర్సయ్య ,అమ్మాయి దంపతుల కుమారుడు.సామాన్య రైతు కుటుంబం నుండి వచ్చి,ఆదివాసీల జీవన ప్రమాణాలు వారి అభివృద్ధిపై లోతైన అధ్యయనం చేసి డాక్టరేట్ సాధించడం పట్ల హర్షం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా ఆయన స్వగ్రామంలో కుటుంబ సభ్యులు,మిత్రులు శ్రేయోభిలాషులు జగన్‌ను అభినందించారు.

## మోతే గ్రామంలో విషాదం అప్పుల బాధ తాళలేక యువకుడు ఆత్మహత్య

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**అప్పుల బాధ తాళలేక ఓ యువ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన జగిత్యాల మండలం మోతే గ్రామంలో చోటుచేసుకుంది.మోతే గ్రామానికి చెందిన దొడ్ల సంపత్ 25,వృత్తిరీత్యా వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.కుటుంబ అవసరాల నిమిత్తం ఇంటి నిర్మాణం కోసం,వ్యవసాయ పనుల కోసం సంపత్ గతంలో అప్పులు చేశాడు. అయితే,చేసిన అప్పులు తీర్చే మార్గం కనిపించకపోవడంతో గత కొద్ది రోజులుగా తీవ్ర మనస్థాపం చెంది ఈ క్రమంలోనే మంగళవారం సాయంత్రం సమయంలో గ్రామ శివారులోకి వెళ్లి గడ్డి మందు తాగాడు గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం వెంటనే కరీంనగర్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.అక్కడ మృత్యువుతో పోరాడుతూ బుధవారం మధ్యాహ్నం సంపత్ తుదిశ్వాస విడిచాడు. మృతుని తల్లి దొడ్ల మల్లమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.యువకుడు ఆత్మహత్య చేసుకోవడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి